WWW.VAARTHA.COM
epaper.vaartha.com
: fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ
24-12-2022 శనివారం
సంపుటి : 28 సంచిక : 324,
పేజీలు : 10+4 వెల : 6.50

## కానిస్టేబుల్ అభ్యర్థుల వయో పరిమితి పెంపు

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** కానిస్టేబల్ అభ్యర్థులకు సీఎం తీపికబురు తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా కానిస్టేబుల్ భర్తీకి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.అయితే ఈ ఉద్యోగాలకు వయో పరిమితిని పెంచాలంటూ ఆయా సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసాయి. ఈ డిమాండ్లపై స్పందించిన సీఎం జగన్ కచ్చితంగా పోలీసు ఉద్యోగాలకు వయో పరిమితి పెంచుతామనిప్రకటించారు.అన్నట్లుగానే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వం కానిస్టేబుల్ ఉద్యోగాలకు రెండేళ్ల వయోపరిమితిని పెంచింది.



శుక్రవారం సిక్కింలో లోయలో పడిన ఆర్మీ వాహనం

# లోయలో పడిన ఆర్మీ వాహనం

## సిక్కింలో దుర్ఘటన

2లో

### ముగ్గురు అధికారులు సహా 16 మంది జవాన్లు మృత్యువాత



## వైఎస్సార్సీకి చరమగీతం

### బొబ్బిలి సభలో చంద్రబాబు

**విజయనగరం (బొబ్బిలి):** వైఎస్సార్సీ పని అయిపోయింది,మహా ఉంటే మరో యేడాది అంతే. ముందస్తుగా ఎన్నికలకు వెళ్తే సైకో పోవడం ఖాయమని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు అన్నారు. శుక్రవారం రాత్రి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రహదారులు జనంతో నిండిపోయాయి. చంద్రబాబు అక్కడకు రాగానే పెద్ద ఎత్తున బాణాసంచాతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజ లనుద్దేశించి ఆయన మాట్లాడారు. "రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తున్న తీరును ప్రజలు గమనించాలన్నారు. బొబ్బిలి పులిల్లా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలు ≫2

# తెలుగులోనే మనం మాట్లాడుకుందాం

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

### విజయవాడలో తెలుగుసభల వేడుకలు ఆరంభం

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక జీవన వ్యవహారాల్లో తెలుగువారు కచ్చితంగా తమ మాతృభాషలోనే మాట్లాడాలని భారతదేశ పూర్వపు ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు స్పష్టం చేసారు. పరాయి భాషలపై అవగాహన అభ్యసనం అవసర మేగాని, స్వభాషను మరువకూడదన్నారు.తెలుగు భాషా,సాహిత్య పరిరక్షణను రచయితలు కనీస బాధ్యతగ స్వీకరించాలన్నారు.భాషా పరిరక్షణను ప్రజా ఉద్యమంగా చేట్టాలన్నారు.నేటి తరానికి తెలుగుభాషా మాధుర్యాన్ని అందించేందుకు నూతన మార్గాన్వేషణ జరగాలన్నారు.స్వభాషను రక్షించుకుందాం. స్వాభిమానం పెంచుకుందాం అనే నినాదంతో విజయవాడ రాజరాజనరేంద్ర(పిబి సిద్ధార్థ) సభా ప్రాంగణంలో ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభమయ్యాయి.ప్రపంచ తెలుగురచయితల సంఘం, కృష్ణాజిల్లా రచయితల సంఘం, తానా, ప్రపంచ సాహిత్యవేదిక, సిలికానంధ్ర, సిద్ధార్థ అకాడమిల



ప్రపంచ తెలుగు మహాసభలలో ప్రసంగిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు

ఆధ్వర్యంలో 5వ ప్రపంచ తెలుగురచయితల మహాసభలు రెండు రోజులపాటు జరుగుతు న్నాయి. తెలుగుభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.దేశ విదేశాలనుంచి ఈ సభలకు భారీగా రచయిత(త్రు)లు తరలివచ్చారు. ఉభయ తెలుగురాష్ట్రాలతో సహా వివిధరాష్ట్రాలతో పాటు అమెరికా,ఆస్ట్రేలియా,దుబాయ్,ఫ్రాన్స్,సింగపూర్, బోట్స్‌వానా సహా పలుదేశాల సాహితీ ప్రముఖులు, భాషాభిమానులు సుమారు ≫2



## జనవరిలో స్టీల్‌ప్లాంట్ పనులు: సిఎం జగన్

**కడప, డిసెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో :** దశాబ్దాలుగా పెండింగ్‌లో రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి క్రిష్ణా జలాలను సీమకు తీసుకువచ్చిన ఘనత తమదేనని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. గాలేరు నగరి, చిత్రావతి, గండికోట వంటి ప్రధాన ప్రాజెక్టులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ద్వార నిధులు కేటాయించి పనులు పూర్తి చేయడం వల్ల పూర్తి స్థాయి సామర్థ్యంతో ఇక్కడ నీటి నిల్వలు ఉన్నాయని పురుద్ఘాటించారు.మూడు రోజుల కడప జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం కడప,కమలాపురం నియోజకవర్గాల్లో ≫2



### 'నవరస నటనా సార్వభౌమ'

# సత్యనారాయణ కన్నుమూత

## ఆరు దశాబ్దాలుగా తెలుగు చలనచిత్ర రంగంలో విశేష ఖ్యాతి

### 700 పైగా చిత్రాల్లో నటించిన విలక్షణ నటుడు

### నేడు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

### ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ సిఎంకెసిఆర్

### ప్రగాఢ సంతాపం తెలిపిన ప్రధాని మోడీ, ఎపి సిఎం జగన్, చిరంజీవి, పవన్ ప్రభృతులు

**హైదరాబాద్, డిసెంబరు 23,ప్రభాతవార్త:** ప్రముఖ సినీనటుడు కైకాల సత్యనారాయణ (87) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ..ఫిల్మ్‌నగర్‌లోని తన నివాసంలో శుక్రవారం తెల్లవారుజామున 4గంటలకు తుదిశ్వాస విడిచారు. కాగా కైకాల మృతితో చిత్రపరిశ్రమలో తీవ్రవిషాదం నెలకొంది. తెలంగాణ సిఎం కెసిఆర్‌తోపాటు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, చిరంజీవి, పవన్‌కల్యాణ్, వెంకటేష్, మోహన్‌బాబు, బ్రహ్మానందం, ≫2



హైదరాబాద్‌లో సత్యనారాయణ భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న చిరంజీవి



E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Offer includes consumer offer, retail support, exchange offer, 2 ka 4 offer and ISL/ Corporate offer (wherever applicable) on Select models/ variants. 2 ka 4 offer is applicable on Select models/ variants. ^Gold coin offer is valid on selected variants of Alto 800, S.Presso, WagonR, Celerio and Alto K10 value of coin may vary depending on variant. Gold coin offer is valid on booking and Invoicing done before 31st December 2022. *^Terms & Conditions apply. Finance scheme details mentioned in the Advertisement are at the sole discretion of the financier and terms and conditions as specified by the financier shall apply. Credit at the sole discretion of the bank. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. The black glass is the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offers are valid till 31st December 2022.



శుక్రవారం హైదరాబాద్‌లో సత్యనారాయణ భౌతికకాయం వద్ద నివాళులు అర్పిస్తున్న పవన్ కళ్యాణ్



సత్యనారాయణ భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న తెలంగాణ సిఎం కెసిఆర్

# సత్యనారాయణ కన్నుమూత

≫ దర్శకుడు త్రివిక్రంతోపాటు పలువురు సినీ రాజకీయ ప్రముఖులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి కైకాల కుటుంబానికి సానుభూతి తెలిపారు. అలాగే ప్రధాని మోదీ, తెలంగాణ గవర్నర్ తమిళిసై, ఏపి సిఎం జగన్‌లు సంతాపంప్రకటించారు. శనివారం జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో సత్యనారాయణ అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలపగా అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరుగుతాయని మంత్రి తలసాని శ్రీనివాస్ ప్రకటిం చారు. 60ఏళ్లపాటు చిత్రపరిశ్రమకు సేవలందించిన కైకాల సత్యనారాయణ కృష్ణాజిల్లా కౌతవరం గ్రామంలో 1935న జన్మించారు. గుడివాడ కాలేజీలో ఆయన గ్రాడ్యుయేట్ పూర్తి చేశారు. నటనపై ఉన్న ఆసక్తితో కాలేజీ రోజుల్లోనే ఆయన ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. పౌరాణికం, జానపదం, కమర్షియల్, ఇలా ఎన్నో చిత్రాల్లో హీరో, విలన్‌గా ఆయన కనిపించారు. మొత్తం 777 సినిమాల్లో నటించారు. ఎన్టీఆర్, ఎఎన్నార్, కృష్ణ, శోభన్‌బాబుతోపాటు చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్ తదితరుల చిత్రాల్లోనూ కీలక పాత్రల్లో సత్యనారాయణ నటించారు. యమధర్మరాజు, దుర్యోధనుడు, దుశ్శాసనుడు, కర్ణుడు, భరతుడు, రావణాసురుడు, ఘటోత్కచుడి పాత్రలో మెప్పించారు. ఒకదశలో సీనియర్ ఎన్టీఆర్ తర్వాత పౌరాణిక చిత్రాల్లో రాణించిన ఏకైక నటుడిగా గుర్తింపు పొందారు. హీరో, విలన్, కమెడియన్, క్యారెక్టర్ ఆర్టిస్టుగా అన్నివర్గాల ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. చివరిసారిగా బాలకృష్ణ హీరోగా నటించిన ఎన్టీఆర్ జీవితచరిత్ర "మహానటుడు "చిత్రంలో వెండి తెరపై కనిపిం చారు. 1994లోబంగారు కుటుంబంచిత్రంలో అద్భుతనటకు గానూ కైకాలకు నందిపురస్కారంలభించింది. 2011లో రఘుపతివెంకయ్య పురస్కారం అందుకున్నారు. 1996లో టిడిపినుంచి మచిలీపట్నం ఎంపిగానూ గెలుపొందారు.

**కైకాల మృతి బాధాకరం: సిఎం కెసిఆర్**

నటదిగ్గజం కైకాల సత్యనారాయణ పార్థివదేహానికి తెలంగాణ సిఎం కెసిఆర్ నివాళ్లు అర్పించారు. శుక్రవారం మధ్యాహ్నం నగరంలోని కైకాల నివాసానికి వెళ్లిన కెసిఆర్ కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ "కైకాల సత్యనారాయణ విలక్షణమైన నటుడు. ఎలాంటి పాత్రలో నైనా జీవించి, హీరోలకు సమానంగా పేరు తెచ్చుకున్నారు. ఆయన ఎంపిగా ఉన్నరోజుల్లో ..ఆయనతో కలిసి పనిచేసిన అనుభవం ఉంది. తెలుగు చలన చిత్రపరిశ్రమ ఒదిగ్గజాన్ని కోల్పోయింది. ఆయనకు సమానమైన నటులు ఈతరంలో ఎవరూ లేరు. కైకాల మృతి చాలా బాధాకరం. ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నాం "అని కెసిఆర్ అన్నారు.

**కైకాల భౌతిక కాయం వద్ద కన్నీరు పెట్టిన చిరంజీవి ..**

సత్యనారాయణ పార్థివ దేహం చూసి నటుడు చిరంజీవి కన్నీరు పెట్టుకున్నారు. కైకాల కుటుంబసభ్యులను ఓదార్చి అనంతరం మీడియాతో మాట్లాడారు. "ఈరోజు తెలుగు చిత్రపరిశ్రమ ఒక మహానటుడుని కోల్పోయింది. మాకు సంబం ధించిన వరకు ఆయన మా కుటుంబ సభ్యుడు. మాకుటుంబం పెద్ద. నన్ను తమ్ముడూ అంటూ ఆప్యాయంగా పిలిచే ఒక అన్నయ్యను కోల్పోయినట్లు భావి స్తున్నా. వ్యక్తిగతంగా ఆయన చూపించే ప్రేమను మరిచిపోలేను. ఆయన పుట్టినరోజుకు వీలున్నప్పుడల్లా ఇంటికి వెళ్లి కలిసేవాడిని. ఆయన ఆశీస్సులు తీసుకునేవాడిని. ఆయన్ని దూరం చేసుకోవడం దురదృష్టకరం ఎక్కడ ఉన్నా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా" అని చిరంజీవి తెలిపారు.

# లోయలో పడిన ఆర్మీ వాహనం

**గ్యాంగ్‌టక్, డిసెంబరు 23:** సైనిక సిబ్బందితో వెళుతున్న ఓ ట్రక్కు మలుపు తిరుగుతుండగా అదుపు తప్పి బాగా లోతైన లోయలో పడిపోయింది. శుక్రవారం ఉత్తర సిక్కింలోని జెమా వద్ద ఈ ప్రమాదంలో 16 మంది సైనిక సిబ్బంది మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదంలో ముగ్గురు జూనియర్ కమిషన్డ్ అధికారులు, 13 మంది సైనికులు మరణించారని, గాయపడిన నలుగురు సైనికులను చికిత్సనిమిత్తం విమానంలో తరలించారని రక్షణ శాఖ ఒక ప్రకటనలో పేర్కొన్నది. ప్రమాదానికి గురైన ఈ ట్రక్కు.. కాన్వాయిగా వెళ్తున్న మూడు వాహనాల్లో ఒకటని, ఈ కాన్వాయ్ శుక్రవారం ఉదయం చట్టెన్ నుంచి తంగు వెళుతుండగా లాచెన్ నుంచి 15 కి.మీ.దూరంలో ఉన్న జెమా వద్ద ఉదయం 8 గంటలకు ఓ ట్రక్కు తక్కువ స్థలంలో మలుపు తిరుగుతుండగా అదుపు తప్పి లోయలో పడిపోయింది. సరిహద్దు పోస్టుల వద్దకు వెళుతున్న ఈ సైనిక వాహనంలో 20 మంది సైనిక సిబ్బంది ఉన్నారు. ఇదిలా ఉండగా ప్రమాద స్థలం నుంచి మొత్తం 16 మంది సైనికుల మృతదేహాలను వెలికితీశారు. తీవ్రంగా గాయపడిన మరో నలుగురు సైనికుల పరిస్థితి ఎలా ఉందో తెలియరాలేదు. 16మంది సైనికుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గ్యాంగ్‌టక్‌లోని ప్రభుత్వ ఎస్‌టిఎన్‌ఎం ఆస్పత్రికితరలించారు. అనంతరం ఆ సైనికుల మృతదేహాలను సైన్యానికి అప్పగిస్తారు. మృతి చెందిన సైనికులు ఏ రెజిమెంట్‌కు చెందినవారో గుర్తించాల్సి ఉంది.

# జనవరిలో స్టీల్‌ప్లాంట్ పనులు

≫ సిఎం జగన్ పర్యటించారు. పెద్దదర్గాను సందర్శించిన అనంతరం కమలాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పెండింగ్ ప్రాజెక్టు పనులను పూర్తిగా విస్మరించారని, తాను ముఖ్యమంత్రి అయ్యాక వేల కోట్ల రూపాయలు వెచ్చించి పెండింగ్ పనులు పూర్తి చేస్తున్నామన్నారు. చంద్రబాబులాగా ఈ పార్టీ కాకపోతే మరో పార్టీ ఈ రాష్ట్రం కాకపోతే వేరొక రాష్ట్రం, ఆపార్టీ కాకపోతే మరొక పార్టీ అని ఆయన దత్తపుత్రుడులాగా ఈ భార్య కాకపోతే మరో భార్య అని నేనెప్పుడు అనలేదని, నాకు ఉన్నదల్లా మీ కుటుంబం అని అన్నారు. మాట వ్యాఖ్యానించారు. నాది ఇదే రాష్ట్రం అయిదు కోట్ల మంది కుటుంబం తప్ప వేరే ఆలోచన లేదని ప్రజలనే నమ్ముకున్నానని సిఎం తెలిపారు. సీమకు వెన్నుముక అయిన స్టీల్ ప్లాంటు పనులు జనవరి నెలలో ప్రారంభమవుతాయన్నారు. జిందాల్ కంపెనీ భాగస్వామ్యంతో 8,800 కోట్ల రూపాయలతో వచ్చే నెల ఆఖరులో పనులు ప్రారంభిస్తారని తెలిపారు. అదే విధంగా కొప్పర్తి పారిశ్రామికవాడలో నిర్మించనున్న ఇండస్ట్రియల్ పార్కు పూర్తి అయితే రెండు లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయని జిల్లాకు చెందిన నిరుద్యోగ యువత ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఇప్పటి వరకు 1,79 వేల కోట్లకు పైబడి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామన్నారు. 550 కోట్ల రూపాయలతో బ్రహ్మం సాగర్ లైనింగ్ పనులు, గండికోట ప్రాజెక్టుకు మరో 600 కోట్లు ఖర్చు చేసి పనులు పూర్తి చేసి 27 టిఎంసిల నీటిని నిల్వ చేశామన్నారు. అదేవిధంగా చిత్రావతిని పూర్తి చేసి 10 టిఎంసిల నీటిని నిల్వ చేశామని బ్రహ్మం సాగర్ ద్వారా కొప్పర్తి పారిశ్రామిక వాడకు నీటి సరఫరా చేస్తామన్నారు. కృష్ణ పట్నం పోర్టు నుంచి రైల్వే లైను పనులు ప్రారంభమయ్యాయని 900 కోట్లతో కమలాపురం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశామన్నారు. చెన్నూరు చెక్కర ఫ్యాక్టరీ కార్మికులకు జీతలు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష, ఇన్‌చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, కలెక్టర్ విజయ్ రామరాజు ఎం.పి. అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సుధీర్ రెడ్డి, రఘురామిరెడ్డి, జడ్పి ఛైర్మన్ అమర్‌నాద్ రెడ్డి, మేయర్ సురేష బాబు, ఆర్టీసి ఛైర్మన్ మల్లికార్జున రెడ్డి,

# తెలుగులోనే మనం మాట్లాడుకుందాం

≫1500ల మంది ఈ సభలకు తరలివచ్చారు. ఇప్పటికి నాలుగుపర్యాయాలు ఈ మహాసభలు జరిగాయి. నాలుగేళ్ళకు ఒక సారి జరిగే ఈ సభల పరంప ˇరంలో అయిదవ మహాసభను ఆదికవి నన్నయ్య తదితర తెలుగు భాషా సౌగంధికను తమ రచన లతో చిరంజీవత్వం కలిగించిన మహాభావులను స్మరించుకుంటూ,నివాళులర్పిస్తూ ఈ వేడుకలు ఆరంభమైనాయి. భారతదేశ పూర్వపు ఉపరాష్ట్రపతి డాక్టర్ ముప్పవరపు వెంకయ్యానాయుడు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. సభలో ఆయన ఈమని శివనాగిరెడ్డి రచించిన పుస్తకాన్ని ,సిలికానంధ్రవారి ఏకోటి మాటల కోట, రాజరాజ నరేంద్ర " గ్రంధాలను ఆవిష్కరించారు,ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ తెలుగువారు తమ భాషను మరిచి పోవడం మంచిది కాదన్నారు.మనం ఇంట్లో మాట్లాడుకునే సమయంలో ఇంగ్లీషు పిలుపులు,పదజాలం వినియోగించడం అంత సంస్కరంతో కూడిన అంశం కాదన్నారు.అమ్మ,నాన్న అన్న పిలుపుతో పాటు మన జీవనవిధానంలో తెలుగే నిత్య వినియోగంలో ఉండాలన్నారు.నూతన సాంకేతికంశాలకు అనుగుణంగా తెలుగులో సంస్కరణలు ఉండటంతో పాటు ఉన్నత విద్యావిధానంలో మాతృభాషను వినియోగించడం అత్యంత అవశ్యకమన్నారు. ఇంజినీరింగ్ కళాశాలల్లో మాతృభాషను వినియోగించే దిశలో అడుగులు వేస్తున్న ప్రధాని నరేంద్రమోడీ కృషిని ఆయన తన ప్రసంగంలో ప్రస్తావించారు.శ్వాస ఎంత ముఖ్యమో భాష కుడా అంతేనన్నారు.ఇది ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. మాతృభాష కళ్ళులాంటిది,పరభాష కళ్ళజోడు లాంటిదన్నారు.కళ్ళుంటేనే కళ్ళఅదాండలె ఉపయోగపడతాయన్నారు.మాతృభాషలో పట్టు ఉంటే ఇతర భాషలపై అధ్యయనం,అవగాహన శక్తి పెరుగుతుందన్నారు,తాను ప్రారంభంలో పర భాషల పట్ల అంత మక్కువ చూపలేద న్నారు. రాజకీయాల్లో భాగంగా కేంద్రస్థాయిలోకి వెళ్ళిన ప్పుడు హిందీ,ఆంగ్లంపై పట్టుసాధించనట్లు తెలిపారు. యితే తనకు మాతృభాష మమకారం అధికమన్నారు.ఏ భాషలోనైనా వాగ్ధాటి పెరగాలంటే అందుకు మాతృభాష ఊతంగా నిలుస్తోందన్నారు. పరిపాలనా వ్యవస్థ మాతృభాషలోనే జరగాలన్నారు. న్యాయవ్యవస్థలోను తీర్పులు, వాదనలు తెలుగులోనే జరగాలన్నారు.ఇందుకు వీలు చర్యలు తీసుకోవాలన్నారు.తన ఈ ఆకాంక్షను వెల్లడి చేసినప్పుడు ఒక న్యాయవాది అలా జరిగితే న్యాయం,చట్టం గురించి అం దరికి తెలుస్తుందని వాదిం చారు. మాతృభాష పట్ల చైతన్యం కలిగించే దిశలో ప్రతి ఒక్కరు శ్రమించాలన్నారు.ఇప్పడంటే పత్రికలు,ప్రసార మాధ్యమాలు ఉన్నాయన్నారు. గతంలో రచనల ద్వారానే మాతృభాషా చైతన్యం ఉండేదన్నారు.11వ శతాబ్దం నుంచి తెలుగు సాంస్కృతిక సంపద వెల్లివిరిసిందన్నారు. తాను ఉదయాన్నే లేచి అన్నమాచార్య కీర్తనలు,ఘంటశాల పాటు వింటానన్నారు.మాతృభాషలో విద్యాభ్యాసం మంచిదన్నారు.మన సుప్రీం కోర్టు జస్టిస్‌గా పనిచేసిన నూతలపాటి వెంకట రమణ మాతృభాషలోనే చదువుకున్నారన్నారు. ‚ఆకులందున అణగిమణిగి,కవిత కోకిల పలుకవలెనోయ్' అన్న గురజాత దేశభక్తిగీతంలోని పంక్తులు రచయితులకు స్ఫూర్తి కావాలన్నారు.తానా ప్రపంచ సాహిత్యవేదిక అధ్యక్షులు తోట కూర ప్రసాద్ మాట్లాడుతూ ఆంగ్లం నేర్చుకుంటేనే ఉద్యోగాలు వస్తాయనే భావన సరికాదన్నారు.మాతృభాషలోనే ఈ దేశంలోనైనా ప్రాథమిక విద్య కొనసాగుతుందన్నారు. ఫ్రాన్స్ తెలుగు ఆచార్యులు తెలుగుభాషపై బుర్రకథలపై పరిశోధన సందర్భంగా పరిచయం ఏర్పడిందని తెలిపారు,తరువాత ఫ్రాన్స్ తెలుగు నిఘంటువును రూపొందించే అవకాశం వచ్చిందన్నారు.యూరప్ దేశాల్లో అక్కడి మాతృభాషలకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు.ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ద ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభ సభలో స్వాగత ప్రసంగాన్ని గుత్తికొండ సుబ్బారావు చేసారు. లక్ష్య ప్రస్తావనను జీవీ పూర్ణచంద్ చేసారు.పద్మశ్రీ ఆచార్య కొలకనూరి ఇనాక్ భాషా మాధుర్యాన్ని వివరించారు. తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి, సిద్దార్ధ అకాడమీ అధ్యక్షులు చదలవాడ నాగేశ్వరరావు, సింగపూర్ తెలుగు సంఘానికి చెందిన రాధిక మంగిపూడి,బోట్సు వానకు చెందిన డాక్టర్ శ్రీవల్లి శ్రీకాంత్ తదితరులు ప్రసంగించారు.సభలో ముఖ్య అతిధి వెంకయ్య నాయుడిని నిర్వహకులు ఘనంగా సత్కరించారు. ఆయనకు మహాసభల సందర్భంగా జ్ఞాపికను అందించారు.సబకు అనుసరణగా అంతర్జాలంలో తెలుగుభాషపై సదస్సు ను కూచిబొట్ల ఆనంద్ అధ్యక్షతన నిర్వహించారు.విద్యాసాగర్ అనిసింగరాజు(అమెరికా),ఆచార్య గుడివాడ వెంకట్,ఎస్‌వి సూర్యప్రకాశరావు, పెద్ది సాంబశివరావు, రహామానుద్దిన్ షేక్,జాడ సీతాపతిరావు, 64కళలు.కామ్ కళాసాగర్ తదితరులు పాల్గొన్నారు.అంతర్జాలంలో తెలుగుభాషాభ్యున్నతికి ఉపకరించే రీతిలో సాంకేతిక పెరగాలని సభలో పాల్గొన్న వారంతా అభిప్రాయపడ్డారు,అనుసరణగా మహామహోపాధ్యాయ ప్రాచార్య శలాక రఘునాధశర్మ ముఖ్యఅతిదిగా పాల్గొన్న కుదరాట–కొత్తవెలుగు అద్భుతావధానం జరిగింది. డాక్టర్ రాంభట్ల పార్వతీశర్మ,తాతా సందీప్‌శర్మ, గన్నవరం లలితాదిత్య, నల్లాన్ చక్రవర్తుల సాహిత్, ఉప్పలధడియం భరత్‌శర్మ యువావధాలు ఈ సాహిత్య కళలో పాల్గొన్నారు.కుదురాటగండ డాక్టర్ పాలపర్తి శా ్యమలానంద ప్రసాద్ ఈ కార్యక్రమాన్ని నడిపించారు,వాగ్గేయ్యకార వైభవంపై మోదుమూడి సుధాకర్ కీలక ప్రసంగం చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బుర్రా సాయి మాధవ్ పాల్గొన్నారు.మహాసభల తొలిరోజు కార్యక్రమంలో కె.నేక్షిత(చిత్తూరు) భరత నాట్యప్రదర్శన, మాస్ట్రో గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గజల్స్ గానం కార్యక్రమం జరిగింది. ఇరువెంటి వెంకటేశ్వరశర్మ, కేశిరాజు కృష్ణ, పులి జమున, కుసుమ ఉప్పలపాటి,కొరుప్రోలు మాధవరావు,వలభాపురం జనార్ధన్, గుడిపూడి రాధికారాణి, ఆకుండి శైలజ, షేక్ గయాజభాషా, గోలి విజయ, ఎంఎస్ శాంతికృష్ణ, గడ్డం శ్యామల, డాక్టర్ రమణ యశస్వి తదితరులు గజల్స్ గానం చేసారు.తొలి రోజు సభలకు నమోదు చేసుకున్న ప్రతినిధులకు మించి భాషాభిమానులు హాజరయ్యారు.



వెంకయ్యనాయుడిని సన్మానిస్తున్న ప్రపంచ తెలుగు మహాసభల నిర్వాహకులు

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:23/12/22

| DAY - SINGAM SERIES Dr No:166 | DAY - KUIL SERIES Dr No:166 |
|---|---|
| 1st Prize Rs.100000/- 325852 | 1st Prize Rs.100000/- 594938 |
| 2nd Prize Rs.7000/- 58766 | 2nd Prize Rs.7000/- 76648 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10285 16417 20820 27701 31306 | 03423 06205 06989 28224 41729 |
| 54419 64031 70393 90459 98621 | 51434 73796 77657 97175 98252 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2161 4735 5049 5611 5700 6639 7777 | 0891 3739 4402 5452 5854 7597 8264 |
| 9452 9467 9917 | 9011 9179 9924 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0548 1063 3402 3471 4656 6245 7286 | 0092 0764 1182 1509 1885 2994 3695 |
| 8501 8713 9043 | 5783 8347 8990 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0026 1201 2966 4355 5748 6922 8906 | 0010 1243 3172 4289 6396 7426 8908 |
| 0070 1326 2995 4485 5824 6969 8954 | 0090 1394 3194 4545 6489 7563 9096 |
| 0212 1389 3035 4623 5837 7033 9163 | 0204 1460 3396 4561 6531 7619 9105 |
| 0213 1790 3053 4890 6009 7079 9167 | 0205 1528 3538 4817 6619 7757 9215 |
| 0342 2017 3069 4949 6121 7323 9244 | 0468 1585 3624 4827 6735 7911 9524 |
| 0402 2077 3212 4982 6209 7478 9325 | 0536 1735 3656 4855 6736 8067 9662 |
| 0410 2378 3282 5006 6337 7950 9536 | 0549 1751 3772 5114 6755 8205 9744 |
| 0413 2473 3378 5057 6373 8055 9628 | 0728 1875 4003 5486 6790 8324 9842 |
| 0452 2474 3446 5089 6406 8385 9734 | 0739 1931 4007 5615 6892 8330 9978 |
| 0523 2488 3561 5185 6492 8419 9774 | 0798 2034 4023 5678 6930 8411 9985 |
| 0576 2591 3635 5232 6518 8440 | 0828 2093 4032 5835 7089 8475 |
| 0650 2657 3837 5258 6521 8494 | 0913 2459 4100 5869 7103 8487 |
| 0911 2688 4142 5310 6771 8637 | 0996 2603 4193 6091 7123 8632 |
| 1038 2855 4230 5452 6880 8824 | 1142 2677 4220 6329 7152 8736 |
| 1046 2909 4236 5732 6920 8888 | 1219 3149 4271 6368 7230 8884 |

**ROSA DEER GOLD FRIDAY**
DrawDate on:23/12/22

| DAY - ROSA SERIES Dr No:166 | DAY - DEER SERIES Dr No:166 |
|---|---|
| 1st Prize Rs.100000/- 193167 | 1st Prize Rs.100000/- 967154 |
| 2nd Prize Rs.7000/- 55615 | 2nd Prize Rs.7000/- 03694 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 23141 24800 30174 38796 45762 | 13541 17244 17956 40535 64734 |
| 48416 70183 72269 72564 87029 | 83021 91049 92711 97073 99147 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0363 2891 3555 4596 5116 6443 6590 | 0105 1305 3110 4790 6527 6718 7586 |
| 7789 9064 9139 | 8384 9333 9407 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1015 1367 1532 2805 3651 3901 7601 | 0291 2196 2594 2684 5305 5493 6363 |
| 8984 9095 9491 | 7796 8930 9507 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0098 1412 2565 5179 6665 7291 8428 | 0019 1526 2671 3573 5414 7569 8724 |
| 0133 1595 2849 5294 6680 7319 8495 | 0049 1744 2698 3781 5434 7628 8805 |
| 0139 1620 3135 5365 6764 7487 8511 | 0151 1803 2699 3816 5601 7697 8810 |
| 0281 1647 3397 5443 6776 7519 8536 | 0159 1809 2717 4113 5826 7882 8882 |
| 0479 1686 3463 5457 6781 7521 8912 | 0283 1964 2723 4358 5829 7953 9029 |
| 0548 2005 3714 5494 6848 7594 8999 | 0744 2033 2765 4515 6344 7976 9246 |
| 0722 2187 3715 5554 6878 7647 9053 | 0825 2061 2881 4605 6467 8009 9584 |
| 0887 2192 4336 5556 6925 7697 9056 | 0846 2067 2916 4623 6639 8420 9921 |
| 0919 2194 4436 5855 7013 7949 9192 | 0871 2164 3078 4632 6807 8433 9925 |
| 0947 2233 4456 5996 7166 8221 9418 | 0971 2265 3118 4670 6939 8440 9929 |
| 0981 2256 4467 6024 7198 8258 | 1114 2310 3221 4696 7099 8573 |
| 1047 2270 4644 6066 7212 8260 | 1137 2397 3239 4751 7243 8583 |
| 1216 2318 4726 6089 7221 8346 | 1150 2400 3245 4766 7287 8591 |
| 1344 2441 4772 6193 7233 8368 | 1206 2616 3411 4767 7350 8661 |
| 1357 2558 5003 6512 7267 8399 | 1380 2635 3537 5263 7417 8717 |

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:23/12/22

| DAY - THANGAM SERIES Dr No:166 | DAY - VAIRAM SERIES Dr No:25 |
|---|---|
| 1st Prize Rs.100000/- 383945 | 1st Prize Rs.50000/- 829823 |
| 2nd Prize Rs.7000/- 52475 | 2nd Prize Rs.7000/- 74570 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14109 15533 22017 31345 39438 | 04145 08660 08738 08940 12532 |
| 56555 63985 65691 76493 86871 | 37749 55192 57628 85810 88252 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1048 2238 3112 3895 4939 5215 8170 | 0962 1038 1779 5506 6247 6419 7127 |
| 8331 8378 8819 | 8781 9461 9605 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1073 3151 3409 5980 6058 7662 7975 | 0080 0426 0456 0986 1666 4031 4264 |
| 8065 8390 9061 | 5135 6512 9677 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0259 1646 3481 4372 6090 7506 8610 | 0094 1552 2606 4246 5617 7118 8687 |
| 0396 1706 3502 4380 6235 7530 8719 | 0186 1630 2607 4260 5666 7174 8718 |
| 0412 1773 3515 4415 6273 7653 9249 | 0303 1847 2784 4275 5696 7238 8824 |
| 0605 1793 3516 4452 6354 7691 9448 | 0486 1856 2979 4310 5707 7268 9197 |
| 0796 1961 3547 4876 6410 7776 9622 | 0505 1890 2995 4527 5709 7314 9318 |
| 0952 1985 3580 4971 6422 7790 9642 | 0546 1917 3054 4596 5734 7456 9356 |
| 0959 2021 3638 5024 6503 7922 9745 | 0571 1943 3117 4600 5745 7683 9400 |
| 0979 2357 3715 5029 6568 8059 9903 | 0768 1949 3147 4905 5751 7912 9579 |
| 0981 2668 3744 5155 6933 8178 9933 | 0926 2008 3177 4938 6122 7962 9653 |
| 1011 2739 3897 5297 7032 8269 9986 | 1158 2016 3295 4961 6212 7982 9906 |
| 1081 2939 4113 5328 7095 8384 | 1177 2246 3404 4992 6283 8183 |
| 1205 3033 4128 5406 7110 8417 | 1203 2266 3488 5112 6338 8201 |
| 1286 3044 4186 5429 7277 8433 | 1377 2360 3618 5160 6354 8204 |
| 1343 3095 4199 5568 7292 8485 | 1488 2371 3858 5292 6366 8246 |
| 1379 3288 4349 5826 7462 8561 | 1520 2454 4038 5510 6703 8262 |

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:23/12/22

| DAY - NALLANERAM SERIES Dr No:166 | DAY - MANI SERIES Dr No:25 |
|---|---|
| 1st Prize Rs.50000/- 489421 | 1st Prize Rs.50000/- 543343 |
| 2nd Prize Rs.7000/- 59092 | 2nd Prize Rs.7000/- 28402 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00352 04829 21332 30852 44690 | 02995 14270 24989 31348 48948 |
| 57122 76466 83785 84704 85764 | 61364 61458 90411 92922 98247 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0686 2141 3507 4415 5642 5667 5900 | 1074 2869 3574 4403 4910 5402 7012 |
| 6367 8911 9050 | 8187 8522 9577 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1140 1349 4012 4951 5222 6073 6882 | 0460 0623 1298 2171 3511 5026 5736 |
| 8006 8099 9078 | 8540 9174 9944 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0030 1700 3224 4563 5927 7024 9142 | 0053 1688 2566 4298 6312 8139 9512 |
| 0135 1735 3232 4732 5986 7362 9163 | 0145 1825 2704 4312 6460 8378 9514 |
| 0278 1895 3263 4762 6061 7456 9266 | 0205 1887 2888 4404 6538 8425 9552 |
| 0329 1963 3342 4971 6192 7521 9269 | 0388 2057 2954 4491 6581 8598 9560 |
| 0332 2049 3448 4976 6203 7633 9321 | 0390 2159 3142 4617 6778 8645 9614 |
| 0407 2287 3465 5022 6227 7713 9444 | 0488 2162 3222 4844 6833 8688 9658 |
| 0569 2395 3586 5059 6228 7905 9480 | 0757 2182 3259 5058 6998 8762 9675 |
| 0858 2402 3615 5093 6244 7980 9531 | 0865 2194 3394 5063 7080 8898 9704 |
| 0945 2405 3811 5112 6477 8191 9646 | 1025 2195 3467 5145 7281 8984 9797 |
| 1044 2413 3813 5191 6590 8479 9932 | 1054 2258 3702 5285 7317 8987 9941 |
| 1092 2558 3984 5279 6661 8670 | 1277 2294 3737 5734 7576 9097 |
| 1198 2569 4010 5429 6667 8733 | 1355 2354 3777 5899 7856 9223 |
| 1200 2935 4071 5610 6852 8799 | 1502 2414 3959 5922 7911 9338 |
| 1237 3203 4299 5639 6943 8873 | 1539 2437 4006 5977 7926 9395 |
| 1566 3213 4425 5683 6975 9138 | 1676 2513 4237 6219 8071 9424 |

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:23/12/22

| DAY - KUMARAN SERIES Dr No:166 | DAY - VISHNU SERIES Dr No:166 |
|---|---|
| 1st Prize Rs.50000/- 572602 | 1st Prize Rs.50000/- 937704 |
| 2nd Prize Rs.7000/- 34131 | 2nd Prize Rs.7000/- 67516 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13266 16077 25040 53102 57488 | 06286 12878 21594 44337 49001 |
| 63624 72461 75924 88102 90151 | 59824 65854 77703 80074 80837 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0614 2734 4369 4861 5215 5485 5829 | 0754 1887 3010 3577 4064 4509 6029 |
| 8291 8510 9326 | 7763 8410 9679 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0828 1145 2035 2237 2290 4584 6036 | 1482 1805 2393 2781 3258 3380 4104 |
| 6301 6580 7957 | 5451 7492 7745 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0301 1538 3056 4302 5582 7275 8946 | 0029 1921 3160 4892 6242 7835 9019 |
| 0404 1572 3077 4333 6050 7277 8982 | 0207 1950 3206 4909 6304 7887 9100 |
| 0530 1755 3109 4420 6229 7354 9082 | 0241 1984 3317 4984 6372 8028 9206 |
| 0546 1876 3333 4476 6262 7450 9103 | 0302 2092 3625 5073 6758 8182 9208 |
| 0601 1923 3367 4522 6408 7546 9236 | 0426 2222 3664 5074 7160 8219 9286 |
| 0604 1992 3541 4544 6419 7718 9367 | 0446 2252 3696 5078 7201 8241 9350 |
| 0733 2023 3566 4652 6542 7750 9459 | 0448 2370 3828 5091 7282 8318 9549 |
| 0795 2088 3721 5026 6606 7893 9896 | 0489 2415 3963 5141 7435 8449 9702 |
| 0886 2194 3776 5141 6835 8031 9904 | 0797 2524 3965 5179 7489 8451 9811 |
| 0952 2297 3810 5186 6903 8122 9958 | 0933 2629 4065 5247 7649 8548 9885 |
| 1087 2543 3848 5199 6965 8285 | 0941 2685 4110 5281 7685 8655 |
| 1227 2659 4095 5224 7018 8286 | 1090 2710 4277 5387 7709 8669 |
| 1314 2879 4145 5246 7147 8601 | 1650 2782 4495 5703 7768 8727 |
| 1414 2898 4146 5497 7160 8613 | 1709 2835 4796 5824 7792 8744 |
| 1434 2975 4167 5555 7264 8704 | 1779 3096 4838 6090 7794 8949 |

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:23/12/22

| SWARNALAXMI SERIES Dr No:166 | DAY - LION SERIES Dr No:25 |
|---|---|
| 1st Prize Rs.50000/- 546144 | 1st Prize Rs.50000/- 745298 |
| 2nd Prize Rs.7000/- 79449 | 2nd Prize Rs.7000/- 56893 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13349 24414 35676 46824 57997 | 12377 23207 23977 34819 45571 |
| 68543 79747 81125 81327 92244 | 56474 67637 78221 89738 91165 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0124 0174 2398 3243 3602 4382 6103 | 0278 2733 3267 3572 3638 5516 5994 |
| 8397 8906 9663 | 6693 9117 9776 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0677 1373 3132 3428 4407 5448 6109 | 0634 0823 0998 1343 1679 1714 3763 |
| 6613 8904 9342 | 5993 8010 8988 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0164 1118 3547 5482 6728 7822 9144 | 0033 1167 3108 5378 6319 7725 8734 |
| 0215 1279 3686 5526 6858 7893 9221 | 0049 1181 3254 5382 6463 7750 9153 |
| 0283 1296 3748 5605 7148 7958 9288 | 0069 1251 3324 5419 6530 7763 9202 |
| 0321 1308 3822 5618 7173 7964 9314 | 0188 1643 3374 5529 6704 7779 9327 |
| 0387 1343 3925 5647 7259 8069 9331 | 0191 1784 3447 5603 6764 7851 9439 |
| 0437 1349 3980 5699 7272 8210 9332 | 0364 1793 3971 5663 6803 7882 9621 |
| 0440 1560 4032 5863 7416 8287 9406 | 0387 1911 3978 5679 7135 7941 9709 |
| 0473 1902 4340 5875 7516 8471 9603 | 0404 1962 4075 5825 7148 8161 9777 |
| 0539 1943 4389 5967 7546 8684 9609 | 0491 2023 4403 5848 7280 8245 9793 |
| 0793 2083 4712 6054 7562 8693 9727 | 0514 2153 4502 5952 7323 8329 9849 |
| 0795 2201 4793 6058 7592 8719 | 0832 2205 4549 6002 7340 8376 |
| 0871 2643 4866 6441 7632 8745 | 0902 2257 4668 6095 7447 8414 |
| 0990 2777 4941 6642 7674 8790 | 0919 2498 4814 6158 7548 8526 |
| 1056 3022 5252 6706 7740 8868 | 0999 2656 4896 6185 7595 8584 |
| 1069 3424 5289 6707 7780 8999 | 1127 3105 4924 6318 7613 8683 |



శుక్రవారం బొబ్బిలిలో జరిగిన చంద్రబాబు రోడ్‌షోకు అసంఖ్యాకంగా హాజరైన ప్రజలు

# వైఎస్సార్సీకి చరమగీతం

≫లేవు, ఉపాధి లేదు. ఈ పరిస్థితిలో పిల్లల భవిష్యత్తు కాపాడుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉంది" అని చంద్రబాబు పేర్కొ న్నారు. జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనమవు తోందని విమర్శించారు. అవినీతి మంత్రులపై చర్య లు తీసుకునే దమ్ము జగన్‌కు లేదని ఎద్దేవా చేశా రు.ప్రజలను దోచుకోవడమే ధ్యేయంగా వైకాపా ప్ర జాప్రతినిధులు పనిచేస్తున్నారన్నారు. సంక్షేమ పథ కాల పేరుతో పదిరూపాయలు ఇచ్చి వందరూపా యలు దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. ఉత్త రాంధ్రలో ఒక్కప్రాజెక్ట్‌నూ పూర్తి చేయలేక పోయారన్నారు.తాను సంపదను సృష్టించి పేదవారికి ఖర్చు పెడతానని తెలిపారు. జగన్ భస్మాసురుడు లాంటివాడని, ఆయనకు అధికారం కట్టబెట్టడంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ లేదని, కేసులు, అరెస్టులో ప్రజలను భయపెడుతున్నారన్నారు. 40 ఏళ్ల రాజకీయాల్లో ఇలాంటి దుర్మార్గుడైన ముఖ్య మంత్రిని చూడలేదని పేర్కొన్నారు. విశాఖపట్నం రాజధాని ప్రతిపాదన లేదని సుప్రీంకోర్టులో చెప్పారని, విశాఖపై జగన్‌కు ప్రేమలేదని, అక్కడి ఆస్తులపైనే ప్రేమంతా అని విమర్శించారు. రాజధాని పేరుతో గం జాయి కేంద్రంగా మార్చారని, ఉత్తరాంధ్రను దోచుకుంటున్నారని ఆరోపించారు. రుషికొండ, బోడికొండలను ఆక్రమిస్తున్నారని, జగన్ విలాసాలకు రుషికొండ తరిగిపోతోందన్నారు. రూ.40వేల కోట్ల ఆస్తులు విశాఖలో కొట్టేశారని ఆరోపించారు. కలెక్టర్ ఆఫీసు, ఎంఆర్ఒ ఆఫీసులను కూడా తాకట్టు పెట్టారని దుయ్యబట్టారు. ఉత్తరాంధ్రలో మొన్నటి వరకూ విజయసాయి పెత్తనం చేశారని, ఇప్పుడు సుబ్బారెడ్డి పెత్తనం సాగిస్తున్నారని అన్నారు. మద్యం ధర పెంచి నిషేధం కోసమంటూ జనాలను జగన్ మోసం చేస్తున్నారని విమర్శించారు. మద్యం అమ్మగా వచ్చిన డబ్బు, ఇసుక అక్రమ సొమ్ము తాడేపల్లిలోని జగన్‌ప్యాలెస్‌కు తరలిపోతోందని ఆరోపించారు. తినేసిన డబ్బులన్నీ కక్కించే వరకూ నిద్రపోనన్నారు. అమ్మఒడి సహాసంక్షేమ పథకాలన్నీ చాలామందికి అందడం లేదన్నారు. రాష్ట్రాన్ని బాగు చేయాలంటే కష్టమని, నాశనం చేయడానికి ఎక్కువ సమయం అవసరం లేదని పేర్కొన్నారు. బీసీలను బానిసలుగా జగన్‌చూస్తున్నారని విమర్శించారు.రాష్ట్రంలో సైతాన్ భూతం ఉందని, ఆ భూతాన్ని తరిమేయాలని కోరారు.

## వారం - వర్జ్యం

**24-12-2022 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తె మూల
పాడ్యమి మ.01-58; పూర్వాషాఢ రా.01-13
వర్జ్యం ఉ.11-46 ల 01-15
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** సన్నిహితుల సహకారంతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృషభం:** సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ప్రయాణం లాభిస్తుంది.

**మిథునం:** శుభ వార్తలు వింటారు. సాహస నిర్ణయాలు తీసుకుంటారు.

**కర్కాటకం:** చిరు వ్యాపారులకు పోటీ ఏర్పడుతుంది. వివాదాలు తీరుతాయి.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. సామాన్య ధన లాభాలుంటాయి.

**కన్య:** ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి. నూతన వ్యక్తులతో పరిచయం.

**తుల:** కుటుంబ సమస్యలు తీరుతాయి. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

**వృశ్చికం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలించే సూచనలున్నాయి. గృహ యోగం.


**ధనుస్సు:** ఉద్యోగులకు బాగుంటుంది. అనుకోని ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**మకరం:** విద్యార్థులకు శుభ యోగం. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**కుంభం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలవుతాయి. ఆలోచనలు ఫలిస్తాయి.

**మీనం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. బ్యాంకు రుణాలు మంజూరు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 66.06 కోట్లు
మరణాలు-66.81 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 157
మరణాలు - 3

**తెలంగాణలో**

తాజా కేసులు- 12
మృతులు -0



ప్రపంచ తెలుగు మహాసభల్లో ప్రసంగిస్తున్న మాజీ సిజెఐ జస్టిస్ నూతలపాటి వెంకటరమణ

సుప్రీం కోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వెంకట రమణ

తెలుగు భాష సుసంపన్నమైంది, సంస్కారయుతమైందన్న పద్మశ్రీ గరికపాటి నరసింహారావు

ఆలరించిన కవి సమ్మేళనాలు, ఆలోచింప చేసిన సదస్సులు

# తెలుగును సామాన్యుడి భాషగా నిలబెట్టాలి

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** వర్తమాన సామాజిక పరిస్థితుల్లో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయని,వాణిజ్య సంస్కృతి తాండవిస్తోందని భారత దేశ అత్యున్నత న్యాయ స్థానం పూర్వపు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ అన్నారు.వాణిజ్య సంస్కృతి తాండవిస్తోందని,మానవతా విలువలు అడుగుంటుతున్నాయని,మనుషులు మధ్య సంబంధ బంధవ్యాలు సన్నగిల్లుతున్నాయన్నారు.ఈ తరుణంలో రచయితల పాత్ర గురించి కీలకాలోచన జరగాలన్నారు.మాతృభాషను కాపాడుకోవాల్సిన కీలకంశాన్ని తెలుగురచయితలు గుర్తించడం ఆహ్వానించదగిన పరిణామన్నారు. 5వ ప్రపంచ తెలుగు రచయితల సభల తొలిరోజు సదస్సుల్లో భాగంగా డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఆదికవి నన్నయ్య వేదికపై తెలుగు వెలుగుల సభలో జస్టిస్ వెంకటరమణ కీలకోపన్యాసం చేస్తూ రచన ప్రయోజనం ప్రపంచ శ్రేయస్సే అని నమ్మిన జాతి మనదన్నారు.కవులకు,రచయితలకు విశ్వశ్రేయస్సు పరమావది అన్నారు.ప్రజలను చైతన్య వంతులను చేయడంలో మన దేశాన్ని స్వాతంత్ర్యపథంలో నడిపించడంలో అంతకు ముందు,ఆ తరువాత సామాజిక సంస్కరణలకు ఊపునివ్వడంలో తెలుగు సాహిత్యం ఎంతో కీలక పాత్ర పోషించిందన్నారు.దేశమును ప్రేమించుమన్నా, మంచియన్నది పెంచుమన్నా అన్న గురజాడ వ్యాక్యాలు జాతీయోద్యమానికి ఎంత స్ఫూరిదాయకమయ్యో మనకు తెలుసునన్నారు.సామాజిక వ్యక్తిగత విలువలు భాషా సంస్కృతులతో ముడిపడి ఉంటాయన్నారు.భాషను,సంస్కృతిని కాపాడుకోవటానికి రచయితులు నడుం కట్టాల్సిన సమయం ఇదన్నారు.నూతన సాంకేతిక పరిజ్ఞానంతో తెలుగు అనుసంధానం జరగాలంటే భాషలో ఆధునికత రావాలన్నారు.మారుతున్న పరిస్థితులకు అనుగుణంఆ భాషలో మార్పులు రావాలన్నారు. వాడుక భాషా ఉద్యమం ద్వారా తెలుగును సామాన్యుడి భాషగా నిలబెట్టకపోతే బహుశా మన భాష మనుగడే కష్టమయ్యేదేమో,న్యాయస్థానాల్లో కుడా మాతృభాషను ప్రవేశపెట్టక తప్పదన్నారు. అందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం కోసం,సరైన పదజాలం కోసం పరిశోధన వేగవంతం చేయాలన్నారు,సాంకేతిక నిపుణులు,



పద్మశ్రీ గరికపాటి లక్ష్మినరసింహారావును సన్మానిస్తున్న, మండలి బుద్ద ప్రసాద్, ఎన్వి రమణ

న్యాయనిపుణులు,భాషావేత్తలు,తెలుగుపండితులతో పాటు రచయితలు కుడా భాగస్వాములు కావాలన్నారు.మాతృభాషలోనే ప్రాథమిక విద్యను నేర్పించడానికి,శాస్త్ర సాంకేతిక పాఠ్యంశాలు తెలుగులో వివరించడానికి వైజ్ఞానిక రచయితల పాత్ర ఎంతైనా ఉందన్నారు.భాష మన ఉనికిని చాటుతుందన్నారు.దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ప్రతి ఇంట్లో తెలుగు వెలుగొందిన నాడో మనోవికాసం జరుగుతుందన్నారు.తద్వారా మనుస్సుల్ని,మనషులను కలపడం సాధ్యమగుతుందన్నారు.మాతృభాష వినియోగంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమన్నారు.తాను మాతృభాషలోనే చదువుకున్నట్లు తెలిపారు.అందువలనే తాము ప్రపంచజ్ఞానాన్ని తెలుసుకున్నామన్నారు. మాతృభాషలో బోధన అత్యంత అవశ్యకమన్నారు. మాతృభాషాభ్యుదయానికి మండలి బుద్ధప్రసాద్ పడుతున్న తపన మరువలేనిదన్నారు,సుదీర్ఘకాలం నుంచి తనకు ఆయనతో పరిచయ,స్నేహసంబంధాలు న్నాయన్నారు.భాష పట్ల ఆయన చూపించే మక్కువ తనకు ఎంతో స్ఫూర్తినిస్తుందన్నారు. కొన్ని అంశాలు గురించి మనం ఆత్మపరిశీలన చేపుకోవాలి, మనలో త్యాగధనులున్నారు.నిష్కంళక దేశభక్తులున్నారు, అయితే మనలో కొన్ని లోపాలున్నాయి, అందులో ఒకటి మహాపాపిష్టిది ఈర్ష్య,మరొకటిది ప్రమాదకరమైనది గర్వం,మనలో ఒకరుపైకి రావడం,అగ్రశ్రేణికి చేరుకోవడం మన తోటివారికే ఇష్టముండదు,పాతిక అర్జీలు, వంద ఆకాశరామన్న ఉత్తరాలు తయారవుతాయి.ఇలాంటి వాటి వలన మనకు మంచి జరుగదు,సరికాదా కీడు హెచ్చుతుంది. మనమంతా ఒక కుటుంబం వారిమనే సమిష్టి భావం పెంచుకోవాలన్నారు.ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో సమస్యలు పరిష్కరించుకోవాలి,దేశం క్షేమం దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాలి పోవాలి'- 1942లో మన తొలి తెలుగు ప్రధాని పీవీ నరసింహారావు అన్న ఈ మాటలు అన్నారు. చాలా ఏళ్ళ తరువాత కుడా ఆయన ఈ మాటలనే పీవీ అన్నారన్నారు,దురదృష్టవశాత్తు ఇప్పటికి అవే పరిస్దితులున్నాయన్నారు.ఇతర రాష్ట్రాల్లో ప్రసిద్ధ వ్యక్తులు ఆయా రాష్ట్రాలకు తమ వ్యక్తిత్వంతో గుర్తింపున తీసుకుని వచ్చారన్నారు.దురదృష్టం ఏమిటంటే మన రాష్ట్రంలో ఒక ప్రత్యేకత ఉండటమన్నారు.అది ఎవ్వరికి వ్యక్తిత్వం లేకుండా చేసుకోవడమన్నారు.తెలుగువారంతా ఒక త్రాటిపై నిలిచి,మన జాతి.భాషల పరిరక్షణకు ఉద్యమించాల్సి వుందన్నారు.సభలో ఆయన పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ గరికపాటి నరసింహారావు, పద్మశ్రీ అన్నవరపు నరసింహారావు,పద్మశ్రీ దండమూడి సుమతీ ప్రసాదరావు,చలనచిత్ర గీత రచయిత భువనచంద్ర,72 స్వరాల మేళకర్త రాగాల పరిశోధకుడు,గిన్నీస్ బుక్ రికార్డు గ్రహీత స్వరవీణాపాణిలతో కలిసి పువ్వాడ శివరామ విట్టల్, పువ్వాడ వేణుగోపాల్ సమర్పించిన "గమ్యం- గమనం" పుస్తకాన్ని,పెద్ది సాంబశివరావు కూర్చిన ఇంగ్లీషు, తెలుగు నిఘంటవును ఆవిష్కరించారు.పద్మశ్రీ గరికపాటి నరసింహారావు మాట్లాడుతూ మాతృ భాషను పరిరక్షించుకోవడం అత్యంత బాధ్యతో కూడిన అంశం అన్నారు.తెలుగు సంప్రదాయాలు మహోన్నతమన్నారు.అనేకంశాలను సులభతరంగా పద్యసాహిత్యంతో ప్రజలు గ్రహించడానికి అవకాశం కల్పించిన అత్యున్నత భాష తెలుగు అన్నారు. తెలుగువారికే పరిమితమైన గొప్ప ప్రక్రియ అవధానం అన్నారు.తెలుగువారు మాతృభాషను విస్మరిస్తే జాతి మనుగడకే ప్రమాదమన్నారు. తెలుగుభాష సుసంపన్నమైనదన్నారు.అనంతర కార్యక్రమంలో మహాసభల విజయానికి కారకులైన సాహితీ బాంధవులకు పురస్కారాలను ప్రధానం చేసారు. జస్టిస్ ఎన్వీరమణతో పాటుగా ఆచార్య గరికపాటి నరసింహారావును నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.యండమూరి వీరేంద్రనాథ్‌తో సహ పలువురికి సభా మిత్ర పురస్కారాలు లభిస్తే, సభాఘోషక పురస్కారాలు పువ్వాడ శివరామ విట్టల కొత్త సుబ్రహ్మణ్యం,కలపటపు లక్ష్మీప్రసాద్‌లకు,సభా బంధు పురస్కారాలు పుట్టి నాగలక్ష్మి, వేములపల్లి కేశవరావు,అంబటి లతప్రసన్న,తుమ్మా శ్రీనివాసరెడ్డికి లభించాయి,నందమూరి తారకరామారావు వేదికపై సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత శిఖామణి అధ్యక్షతన పత్రికా ప్రతినిధుల సదస్సు జరిగింది.పా త్రికేయులు నిమ్మరాజు చలపతిరావు, చలపాక ప్రకాశ్,సింహాద్రి కృష్ణప్రసాద్,యడవల్లి శ్రీనివాసరావు,,సిహెచ్ వీయస్నెస్‌శర్మ,.పొట్లూరి పద్మావతి తదితరులు ప్రసంగించారు.ఈ సదస్సుకు శ్రీబ్నిం ముఖ్యఅతిధిగా, ఇందురమణ,,పీఎంఎస్ ప్రసాద్,గానుగపెంట నరసింహులు,డాక్టర్ ఘంటా విజయకుమార్,దుగ్గరాజు స్వాతి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు,అనుసరణగా ఇదే వేదికపై ఆచార్య బుదాటి వెంకటేశ్వర్లు,ఆచార్య అయల సోమయాజుల ప్రసాద్, సిహెచ్ సుశీలమ్మ, ఆచార్యమన్నవ సత్యనారాయణ, ఎస్ఎస్ లక్ష్మి, డాక్టర్ ఎం,ఆనంద్, డాక్టర్ తరపట్ల సత్యనారాయణ, వాసరవేణి పరశురాములు,డాక్టర్ మాదాల రుకి ్మణి,కిలపర్తి దాలినాయుడు,ఎవి రాజశేఖర్, ముమ్మళ్ళ లోకనాథం,డాక్టర్ పి.విజయకుమార్, డాక్టర్ కానుకొల్లు బాలకృష్ణ పాల్గొన్నారు.పివి నరసింహారావు వేదికపై రసరాజు అధ్యక్షతన ప్రత్యేక కవిసమ్మేళనం జరిగింది. డాక్టర్ రాధేయ, వడ్డేపల్లి కృష్ణ, సోమేపల్లి వెంకటసుబ్బయ్య ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రసిద్ధ కవులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు.యువకవులు,మహిళా కవులతో ప్రత్యేక సమ్మేళనాలు జరిగాయి.ఇవ్వన్ని వినూత్న సామాజికంశాలతో సభికులను ఆలరించాయి. మహాసభలోఅత్యధికంగా వివిధంశాలపై సదస్సులు జరిగినప్పటికి భాషా చైతన్యం దిశగా ఆలోచింప చేసాయి.మహాసభల్లో ఏర్పాటు చేసిన భారీలోహపు పెన్ను పలువురిని ఆకర్షించింది.సభా ప్రాంగణంలో తెలుగు భాషాసంస్కృతులకు వన్నె తెచ్చే వాతావరణం నెలకొంది.

# ప్రజల్లో స్వాభిమానాన్ని పెంచే బాధ్యత రచయితలదే

అఖిలభారత తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** మారుతున్న సమాజంలో వేగంగా విస్తరిస్తున్న సాంకేతిక విప్లవాన్ని అందిపుచ్చుకుని మన మాతృ భాష తెలుగును కాపాడుకోవాలని అఖిలభారత తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు, ఏపీ అధికార భాషా సంఘం పూర్వపు అధ్యక్షుడు డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ విజ్ఞప్తి చేసారు. విజయవాడలో జరుగుతున్న 5వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభల ప్రారంభ కార్యక్రమంలో ఆయన అధ్యక్షోపన్యాసం చేస్తూ మన మాతృ భాషను కాపాడుకోవడం,సాహిత్యాన్ని విశ్వవ్యాప్తం చేసుకోవడం ఎలా? అనేది ప్రస్తుతం మన ముందున్న ప్రశ్న అన్నారు. సాంకేతిక రంగ నిపుణులు,భాషావేత్తలతో పాటు రచయితలకు ఇందులో భాగస్వామ్యం ఉందన్నారు. రచయితలు ఈ సమాజానికి ఇచ్చే చేతులై వెలగాలన్నారు. సాహిత్య సృష్టిలో భాష ప్రధాన పాత్ర వహిస్తుందన్నారు. రచయిత భాష ద్వారా తన భావాలను ఆలోచనలను, ఆదర్శాలను లోకానికి పంచుతాడన్నారు. ఆమేరకు జనజాగృతిక కారకుడైతాడన్నారు. భాషను కోల్పోయాక భావాలను పంచే పరిస్థితే లేకుండా పోతుందన్నారు. ఈ రోజు మాతృభాష అలాంటి పరిస్దితిని ఎదుర్కొంటుందన్నారు. రచయిత ఎంత స్పందింపచేసినా స్పందించాల్సిన ప్రజానీకం వాడకంలోంచి తెలుగుభాష అదృశ్యం అయిపోతుందన్నారు.పరభాషా వ్యామోహం తెలుగువారిలో పెచ్చుపెరగడం చేత రచయితల ఘోష జనవాహినిని చేరలేని పరిస్దితి ఉందన్నారు. ప్రభుత్వాలు కుడా వారి వ్యామోహన్ని పెంచి పోషించే విధానాలను అనుసరిస్తున్నాయని ఆరోపించారు. తల్లిపాలు శిశువుకు శ్రేష్టమన్నట్లే, తల్లి భాషలో చదివితే భావ తుష్టి,ఆలోచనాత్మక శక్తులు పెరుగుతాయని శాస్త్రవేత్తలు చెప్తున్నాయన్నారు. తల్లిపాలతో పెరిగితే తరువాత పోతపాలైనా, ఘనాహారాన్నైనా స్వీకరించగల గినట్టేనన్నారు. ప్రాథమిక విద్యని తల్లిభాషతో నేర్చుకోవడం ప్రారంభిస్తే,ఇతర భాషలను నేర్చుకోవడం తెలికవుతుందన్నారు.ఇది యునేస్కో నిర్దేశం కుడా అన్నారు.ఈ అంశాన్ని సైతం పాలకులు పెడచెవిని పెట్టడమే కాదు, తెలుగు పేరు చేప్పే తప్పైపోతుందన్న పరిస్దితులు ఇప్పుడున్నాయన్నారు. తెలుగు జాతి భాషా పూర్వకంగా ఏర్పడిందన్నారు.భాష నశించిన రోజున జాతి కుడా నశిస్తుందన్నారు. ఈ సత్యాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు.ఇటీవల విజయవాడలో కలెక్టరు గారు ఒక పాఠశాల సందర్శనకు వెళ్ళినప్పుడు విద్యార్థులను తమ పేర్లును తెలుగులో రాయమంటే రాయలని పరిస్దితి ఎదురైందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన జాతీయ విద్యావిధానం ప్రకారం ప్రాథమిక విద్య మాతృభాషలో బోధించాలని నిర్ణయించడం హర్షదాయకం అన్నారు. ప్రజల్లో భాషాభిమానాన్ని,జాత్యాభిమానాన్ని స్వాభిమానాన్ని పెంచే దిశలో రచయితలు బాధ్య తను స్వీకరించాలన్నారు.రాజరాజ నరేంద్రుడు చిరస్మరణీయుడైన చక్రవర్తి అన్నారు. తెలుగుభాషా సంస్కృతుల్ని పదిలపర్చి భారతీయతను పునరుద్ధించాలని ఒక లక్ష్య నిర్దేశం చేసుకున్న వ్యక్తి అన్నారు. ఆయన లక్ష్యాన్ని కార్యచరణలో పెట్టి, తెలుగు ప్రజల హృదయంలో తెలుగుప్రజల హృదయాల్లో తెలుగుమూర్తిగా నిలిచాడన్నారు.మండలి ఈ సదస్సుతో పాటు అనుసరణగా జరిగిన పలు సభలకు సారధ్యం వహించారు.భాషాభ్యుదయానికి ప్రతి ఒక్కరిలో లక్ష్యనిర్దేశం జరగాలని స్పష్టీకరించారు.

# శ్రీకాళహస్తి ప్రాశస్త్యాన్ని తెలిపే సర్కిల్స్ ఏర్పాటు శరవేగంగా పనులు

**శ్రీకాళహస్తి,డిసెంబరు 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులే కాకుండా ఈ మార్గంలో వెళ్ళే యాత్రికులు, ప్రయాణీకులు, ప్రజలకు దివ్యక్షేత్రం ప్రాశస్త్యం తెలిసే విధంగా సిర్కిల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. శుక్రవారం ఆయన యుద్ధ ప్రాతిపదికపై నిర్మాణం జరుగుతున్న భక్తకన్నప్ప సర్కిల్ పనులను పరిశీలించారు. ధర్మకర్తల మండలి ఏర్పడిన 9 నెలల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు.ఈ నేపథ్యంలో కైలాసగిరుల్లో రూ.18కోట్లతో 21 కిలో మీటర్ల సిమెంటు రోడ్డును నిర్మించారు. అలాగే గంగాసదన్‌ను ప్రారంభించారు. భక్తులకు 125గదులను అందుబాటులోకి తెచ్చారు.అంతేకాక పురాతన కాలం నాటి ఆలయాలు శిధిలావస్తకు చేరుకోగా వాటిని జీర్ణోద్ధారణ గావించుటకు నిర్ణయం తీసుకున్నారు.గంగా హారతులను నిర్వహించారు. ఇలా అభివృద్ధి కార్యక్రమాల్లో యువ ధర్మకర్తల మండలి చైర్మెన్ పరుగులు తీస్తున్నారు.

**ఆధ్మాత్మిక శోభను కల్పించుటకే ..**శుక్రవారం భక్త కన్నప్ప సర్కిల్‌ను పరిశీలించిన చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పురాతనమైన నగరమన్నారు.అయితే ప్రస్తుతం బైపాస్‌లు వస్తున్నాయని పట్టణం ప్రాధ్యాతను తెలియజేయుటకు పట్టణంలోకి వచ్చే ముఖద్వారాలను ఆధ్మాత్మిక శోభతో ఆకర్షించటమే కాకుండా ముఖ సూచికగా ఆకర్షణీయంగా ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. విజయవాడ -తిరుపతి వెళ్ళు భక్తులు, ప్రయాణీకులకు దిక్సూచిగా బసవయ్య పాళెం చెక్‌పోస్టు సర్కిల్ వద్ధే నంది సర్కిల్‌ను ఏర్పాటుచేస్తున్నట్లు వివరించారు. ఇక్కడ 19లక్షలతో సర్కిల్ పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మార్గంలో వచ్చే వారు నందీశ్వరుని దర్శించుకున్న వెంటనే తాము వాయులింగేశ్వరుడు వెలసిన శ్రీకాళహస్తికి వచ్చా మనే భావన కలిగే విధంగా తీర్చి దిద్దామన్నారు. ఆధ్మాత్మిక అనందంతో మురిసే విధంగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. ఇక చెన్నై నుంచి శ్రీకాళహస్తికి వచ్చే మార్గంలో ఎంజిఎం సర్కిల్ వద్దో భక్త కన్నప్ప' సర్కిల్‌గా రూపొందించామని అక్కడ 19లక్షలతో పనులు జరుగుతున్నాయని వివరించారు. ఇక్కడ భక్త కన్నప్ప శివయ్యకు కన్ను అర్పిం చే విగ్రహంను ఏర్పాటు చేసి సుందరశోభితంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు.ఈ సర్కిల్ వద్దకు చెన్నై నుంచి వచ్చే భక్తులకు ఓ వైపు ఆధ్మాత్మిక చింతన మరో వైపు సూచికగా ఉంటుందని వివరించారు. వీటిని ఫిబ్రవరిలో జరిగే మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల లోపల పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను కోరినట్లు వివరించారు. ఆధ్మాత్మిక శోభను కల్పించుటకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు.



భక్తకన్నప్ప సర్కిల్‌ను పరిశీలిస్తున్న చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు



# అసౌకర్యం కలగకుండా భక్తులకు ఏర్పాట్లు

## వైకుంఠద్వార దర్శన టోకెన్లు జారీపై ఇన్‌ఛార్జి ఇఒ సింఘాల్

**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో అత్యంతపవిత్రమైన వైకుంఠ ఏకాదశి, ద్వాదశి (జనవరి 02,03తేదీలు)తో బాటు 11వతేదీవరకు పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లుచేయాలని టిటిడి ఇన్‌ఛార్జి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ తెలిపారు. ముఖ్యంగా జనవరి 1నూతన ఆంగ్ల సంవత్సరం ఆరంభం, జనవరి 2 వైకుంఠ ఏకాదశి, 3న ద్వాదశిరోజుల్లో సామాన్యభక్తులతోబాటు ప్రముఖులు తిరుమలకు విచ్చేసే అవకాశం ఉన్నందున భక్తులకు పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పనపై టిటిడి అధికారులు, విజిలెన్స్‌సెక్యూరిటీ, పోలీసు విభాగాలు సంయుక్తంగా సమన్వయంతో పనిచేయాలన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో జారీచేసిన శ్రీవాణి బ్రేక్ దర్శనాలు, ఆన్‌లైన్‌లో జారీఅయ్యే 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలతోబాటు తిరుపతిలో జారీచేయనున్న ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు కౌంటర్ల వద్ద భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా, తోపులాటకు తావులేకుండా పటిష్ట ఏర్పాట్లుచేయాలని అధికారులనుఆదేశించారు.ఇన్‌ఛార్జి ఇఒగా బాధ్యతలు చేపట్టిన వెంటనే సింఘాల్ తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్‌తో కలసి తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో జారీచేయనున్న వైకుంఠద్వార దర్శనాల కౌంటర్లను పరిశీలించారు. తిరుమలలో కౌస్తుభంవద్ద, తిరుపతిలో తొమ్మిదిప్రాంతాల్లోని కౌంటర్ల వద్ద పక్కాగా భక్తులు టోకెన్లు సాఫీగా తీసుకునేందుకు క్యూలైన్లుఏర్పాటు, నిర్వహణ, తోపులాటకు తావులేకుండా చూడాలన్నారు. అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లోని టోకెన్ జారీచేసే కౌంటర్లను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రతపరంగా, భక్తులకు సౌకర్యాల కల్పన తదితర వాటిపై ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఓలు వీరబ్రహ్మం, సదాభార్గవి, అదనపు ఎస్పీ కులశేఖర్, టిటిడి పిఆర్ఓ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం..

## హాల్విలో నాడు-నేడు పనులు చేస్తుండగా పడిపోయిన బిల్డింగ్

## ఆరుగురు విద్యార్ధులకు గాయాలు, ఆస్పత్రికి తరలింపు



కూలిపోయిన పాఠశాల పైకప్పు

**కౌతాళం, డిసెంబరు 23, ప్రభాతవార్త ;** కర్నూలు జిల్లా కౌతాళం మండలంలోని హాల్వి గ్రాంలోని ఎస్‌డబ్ల్యూ పాఠశాలలో పెను ప్రమాదం తప్పింది. శుక్రవారం చోటు చేసుకున్న సంఘటనలో విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే నాడు-నేడు కింద అదనపు గదుల పనులు చేపట్టారు.పాతతరగతి గదులను తొలగించడానికి జేసీబీతో పనులు చేపట్టారు. పాఠశాల పైకప్పు ఒక్కసారిగా తరగతిగది గోడపైపడడంతో గోడకూలింది. విద్యార్థులు అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పింది. అధికారులు నిర్లక్ష్యంపై గ్రామ ప్రజల ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు ప్రమాదం జరిగి ఉంటే ఎవరు బాధ్యులని ప్రజలు, విద్యార్థి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

**బాధితా విద్యార్థి కుటుంబాలను పరామర్శించిన పాలకుర్తి శ్రీనివాసరెడ్డి:** మండలంలోని హాల్వి గ్రామంలో నాడు-నేడు పనులు చేస్తుండగా స్కూల్ బిల్డింగ్ పడిపోవడంతో స్కూల్ పిల్లలకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు ఉలిగయ్య హాల్వి గ్రామానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. పాఠశాలను పరిశీలించి గాయాలు అయిన పిల్లలను ఆదుకోవాలని, నాడు-నేడు పనులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, అధికారుల నిర్లక్ష్యంతోనే ఇలా జరిగిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీడీపీజిల్లా ఉపాధ్యక్షుడు చెన్నబసప్ప, తెలుగురైతుజిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతిరాజు, జిల్లా కార్యదర్శి కొట్రేష్‌గౌడ్, లంకే గోవిందు, బీసీ సెల్ జిల్లా కార్య దర్శి కురుగోడు, హాల్వి మల్ల ప్పగౌడ్,ఉసేని,శివప్పగౌడ్, నరసింహులు, టీయన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు రామచంద్రనాయుడు, ఐటీ డీపీ అధ్యక్షులు సల్మాన్‌రాజు, భూంపల్లి నీలకంఠ పాల్గొన్నారు.



గాయాలపాలైన విద్యార్థులు

# శ్రీకాళహస్తిలో రోప్‌వే ఏర్పాటుకు లాజిస్టిక్ మేనేజ్‌మెంట్‌తో ఎంపి చర్చలు

## పర్యాటక కేంద్రంగా అభివృద్ధి

**శ్రీకాళహస్తి,డిసెంబరు 23 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం 'పర్వతమాల కార్యక్రమం'ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి తిరుపతి పార్లమెంటు సభ్యుడు మద్దెల గురుమూర్తి నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ముఖ్యకార్య నిర్వహణాధికారి ప్రకాష్‌గౌర్‌నుకలసి చర్చించినట్లు సమాచారం అందించారు. శుక్రవారం అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.

**శ్రీకాళహస్తి ప్రాధాన్యతను గుర్తించండి:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం. దక్షిణ భారత దేశంలోని పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి చరిత్ర, పురాణ ప్రాశస్త్యం గురించి ఎంపి గురుమూర్తి ప్రకాష్‌గౌర్‌కు వివరించారు. తిరుపతి జిల్లాలోని ఆధ్మాత్మిక కేంద్రాల్లో ప్రపంచ ప్రసిద్ధి చెందిన ధార్మిక కేంద్రాల్లో తిరుమలేశుని తరువాత శ్రీకాళహస్తీశ్వరుని కేంద్రంగా ఉందన్నారు. ఇక్కడి ఆలయానికి ప్రతి రోజూ కనీసం 20వేల మంది భక్తులు దేశ నలుమూలల నుంచి వస్తున్నారని వివరించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పర్యాటక కేంద్రాలు,మతపరమైన ప్రాముఖ్యతను మెరుగుపరచటానికి జాతీయ రోప్‌వే కార్యక్రమంలో భాగంగా పర్వత మాల'ను రూపొందించారన్నారు. ఈ రోప్ వే కింద ఆంధ్ర ప్రదేశ్‌లోని 26 ప్రదేశాలను ఎంపిక చేసారని వివరిస్తూ శ్రీకాళహస్తి ఓ అందమైన నగరమని ఇక్కడ రోప్‌వేకు ఎంతో అవకాశం ఉందని వివరించారు. రాష్ట్రం నుంచి ఎపిటిడిసి 26 ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించిందని ప్రకాష్‌గౌర్ దృష్టికి తెచ్చినట్లు వివరించారు. అయితే శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో ఆలయంకు తూర్పున భక్తకన్నప్ప కొండ ఉందని అక్కడ నుంచి ఉత్తరదిక్కుగా దుర్గమ్మకొండ ఉందని దానికి తూర్పున కుమారస్వామి కొండ ఉందని ఈమూడింటిని కలుపుతూ రోప్‌వే' ఏర్పాటు చేస్తే ఇదో అందమైన నగరంగా తీర్చి దిద్దుటకు అవకాశం ఉందని ఆయన దృష్టికి తెచ్చారు.అంతేకాక పురాతన కాలంనాటి రాజులు రూపొందించిన నగరంలో ఇరుకు రోడ్లతోజనం సతమతమౌతున్నారని రోప్‌వే ఏర్పాటు చేస్తే రద్దీని తగ్గించవచ్చు. అంతేకాక ఇదో పర్యాటకంగాను అలాగే పట్టణ మంతా విహారించే విధంగా ఉంటుందని కౌర్‌కు వివరించారు. అలాగే తిరుపతికి సంబంధించివివరిస్తూ రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్, కపిల తీర్థం,జూపార్కు వరకు రోప్‌వే ఏర్పాటుచేసే అవకాశం ఉందని ప్రతిపాదించినట్లు ఎంపి జారి చేసినప్రకటనలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తయారు చేసిన మ్యాప్ ద్వారా కౌర్‌కు వివరించారు.ఈప్రతిపాదనలపై ప్రకాష్‌కౌర్ ఆసక్తిగా ఆలకించి సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం.



ప్రకాష్‌కౌర్‌కు మ్యాపింగ్ ద్వారా వివరిస్తున్న తిరుపతి ఎంపి గురుమూర్తి

# టిటిడి ఇన్‌ఛార్జి ఇఒగా సింఘాల్ మరోసారి బాధ్యతలు

**తిరుమల,డిసెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి భక్తులకు సేవచేసే అవకాశం మళ్ళీ తనకు కల్పించడం భగవంతుడిచ్చిన వరంగా భావిస్తున్నానని రాష్ట్రదేవదాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి, టిటిడి ఇఒ(అదనపు బాధ్యతలు) అనిల్ కుమార్‌సింఘాల్ తెలిపారు. గతంలో టిటిడిలో ఇఒగా పనిచేసిన సమయంలో భక్తులకు కల్పించిన దర్శనం, వసతి తదితర సౌకర్యాలపై భేరీజు వేసుకుంటూ ప్రస్తుతం అమలవుతున్న విధాలను సక్రమంగా అమలు జరిగేలా పనిచేస్తానన్నారు. దేవుని చెంత భక్తుడిగా సేవలందించే భాగ్యం మరోసారి కలగడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి 12రోజులు పాటు సెలవుపెట్టడంతో ఆ స్థానంలో ఇన్‌ఛార్జి ఇఒ(అదనపు బాధ్యతలు)గా నియమితులైన అనిల్‌కుమార్ సింఘాల్ శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. తొలుత దేవదేవుడి దర్శనం చేసుకుని ఆశీస్సులందుకున్నారు. అనంతరం ఆలయంలో బంగారువాకిలివద్ద ఇన్‌ఛార్జి ఇఓగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇన్‌ఛార్జి అదనపు ఇఒ,తిరుపతి జెఇఓ వీరబ్రహ్మం సింఘాల్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. అనంతం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.



ఇన్‌ఛార్జి అదనపు ఇఓ, జెఇఓ వీరబ్రహ్మం , జెఇఓ సదాభార్గవి శ్రీవారి తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటం అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఇఓ సింఘాల్ వెంట టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్, డిప్యూటీ ఇఓలు పి.హరీంద్రనాథ్, కస్తూరిబాయి, రమేష్‌బాబు ఉన్నారు.

ఎవరైనా చక్రవర్తిగా, రాజుగా,
న్యాయమూర్తిగా జీవించవచ్చుగాని మనిషిగా
అతను మరణించి తీరాలి.
-డేనియల్ వెబ్‌స్టర్

# అప్రమత్తతే అసలు అస్త్రం!

భూజనారోగ్యమే జాతిమహాభాగ్యం. ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు గత ఏడున్నర దశాబ్దాల్లో లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చుచేశారు, చేస్తూనే ఉన్నారు. అటుకేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలుకూడా ఆరోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గురించి రాజ్యాంగంలో పొందుపరిచారు. కానీ నేటికీ పరిపూర్ణ ఆరోగ్యం సంగతి దేవుడెరుగు, అందరికి కనీస ఆరోగ్య వసతులు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాల దాడుల పరంపర కొనసాగుతూనే ఉంది. కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తులు తమకుతాముగా తెచ్చుకొని సమాజంపైకి వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నవిగా చెప్పొచ్చు.ఈ రక్కసి ఇప్పటికే ఎంతమందిని బలితీసుకున్నదో, మరెందరిపై ఆ ప్రభావం ఇంకా వదలడం లేదో స్పష్టమైన లెక్కలు లేవనే చెప్పొచ్చు. ఈ వ్యాధి దాడికి అగ్రరాజ్యమని విర్రవీగే అమెరికా లాంటి దేశం కూడా చిగురుటాకులా వణికింది. మూడో దశతో ఈ వ్యాధి ముగిసిపోయిందని భావిస్తున్న తరుణంలో చైనాలో మళ్లీ ఈ వ్యాధి విజృంభించిందనే వార్తలు ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయి. భారతదేశానికి సంబంధించినంతవరకు కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది.ఎలాంటి పరిస్థితులను అయినా ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ గురువారం కేంద్ర,రాష్ట్ర అధికారులను ఆదేశించారు. ఆస్పత్రుల్లో మౌలిక వసతులు, మానవ వనరులు,ఆక్సిజన్ లాంటివి సిద్ధం చేసుకోవాలని నిర్దేశించారు. రోజువారీ పరీక్షలు పెంచడంతోపాటు జన్యు పరిణామక్రమ విశ్లేషణకు వీలైనంతవరకు అధిక శ్యాంపుల్స్‌ను సేకరించి పంపించాలని సలహా ఇచ్చారు. దీనివల్ల ఎక్కడైనా కొత్తవేరియంట్లు పుట్టుకొస్తే వెంటనే సమాచారం అందడంతోపాటు నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని పేర్కొన్నారు. ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిన్న ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.ఆరోగ్యరంగంలో మౌలిక వసతులు,లాజిస్టిక్స్, వ్యాక్సినేషన్ పరిస్థితి కొంత వేరియంట్ల వ్యాప్తి,వాటి ద్వారా ప్రజారోగ్యంపై పడే ప్రభావం గురించి ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి నీతిఆయోగ్ సభ్యుడు తదితర ఉన్నతాధికారులు ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ పరిస్థితుల గూర్చి సమీక్షా సమావేశం నిర్వహించారు. గత ఆరువారాలుగా ప్రపంచవ్యాప్తంగా రోజూ ఐదు,ఆరు లక్షల కేసులు నమోదు అవుతున్నట్లు అధికారవర్గాలు పేర్కొన్నాయి. ఇక చైనాలో పరిస్థితి చేతులు దాటుతున్నట్లు కూడా చెబుతున్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా ఆ దేశంలో కేసులు పెరిగిపోతున్నాయి. ఒమిక్రాన్‌కు చెందిన బిఎఫ్.7 ఉపవేరియంట్ అనేది చైనాలో ఈ వ్యాధి వ్యాప్తికి ప్రధాన కారణమని కనుగొన్నారు. జీరో కొవిడ్ పేరుతో కరోనా ఆంక్షల విషయంలో చైనా ముందు నుంచి జాగ్రత్తలు తీసుకుంటూనే ఉంది. నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తున్నారు. అందుకే డెల్టా, ఒమిక్రాన్‌తోసహా పలువేరియంట్లు ఆదేశంలో ఎక్కువగా వ్యాప్తి చెందలేదు. ప్రస్తుతం చైనీయుల్లో సంబంధిత రోగనిరోధకశక్తి తక్కువగా ఉన్నట్లు చెప్పొచ్చు. అందుకే ఇప్పుడు ఈ వ్యాధి విస్తృతంగా వ్యాపిస్తున్నదని అభిప్రాయపడుతున్నారు. దీంతోపాటు చైనాలో ఎక్కువగా అచేతన వైరస్ ఆధారంగా ఉత్పత్తి చేసిన టీకాలను పంపిణీ చేశారు. అవి ఈ కొత్త వేరియంట్‌ను సమర్థవంతంగా అడ్డుకోలేకపోతున్నాయి. భారతదేశానికి సంబంధించినంత వరకు డెల్టా, ఒమిక్రాన్ వంటి వివిధవేరియంట్లు విస్తృతంగానే వ్యాప్తి చెందాయి. ప్రజల్లో కొవిడ్ సంబంధిత రోగనిరోధకశక్తి అధికంగా ఉంది.దీంతో బిఎఫ్.7 పెద్దగా ప్రభావం చూపకపోవచ్చునని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అలాగేగతంలో మహమ్మారి ఉధృతంగా పెరిగిన దానిని బట్టి చూస్తే ఈ సబ్ వేరియంట్‌ను తేలికగా తీసుకోకూడదని కూడా సూచిస్తున్నారు.కొవిడ్ వ్యాప్తి చైనాలో తీవ్రంగా ఉందనిప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ ఆందోళన వ్యక్తంచేశారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా భారత్ కూడా అప్రమత్తమైంది.కొవిడ్ నిబంధనలను పాటించేందుకు ప్రజలను సమాయత్తం చేయాలని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేసింది. విదేశాల నుంచివచ్చే ప్రయాణికుల్లో రెండు శాతం మందిని ఎంపిక చేసి విమానాశ్రయంలో పరీక్షలు నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిబంధనలను శనివారం నుంచి అమలులోకి వస్తాయని సంబంధిత అధికారవర్గాలుస్పష్టం చేశాయి. అయితే దేశంలో తొంభైఐదు శాతంపైగా టీకాలు పూర్తయిన నేపథ్యంలో లాక్‌డౌన్ పెట్టాల్సిన పరిస్థితులు రాకపోవచ్చునని భారత వైద్యుల సంఘం ప్రతినిధి ఒకరు స్పష్టంచేశారు. అయితే ఇప్పటికీ కూడా దేశంలో వైద్యరంగం మౌలికవసతుల కొరతను తీవ్రంగా ఎదుర్కొంటున్నది. దేశంలో వైద్యఆరోగ్యరంగం కొన్నేళ్లుగా తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నదని ఇటీవలనే పార్లమెంటరీ స్థాయీ సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. నిధుల కేటాయింపులో సముచిత ప్రాధాన్యత దక్కడంలేదని స్పష్టంగాపేర్కొన్నది. ఫలితంగా ఆస్పత్రుల్లో మౌలిక వనరులు, మౌలికవసతుల కొరత తీవ్రంగా ఉందని నివేదికలో వెల్లడించింది.ఇలాంటి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వైద్యరంగాన్ని మరింత బలోపేతం చేయాలి. వైపరీత్యాలు ముంచుకొస్తే అత్యుత్తమరీతిలో స్పందించడానికి అవసరమైనమానవ వనరులను ముందుగానే సమకూర్చుకోవాలి. అందుకు అవసరమైన నిధులను పాలకులు కేటాయించాలి.



మనుషులందరూ మట్టి నుంచి వచ్చినవాళ్లే. వారు పరస్పరం గౌరవప్రదంగా వ్యవహరించవలసిన అవసరం ఉంది.
అంబేద్కర్



మనుషులకు వారి అవసరాలు గుర్తుంటాయే కానీ, సామర్థ్యాలు గుర్తుండవు.
నెపోలియన్

## ప్రజావాక్కు

### వ్యవసాయ బోర్లకు మీటర్ల బిగింపు

ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పెట్టిన షరతులతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగించే ప్రయత్నం పట్ల రైతుల నుండితీవ్రవ్యతిరేకత ఎదురవుతున్నా ఈప్రక్రియలో ముందుకు వెళ్తూనే ఉంది.తాజాగా అమృత్ జల్ పేరుతో మున్సిపల్ సంస్కరణల్లో భాగంగావిజయవాడ పట్టణంలో పలు ప్రాంతాలలో ఇంటి కుళాయిలకు మీటర్లు బిగించడం ప్రారంభమైంది. ఈ పైలట్ ప్రాజెక్టు విజయవంతం అయితే, వచ్చే రెండేళ్లలో రాష్ట్రమంతటా ఈ మీటర్ల బిగింపు ప్రక్రియ పూర్తి చేస్తామని పురపాలక శాఖామాత్యులుఇటీవలే ప్రకటించారు. ఇంటి యజమానులకు చెప్పకుండా, వారి అనుమతి లేకుండా ఏకపక్షంగా నీటి మీటర్ల బిగింపు ప్రక్రియ పట్ల తీవ్ర స్థాయిలో వ్యతిరేకత ఎదురవుతున్నా ప్రభుత్వం వెనుకడుగు వేయకపోవడం బాధాకరం. నీటి మీటర్లవల్ల భారంఉండదని పాలకులు, అధికారులు చెబుతున్నా, భవిష్యత్తులో ప్రజలపై తీవ్ర భారం పడుతుంది. 24 గంటలు నీటి సరఫరా పేరుతో నీటి మీటర్లు పెట్టడం సరికాదు. భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ ఇళ్లల్లో బిందెలు, బకెట్లలో నీళ్లు కొనుక్కోవాల్సి వస్తోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఇతర శాఖల్లో ఖాళీల భర్తీ మాటేమిటి?

కొలీజియం విధానం వలన న్యాయమూర్తుల ఎంపిక, భర్తీ ఆలస్యమవుతుందని కేంద్ర న్యాయశాఖ మంత్రి అంటున్నారు. మరి, సి.బి.ఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, వివిధ ట్రిబ్యునళ్ల ఖాళీలభర్తీ ఎందుకు చేయలేకపోతున్నారు? కేంద్ర ఆరోగ్య శాఖలో20వేల పైచిలుకు ఖాళీలు భర్తీ చేయాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ వ్యవస్థలను బలోపేతం చేయకుండా రాజకీయ అవసరాల కోసంవాటిని బలహీనపరిచే కుతంత్రపు ఆలోచనలకు స్వస్తి పలకాలి. లేకుంటే కాంగ్రెస్‌కు పట్టిన గతే బిజెపికి పడుతుంది. ఇది గుర్తుంచుకోవాలి.

-జి.భారతీదేవి, ఏలూరు

### కేసుల పరిష్కారం సాధ్యమేనా?

ప్రజాప్రతినిధుల అవినీతిబాగోతాలు,వారిపై కేంద్ర దర్యాప్తు,నిఘా సంస్థలఅభియోగాల నమోదు నిత్యం మీడియాలో వస్తున్నాయి. అయినా, దశాబ్దాలు గడిచినా, కేసులు పరిష్కారం కావడంలేదు. పరిస్థితి ఎక్కడి వరకు వచ్చిందంటే ఇలాఅవినీతికి పాల్పడి,అభియోగాలను ఎదుర్కొంటున్న వారు,మా వెంట్రుకలు ఎవరూ పీకలేరు అని బాహాటంగానసవాళ్లు విసురుతున్నారు. నిజానికి ఇది మన ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకర హెచ్చరిక అని చెప్పాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కేంద్రానికి, న్యాయానికి జరిగిన సమరంలో..

సమరం అంటూ పెద్దమాటలు అవసరంలేదు. కానీ కేంద్రానికి, అత్యున్నత న్యాయస్థానానికి మధ్యఘర్షణలు మాత్రం ముదురుతున్నాయి.కేంద్ర న్యాయశాఖామంత్రి తరచుగా న్యాయస్థానాన్ని తప్పుపడుతున్నారు. కొన్నివిషయాల్లో విమర్శలు అర్థవంతంగానే ఉన్నా,కొన్ని విషయాలు అనవసరపు విమర్శలుగానే అనిపిస్తున్నాయి. న్యాయస్థానం తన పరిధిలో ప్రతిస్పందిస్తోంది. అయితే ఈతరహా విమర్శలు ప్రతివిమర్శలూఅంతిమంగా ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తాయి. ప్రజలకుఅందాల్సిన న్యాయం పట్ల ఇరువురూకలిసి ఆలోచించాల్సినచోట స్పర్థల వల్ల నష్టమే. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు లక్షలాది ముఖ్యమైన కేసులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ న్యాయవ్యవస్థ సెలవులు బాగా తీసుకోవడంమానలేదు. చిన్నచిన్న కేసులు,బెయిల్‌పై నిర్ణయాలు, ప్రజాప్రయోజనవ్యాజ్యాలపై సమయం వెచ్చిస్తుందన్నట్లు అన్నారు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### మాట నిలబెట్టుకోవాలి!

వైకాపా తన ఎన్నికల వాగ్దాన పత్రంలో అధికారంలోకి వస్తే రాష్ట్రంలో సహకార పాల డైరీలకు పాలు పోస్తే ప్రతి లీటరు పాలకు ప్రభుత్వం నాలుగు రూపాయలు సబ్సిడీ ఇస్తుందని పాడి రైతులకు హామీ ఇచ్చారు.మూడున్నర సంవత్సరాలు గడిచినా ఇంతవరకు ఆ హామీ నెరవేర్చలేదు. ముఖ్యమంత్రి మాట తప్పారని పాడి రైతులు ఎంతో ఆశగా సబ్సిడీ కోసం ఎదురు చూస్తున్నారు. నిజానికి పశు దాణా ఖర్చు, గడ్డి ధరలు పెరిగి పాడి రైతులునష్టాల పాలవుతున్నారు. ముఖ్యమంత్రి రైతు పక్షపాతి.అన్నమాట నిలబెట్టుకొని పాడి రైతులకు న్యాయం చేయాలి. ప్రజాప్రతినిధులు ఈ విషయంలో రైతులకు న్యాయం చేయడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### అంతా ప్రజల చేతుల్లో ఉంది

ఈ ఎనిమిదేళ్లలో తమ ప్రభుత్వం దేశాన్ని ఎంతో అభివృద్ధి చేసిందని ప్రజల కోసం ఎన్నోపథకాలు రూపొందించి అమలు చేసిందని తమ పార్టీ గురించి మోడీ గురించి కేంద్ర మంత్రులు,బిజెపి నాయకులు సభలు, సమావేశాల్లో గొప్పగా చెప్పుకుంటున్నారు. ఇందుకోసం రేడియోను ఉపయోగించుకుంటున్నారు.సోషల్ మీడియాలో అదే పనిగా ప్రచారం చేసుకుంటూ ప్రజల దృష్టి తమపై పడేలా చూసుకుంటున్నారు. అయితే సంక్షేమ పథకాలే గెలిపించేటట్లయితే గతంలో పనిచేసిన సిఎంలు, ఎమ్మెల్యేలు ఓడిపోయి ఉండేవారు కాదు. పాలకుల నీతినిజాయితీలు ముఖ్యం.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# తెలంగాణలో కాంగ్రెస్‌ను బతకనిస్తారా?

**ఇప్పటికైనా కాంగ్రెస్ పెద్దలు వాస్తవాలు గ్రహించాలి. వారందరిని హృదయాలను పరిశుభ్రం చేసుకొని త్రికరణశుద్ధిగా ఏకం కావాలని కోరుకోవడం లేదు. మనసులో ఎలా ఉన్నా బహిరంగంగానైనా తామంతా ఒక్కటే అన్నట్లుగా వ్యవహరించాలి. ప్రజలకు కావలసింది కంటికి కనపడని అంతరంగిక భావాలు కాదు. కంటిముందు కనపడే దృశ్యం. ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ నేతలు అధిష్ఠానవర్గం మనసుపెట్టి ఆలోచించాలి. ఇలాగే ముఠాలు, గ్రూపులు, వర్గాలతో పార్టీ సమావేశాల్లో గొడవలు, వాదులాటలు చేస్తూ, చేయిస్తూ పెద్దపార్టీఅంటూ గొప్పలు చెప్పుకొంటూ ఇదే సంస్కృతిని కొనసాగిస్తూ పార్టీ ప్రతిష్టను మంటగలుపుతుంటే నవ్వులపాలుకాక తప్పదు.**

దామెర్ల సాయిబాబ

‘త్రివిరి ఇసుంబున తైలంబు తీయవచ్చు నేమోకానీ కాంగ్రెస్ వాదులను ఐక్యంగా, క్రమశిక్షణతో ఉంచడం బ్రహ్మతరం కూడా కాదేమోననిపిస్తున్నది.త్రికరణశుద్ధిగా కాంగ్రెస్ నేతలందరూ ఒక్కతాటిపై ఐక్యంగా ఉంటారని, ఉండాలని కోరుకోవడం హాస్యాస్పదమే అవుతుంది.కలిసికట్టుగా ఉన్నట్లు కన్పిస్తే చాలునని చాలా మంది కాంగ్రెస్ అభిమానుల కోరిక తీరే అవకాశాలు కనుచూపు మేరలో కన్పించడం లేదు. వరుస అవమానకర పరాజయాలతో బొప్పిగట్టే దెబ్బలు తగులుతున్నా కాంగ్రెస్ నేతల ప్రవర్తనలో మార్పురాకపోవడం దురదృష్టకరం. ఇటీవల కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం ప్రకటించిన జంబో కమిటీపై పెల్లుబుకుతున్న విమర్శలు, ఆరోపణలు అసంతృప్తులతో కొందరు నాయకులు చేస్తున్న ఫీట్లు, విన్యాసాలు, ప్రవర్తిస్తున్నతీరు కాంగ్రెస్ అభిమానులకు తీవ్ర ఆవేదన కలిగిస్తున్నది. 2014నుండి వరుస అవమానకర పరాజయాలతో పార్టీప్రతిష్ఠ అడుగంటుతూ ప్రజలకు దూరమవుతున్న తరుణంలో ముఠాతగాదాలు, వర్గవైషమ్యాలు వదిలి బయటపడలేకపోతున్నారు. ఒకనాడు కాంగ్రెస్‌పార్టీకి కంచుకోటగా ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ఉనికి దాదాపు కనుమరుగైందనే చెప్పొచ్చు. కానీ తెలంగాణలో పరాజయాల మీద పరాజయాలపాలవుతున్నా దింపుడు కళ్లం ఆశలేవోఉన్నాయి. ఎన్నికలు ముంచుకొస్తున్న ఈ తరుణంలో గత ఐదారునెలలుగా జరిగిన,జరుగుతున్న సంఘటనలు కొందరు నాయకులు వ్యవహరిస్తున్న తీరు కాంగ్రెస్ అభిమానుల్లో ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నది.వచ్చేఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు ఎవరికి ఇస్తారో? ఏ ప్రాతిపదికన ఎంపికలు జరుగుతాయో? అనేవన్నీ అధిష్ఠానవర్గమే నిర్ణయిస్తుందనే విషయం రాష్ట్ర నేతలకు తెలియందికాదు. ఇక ఎవరు ఎక్కడినుంచి చక్రం తిప్పుతారో? అధిష్ఠానం చెవిలో ఇల్లుకట్టుకొని ఎవరు, ఏం చెబుతారో? ఊహలకు అందనివేమికాదు. ఇక మొన్న వేసిన జంబో కమిటీలో కొందరికి అన్యాయం జరిగిందని, కొన్ని వర్గాలను పూర్తిగా విస్మరించారని, ముఖ్యంగా పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ,రాష్ట్ర కాంగ్రెసు పార్టీ ఇంచార్జీ మాణిక్యం ఠాగూర్ లక్ష్యంగా కొందరు సీనియర్లు దాదాపు యుద్ధమే ప్రకటించారు.వలసవాదులకు పెద్దపీట వేశారని కొత్త పల్లవి అందుకొన్నారు. కొందరు మీడియాకెక్కారు.కొందరు నేతలు కమిటీలో వచ్చిన పదవులకు రాజీనామా చేశారు. మరికొందరు అయితే ఒకఅడుగు ముందుకు వేసి పార్టీలో కోవర్టులు ఉన్నారని, వారిని పారద్రోలేంతవరకు పార్టీ పరిస్థితి మెరుగయ్యే అవకాశాలు లేవన్నట్లు కూడా మాట్లాడారు. పార్టీలో కోవర్టులెవరు లేరని సీనియర్ నేత జానారెడ్డి వివరించారు. ఈఅసంతృప్తి జ్వాలలు రోజురోజుకు పెరుగుతున్నా అధిష్ఠానవర్గం అంతగా పట్టించుకోలేదు. ఇదే కాదు ఏ సమస్యనైనా నాన్చినాన్చి ఎవరి ఊహలకు వారిని వదిలి అందరిని టెన్షన్‌లో పెట్టి ఆనందించడం కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి ఏనాటినుంచో అలవాటుగా మారిపోయింది. ఈ విషయంలో కూడా సీనియర్లను పిలిపించి ఆదిలోనే మాట్లాడి ఉంటే ఈ స్థాయికి వచ్చేదికాదు. ఇప్పుడు పరిస్థితి చేయిదాటుతుందనే సమాచారం అందడంతో సీనియర్ కాంగ్రెస్‌నేత దిగ్విజయ్‌సింగ్‌ను ఆఘమేఘాలపై బుధవారం రాత్రికి రాత్రే హైదరాబాద్‌కు పంపారు. గురువారం ఉదయం గాంధీభవన్‌కు చేరుకొని ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయేవరకు రాష్ట్ర కాంగ్రెస్‌నేతలతో విడివిడిగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న సమస్యలు అంతర్గత విభేదాలు, పంచాయతీల గూర్చి ఆయన గాంధీభవన్‌లో నేతలతో మాట్లాడుతుండగా మరోవైపు గాంధీభవన్ బయట ఆ పార్టీ నేతలు ఒకరిపై విమర్శలు, ఒకరు తోపులాటలు, వాదులాటలు,చివరకు ఘర్షణలకు దిగే పరిస్థితి ఏర్పడింది. మరోకపక్క సేవ్‌కాంగ్రెస్ దొంగల నుంచి పార్టీని కాపాడండి అంటూ నినాదాలు పెల్లుబుకాయి.ఈ దశలో కొందరు నేతలు జోక్యం చేసుకొని వ్యక్తిగత దూషణలు చేయవద్దని, అన్ని సమస్యలపై మాట్లాడుకుందామంటూ వేడుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.కొందరు నేతలు వ్యవహరిస్తున్నతీరు అభ్యంతరకరమే. ఏ కోణంలోచూసినా కమిటీల కూర్పుకానీ, రేపు జరగబోయే ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికలు కానీ, ఢిల్లీలోని అధిష్ఠానవర్గమే నిర్ణయిస్తుందని తెలిసికూడా ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారో అర్థం కాదు.ప్రజలకు కార్యకర్తలకు ఆదర్శంగా,అనుకరణీయంగా ఉండాల్సిన నేతలు ముందు,వెనుక చూసుకోకుండా ఒకరిపై ఒకరు

## ఒక్క మాట

బురద జల్లుకోవడం,వాదులాడుకోవడం పార్టీకి ఎంత నష్టం జరుగుతుందో ఆలోచించడం లేదు. ఇన్ని ఎదురుదెబ్బలు తిన్నతర్వాత కూడా ఇలా వ్యవహరిస్తున్నారంటే ఏమనుకోవాలి? అభిప్రాయ బేధాలు ఉండవచ్చు. అవి అంతర్గతంగానే వ్యక్తం చేయవచ్చు. అందులో ఎలాంటి అభ్యంతరాలు ఉండవు. కానీ ప్రస్తుతం జరుగుతున్నదేమిటి? వాదోపవాదాలే కాదు తోపులాటలు, ముష్టి యుద్ధాలు, ఒకరినొకరు విమర్శించుకుంటూ బహిరంగంగా మాట్లాడేందుకు కూడా వెనుకాడడం లేదు. కాంగ్రెస్ సుదీర్ఘచరిత్ర కలిగిన పెద్ద పార్టీ కనుక అందులో ప్రజాస్వామ్యం ఉందని, అందువల్లనే ఇది జరుగుతుందని కొందరు పెద్దలు సెలవిస్తున్నారు. ప్రజాస్వామ్యం అంటే ఇదేనా? ఈ వాదులాటలు, ఘర్షణలు అన్నీ ప్రత్యక్షంగా మీడియాలో ప్రముఖంగా ప్రచారం అవుతున్నా ప్రజాస్వామ్యమంటూ చెప్పుకుంటూ నేతలు సమర్థించుకోవడం సమంజసమేనా ? ఒక్క విషయం కాంగ్రెస్ పెద్దలు గుర్తుంచుకోవాలి. కాంగ్రెస్ పార్టీ నేటికీ సజీవంగా ఉందంటే ఆనాడు స్వాతంత్ర్య సమరంలో పెద్దలు చేసిన త్యాగం, ఆ తర్వాత ఇందిరాగాంధీ పేద ప్రజల అభ్యున్నతి కోసం చేపట్టిన సంస్కరణలు నేటికీ కాంగ్రెస్ పార్టీకి కొన్నివర్గాల మనస్సుల్లో స్థానం సంపాదించి పెట్టాయి. ఆ మాత్రం ఓట్లు రావడం కూడా అందుకేననేది కాదనలేని వాస్తవం. కానీ ఇప్పుడు ఆవర్గాలు కూడా క్రమేపీ పార్టీకి దూరమై పోతున్నాయి.ఫలితంగా ఎన్నో నియోజకవర్గాల్లో డిపాజిట్లు కోల్పో వలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇక రాజకీయ రంగం కలుషిత మైన మాట నిజం. ఆ మాటకొస్తే రాజకీయ రంగమే కాదు మారినకాలమాన పరిస్థితుల్లో అన్నిరంగాలు అలానే దిగజారిపోతు న్నాయి.కానీ రాజకీయాలు మరింత పతనావస్థకు చేరుకుంటున్నా యి. ‘పురుషులందు పుణ్యపురుషులు వేరయా’ అన్నట్లు నాయ కుల్లో అనేక రకాలు బయలుదేరారు. మేధాసంపత్తితో తమ ప్రజ్ఞాపాటవాలతో నాయకులు అయ్యేవారు కొందరు అయితే ధనబలం, కులబలంతో నాయకత్వం సంపాదించేవారు ఇంకొందరు. ఈ తర గతులేకాక ఇటీవల కొత్తరకం బయలుదేరింది.గతంలో లేదని చెప్ప లేం కానీ ఇటీవలకాలంలో ఈ వర్గమే ఎక్కువైపోతున్నది.ఏనాడూ ప్రజలతో సంబంధాలు లేనివారు,ప్రజాసేవ చేయనివారు, కేరాఫ్ అడ్రస్‌లేనివారు వెలుగులోకి రావడమేకాదు అత్యంత ప్రచారం పొందుతున్నారు.నాయకులుగా చెలామణి అవుతున్నారు. ఇందుకు వీరిని తప్పు పట్టలేం. వారు ఎవరో, వారిస్థాయి ఏమిటో తెలియకుండా, తెలుసుకునే ప్రయత్నం చేయకుండా ఏదో నాయకుడికి చెంచాగా ఉండడమో తప్పమరో అర్హతలేనివారు ఏదో పదవి కట్టబెట్టిపంపే పార్టీ అనాలోచిత చర్యలను తప్పుపట్టాలి. అర్హత, యోగ్యతలతో నిమిత్తం లేకుండా తమ తోకలుగా, భజనపరులుగా ఉన్నవారినే ఆ పదవుల్లోకి ఎక్కించిన నాయకులను నిందించాలి. రోజురోజుకు ఈ సంస్కృతి పెరగడం ఆందోళన కలిగిస్తున్నది. మిగిలిన పార్టీల్లో అంతోఇంతో ఉన్నా కాంగ్రెస్ పార్టీకి సంబంధించి నంతవరకు మిగిలిన పార్టీలకంటే ఎక్కువగా ఉంది. తళుకుబెళుకు, నకిలీకార్యకర్తలు ఎక్కువైపోతున్నారు. కాంగ్రెస్‌పట్ల విశ్వాసం,విధేయత, చిత్తశుద్ధి కలిగిన కార్యకర్తలు తగ్గిపోతున్నారు. ప్రజాసేవ కంటే రాష్ట్ర నాయకులనో, ఢిల్లీలోని పెద్దల సేవలోతరిస్తే ఫలితం ఉంటుందనే భావన పెరిగిపోతున్నది.దీంతో ఎంత క్రమశిక్షణరహితంగా వ్యవహరించినా, ఎంత బీభత్సం సృష్టించినా తమను ఎవరు ఏమీ చేయలేరనే విశ్వాసం స్థిరపడిపోతున్నది. ఇలాంటివారి తోటే సమస్యలు ఉద్భవిస్తున్నాయి.పార్టీప్రతిష్ఠ మంటగలుస్తున్నది. ఫలితంగా కార్యకర్తలు నిర్వీర్యంకావడంతో పార్టీబలహీనమైపోతున్నది. అసలు కాంగ్రెస్ పార్టీకి తెలుగు రాష్ట్రాల్లో ఈ పరిస్థితి దాపురించడానికి ఢిల్లీపెద్దలపాత్ర ప్రధానమైందని చెప్పొచ్చు. పై స్థాయి నాయకుల ప్రవర్తన చూసి జిల్లా,మండల నాయకులుకూడా అదే ధోరణిలో వ్యవహరిస్తున్నారు. పార్టీ బలహీనమవుతున్నా పట్టించుకోవడం లేదు.అందరు చేసినట్లే మేమూ చేస్తాం. అందరికి ఎలా జరిగితే మాకు అలాగే జరుగుతుంది. ‘ఏడ్చేదానికి మొగుడు వస్తేనాకు మొగుడు వస్తాడన్నట్లు’గా వ్యవహరిస్తున్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పెద్దలు వాస్తవాలు గ్రహించాలి. వారందరిని హృదయాలను పరిశుభ్రం చేసుకొని త్రికరణశుద్ధిగా ఏకం కావాలని కోరుకోవడం లేదు.మనసులో ఎలా ఉన్నా బహిరంగంగానైనా తామంతాఒక్కటే అన్నట్లుగా వ్యవహరించాలి. ప్రజలకు కావల సింది కంటికి కనపడని అంతరంగిక భావాలు కాదు. కంటి ముందు కనపడే దృశ్యం.ఇప్పటికైనా రాష్ట్రకాంగ్రెస్ నేతలు అధిష్ఠానవర్గం మనసుపెట్టి ఆలోచించాలి. ఇలాగే ముఠాలు, గ్రూపులు, వర్గాలతో పార్టీ సమావేశాల్లో గొడవలు,వాదులాటలు చేస్తూ, చేయిస్తూ పెద్దపార్టీ అంటూ గొప్పలు చెప్పుకొంటూ ఇదే సంస్కృతిని కొనసాగిస్తూ పార్టీ ప్రతిష్టను మంటగలుపుతుంటే నవ్వులపాలుకాక తప్పదు. ●

# జడలు విప్పుతున్న కరోనా విశ్వరూపం



పూసాల సత్యనారాయణ

చేసుకున్నోనికి చేసుకున్నంత అన్న చందంగా ఉంది చైనా వైఖరి. కరోనా పుట్టినచోటనే ఆస్పత్రిలో గుట్టలుగా శవాలుపడి ఉండడం పరీక్షల కొరకు కిలోమీటర్ల కొద్ది లైన్లు కట్టడం మరణం అంచున ఉన్నామని సంకేతాలు ఇస్తుంది.రోజుకు దాదాపు నలభైవేల మందికి కరోనా సోకుతున్నట్లు సోషల్ మీడియా కోడై కూస్తుంది. ఆందోళన కలిగిస్తున్న బాధాకరమైన విషయం. చలికాలంలో మూడువేవ్‌లు దేశాన్ని అతలాకుతలం చేస్తాయంటూ నిపుణులు చెబుతున్నారు.జనం పిట్టల్లాగా రాలిపోతున్నా చైనాప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుఉండడం. లెక్కలు గోప్యంగా ఉంచడం వలన నిజందాగక మానదు. చైనా గడ్డు రోజులు ఎదుర్కోబోతుందని జనాభాలో 60 శాతానికి పైగా కరోనాబారిన పడతారని లక్షల మరణాలు సంభవిస్తాయని అంతర్జాతీయ వ్యాధి నిపుణుడు ఎరిక్ ఫీగల్ నివేదికలు వెల్లడిస్తున్నాయి. 50ఏళ్ల కాలంలో చైనా ఆర్థికపరిస్థితి ఈ ఏడాదే అధ్వాన్నంగా మారిందని అన్ని రంగాలలో ఉత్పత్తిదారుణంగా పడిపోయిందని నివేదికలు చెబుతున్నాయి.దీని కంతటికికారణం కరోనావిసిరిన పంజాకు బలికావడమే. భారత్ విషయానికి వస్తేకరోనా పెద్దగా లేదనేచెప్పాలి.కరోనా కేసుల సంఖ్య దేశవ్యాప్తంగా నిత్యం వందలోపే ఉండడం శుభపరిణామం. ఒక విధంగాచెప్పాలంటే భారత ప్రభుత్వంతీసుకున్న ముందుజాగ్రత్త చర్యలు ప్రజలకు రక్షణ కవచాలుగా మారినాయి అనడంలో అతిశయోక్తిలేదు. అభినందనీయంకూడా. ఇప్పుడు చైనాలో మొదటి దశలో వచ్చిన కేసుల తరహాలోనే భారీగా వెలుగులోకి వస్తున్నాయి.ఇది భారత్‌కు పరోక్షంగా హెచ్చరికలుజారీ చేసినట్లే మరి! చైనా దుందుడుకు చర్యలు మానవాళికి ముప్పు కలిగించినందులకు ఇప్పుడు మూల్యం చెల్లించుకొంటుంది. పలుదేశాల్లో కరోనా నాలుగవదశ విజృం భిస్తున్నవేళ అందరు అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది. మూఢనమ్మకాలకు



పుట్టినిల్లు అయిన భారత్ విషయానికి వస్తే ఇక్కడ లెక్కకు మించిన దేవుళ్లు ఉన్నారు.వేడుకల పేరిట సమూహాలలోసందడి చేసి కరోనాను రెచ్చగొ డుతున్నారు. ఈ తీరు మారకపోతే పెద్దఎత్తున మూల్యం చెల్లిం చుకోకతప్పదు. రక్షించే నాథుడే లేడు. తీర్థయాత్రలు, పెళ్ళిళ్లు, పేరంటాలు, పబ్‌లు, రెస్టారెంట్లు అగ్నికిఆజ్యం పోసినట్లు అవుతుంది.ఈ గడ్డు రోజులలో హంగామాలు అంత అవసరమా! మన రక్షణ మన చేతుల్లోనే ఉందని తెలియదా!మనం చేసుకున్న కర్మలకు వినిపించుకోని కనిపించని భగవంతుడు బాధ్యుడు ఎలాఅవుతాడు. తప్పుడు చేసుకుంటూపోతే ఆయన మాత్రం ఎలా రక్షించుతాడు. వైజ్ఞానిక స్పృహ లేని చదువు కున్న మేధావులా! స్మార్ట్‌ఫోన్ వచ్చి గ్రహాలపై నివాసాలు ఏర్పరచుకునే రోజులలో మూఢత్వం కలిగి ఉండడం తార్కి దృష్టిలేక పోవడం దురదృష్టకరం. బూజుపట్టిన సనాతన సంస్కృతి సంప్రదాయాలు పట్టుకొని వేళాడడం చూస్తుంటే చదువుకున్న వాళ్లలో శాస్త్రీయదృక్పథం వైజ్ఞానిక స్పృహ వికసించకపోవడం గుడ్డి నమ్మకమే కారణం. మనుషులు చేసిన దేవుళ్ల పేరిట కోట్లుగుమ్మరించి ప్రభుత్వ ఖజానా గండి కొడుతున్నారు. మరో దిక్కు ఆకలితో అలమటించి అసువులు బాసేవారిసంఖ్య ప్రపంచ దేశాలతోపోలిస్తే మనదేశంలో రోజురోజుకు గణనీయంగా పెరుగుతుంది. దేశం ఎటువైపు ప్రయాణం చేస్తుందో తెలుస్తుంది. ఎక్కడ ఉంది అభివృద్ధి? ఎక్కడ ఉన్నావే కంబళి అంటే వేసిన చోటనే ఉన్నాను గొంగళి అన్నదట. ముంచుకొస్తున్న ముప్పును గమనించాలి. గుజరాత్‌లో రెండు, ఒడిశాలో రెండు బిఎఫ్7వేరియంట్లు గుర్తించారు. చైనా, అమెరికా, బ్రెజిల్,జపాన్ దేశాల్లో పెరుగుతున్న కరోనా కేసులు భారత్‌ను కలవరపెడుతున్నాయి. అగ్రరాజ్యాలలో కూడా విజృంభించింది. ఇంతకు ముందు కూడా జాగ్రత్తలు పాటించకపోవడం వలన భారీగా కేసులు పెరిగి ప్రాణాలు కోల్పోయారు. కరోనా వ్యాప్తికి అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో మాస్కులు శానిటైజర్లు తప్పనిసరిగా వాడాలి. భౌతిక దూరం పాటించాలి. విదేశాలకు విమాన సర్వీస్‌లు నిలుపువేయాలి. జోడో పాదయాత్రలు రాజకీయ సభలు, సమావేశాలు వాయిదా వేసి అవసరం అనిపిస్తే తప్పనిసరిగా లాక్‌డౌన్‌విధించాలి. ప్రజల ప్రాణాల కన్నా రాజకీయ పదవులు డబ్బులు మిన్నకాదని పాలకులు విజ్ఞతతో గ్రహించాలి. ●

# నేరస్తులకు స్వాగత సత్కారాలా?



తడకమళ్ల మురళీధర్

హత్య, అత్యాచారం, కుట్ర లాంటి నేరాల కింద యావజ్జీవ శిక్షపడి ప్రభుత్వాల దయతో ముందస్తుగా జైలు నుండి విడుదలైన దోషులకు, బెయిల్‌పై విడుదలైన విచారణ ఖైదీలకు పూలదండలు, బొకేలు, స్వీట్లు, ఊరేగింపులతో, డప్పులతో, జయజయధ్వానాలతో, పాదాభివందనాలతో అభిమానులు, రాజకీయ నాయకులు ఘనస్వాగతం పలికే చెడు సంస్కృతి దేశమంతటాపాకింది. జైలు నుండి విడుదలైన మరుక్షణం నుండి రెచ్చగొట్టే ప్రసంగాలు, ప్రత్యర్థి రాజకీయ నాయకులను ఉద్రేకపరిచే బూతు వ్యాఖ్యానాలు, తిట్ల దండకాలు షరామామూలే. ఇటువంటి సంఘటనలను ప్రోత్సహించరాదనే కాబోలు ఇటీవల ఒక నాయకునికి బెయిల్ మంజూరు చేస్తూ ఊరేగింపులు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దని ఒక ఉన్నత న్యాయస్థానం షరతు విధించింది. గోద్రా అల్లర్లలో హత్య, సామూహిక అత్యాచారం, కుట్ర లాంటి ఘోరమైన నేరాలు చేసినట్లు రుజువై సెషన్స్ న్యాయస్థానం, ఉన్నత న్యాయస్థానాలచే యావజ్జీవ శిక్ష విధింపబడి 14 సంవత్సరాలు పైబడి జైలు జీవితం గడిపి నిబంధనల ప్రకారం ముందస్తుగా విడుదలైన 11మంది దోషులకు కూడా డప్పుల దరువులు, పూలదండలు, పాదాభివందనాలతో ఘన స్వాగతం లభించిందంటే మనం దీన్నిఏ విధంగా తీసుకోవాలి.సమాజవాది పార్టీకి చెందిన ఆజాంఖాన్ చీటింగ్ కేసులో 27 నెలల జైలు జీవితం గడిపి బెయిల్ మీద విడుదలైతే పార్టీ కార్యకర్తలు బ్యానర్లు, ఫ్లెక్సీలు కట్టి బ్రహ్మాండంగా స్వాగతం చెప్పారు.అతనిపై భూకబ్జా కేసులతోసహ దాదాపు 88క్రిమినల్ కేసులు పెండింగులో ఉన్నట్లు వార్త. ఆర్‌జెడి నాయకుడు మహమ్మద్ షాబుద్దీన్ హత్యానేరంపై 11 సంవత్సరాల జైలు జీవితం గడిపిన అనంతరం బెయిల్‌పై విడుదల కాగా రాజకీయ పార్టీలు దాదాపు 300 వాహనాలతో జైలు నుండి ఊరేగింపుగా తీసుకువెళ్లాయి. అతనిపై హత్యా, కిడ్నాప్ లాంటి 39క్రిమినల్ కేసులు పెండింగులో ఉన్నాయని సమాచారం. శ్రీకాంత్ త్యాగి అనే రాజకీయ నాయకుడు గ్యాంగ్‌స్టర్ నేరాలపై జైలు జీవితం గడిపి బెయిల్‌పై విడుదలకాగా అతని అనుచరులు పూలదండలు,బొకేలు, స్వీట్లతో ‘శ్రీకాంత్ భయ్యా జిందాబాద్’ అని నినాదాలు చేస్తూ అట్టహాసం చేశారు. అప్పటి పార్లమెంటు సభ్యుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్విడ్ ప్రోకో కేసులు, అక్రమ ఆస్తులకేసుల్లో 16 నెలలపాటు జైలులో విచారణ ఖైదీగా గడిపి బెయిల్‌పై విడుదలైతే,వందల కొద్దీ కాన్వాయ్‌లతో, బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో అభిమానులకు, పార్టీ కార్యకర్తలకు అభివాదం చేస్తుండగా జైలు నుండి ఇంటి దాకా తోడుకొని వెళ్లారు. తర్వాత కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడ్డారు. అప్పటి తెలుగుదేశం పార్టీ నాయకుడు రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థికి ఓటు వేయడానికి ఒక ఎమ్మెల్సీకి లంచం ఇస్తూ అవినీతి నిరోధక శాఖ వారికి రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన కేసులో విచారణ ఖైదీగా నెలపైగా జైలులో ఉండి బెయిల్‌పై విడుదలైతే, వేలమంది అనుచరులు, పార్టీ కార్యకర్తలు టపాసులు పేలుస్తూ డప్పుల దరువులతో, పూలదండలతో ఊరేగింపుగా, కార్యకర్తల జైజై నినాదాలతో జైలునుండి తెలుగుదేశం పార్టీ ఆఫీసు దాకా తీసుకువెళ్లారు. మహిళాకార్యకర్తలు దిష్టితీయడం, హారతులు ఇవ్వడం మామూలే. తర్వాత కాలంలో రేవంత్‌రెడ్డిపార్టీ మారి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడయ్యారు. జార్ఖండ్ రాష్ట్రంలో ఒక హత్య కేసులో యావజ్జీవ శిక్ష విధింపబడి, ఉన్నత న్యాయస్థానం బెయిల్ మంజూరు చేయగా జైలు నుండి విడుదలైన 8మంది దోషులను ప్రస్తుతం కేంద్రంలో పదవిలోనున్న మంత్రివర్యులు తన నివాసంలోదండలు వేసి సత్కరించినట్టు వార్తలు చదవడమేకాకుండా ఆ ఫొటోలు మీడియాలో హల్‌చల్ చేశాయి. ప్రత్యర్థి పార్టీలు విమర్శలు ఎక్కుపెట్టాయి.దేవుడి ప్రత్యక్ష రూపంగా కొలువబడే హర్యానాకు చెందిన డేరా బాబా గుర్మీత్ రామ్‌రహీం సింగ్ రాజకీయ నాయకులను మించి బాగా పలుకుబడి ఉన్నవాడు. చాలా పెద్ద ఆశ్రమాన్ని నడిపిస్తూ లక్షల మందిని తన భక్తులుగా చేర్చుకున్నాడు.రెండు అత్యాచార కేసుల్లో, రెండు హత్య కేసుల్లో, ఇంకా ఇతర కేసుల్లో 20 సంవత్సరాలు కారాగారశిక్ష, జీవిత ఖైదు విధింపబడి కటకటాలు లెక్కిస్తున్న దేరాబాబా ఆరోగ్యకారణాలు చూపిస్తూ మూడు, నాలుగు పర్యాయాలు 20 రోజులు, 30 రోజులు, 40 రోజులు పెరోల్ మీద జైలు నుండి విడుదలైన ప్రతిసారి జైలు బయట అతడికి గ్రాండ్‌గా స్వాగతం లభిస్తుంది. విచిత్ర మేమంటే ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలకు ముందు అతడు పెరోల్‌పై విడుదల అవుతున్నాడంటే ఇందులో ఏదో మతలబు ఉండవచ్చు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావులకు కూడా ఇటువంటి స్వాగత సంబురాలు జరిగి ఉండవు. ప్రత్యక్షం గా మనకళ్లతో చూస్తున్నహత్య, అత్యాచార, రాజకీయనాయకులు, దేవుడి పేరిట క్రిమినల్‌చర్యలకు పాల్పడిశిక్షలు అనుభవించే వారికి ఇటువంటి స్వాగతాలు అవసరమా ప్రజలు ఆలోచించాలి. ●

(రచయిత: జిల్లా జడ్జి రిటైర్డ్)

# నేపాల్ జైలు నుంచి కిల్లర్ చార్లెస్ శోభరాజ్ విడుదల

**ఖాట్మండు, డిసెంబరు 23:** కరుడుగట్టిన నేరస్థుడు, బికిని సీరియల్ కిల్లర్‌గా పేరుగాంచిన చార్లెస్ శోభరాజ్ (78) నేపాల్‌లోని ఖాట్మండు జైలు నుంచి శుక్రవారం విడుదలయ్యాడు. అమెరికన్ టూరిస్టు కోనీ జో బ్రాంజిచ్, అతడి కెనడా ఫ్రెండ్ లారెంట్ కారియర్‌లను హత్య చేసిన కేసులో చార్లెస్ శోభరాజ్‌కు నేపాల్ కోర్టు జీవితఖైదు విధించగా, క్షీణించిన ఆరోగ్యం, మెరుగైన ప్రవర్తన కారణంగా అతడిని విడుదల చేయాలంటూ నేపాల్ సుప్రీంకోర్టు ఇటీవల ఆదేశాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో చార్లెస్ శోభరాజ్‌కు శుక్ర వారంతో జైలు జీవితం నుంచి విముర్తి కలిగింది. అతడిని నేపాల్ అధికారులు ఫ్రాన్స్‌కు పంపించిఎ ేయను న్నారు. ఛార్లెస్ శోభరాజ్ తండ్రి భారతీయుడు కాగా, తల్లి వియత్నాం మహిళ. అయితే భర్త నుంచి విడిపోయిన చార్లెస్ శోభరాజ్ తల్లి తర్వాత కాలంలో ఓ ఫ్రెంచ్ సైనికుడిని పెళ్లి చేసుకుంది. దాంతో చార్లెస్ శోభరాజ్‌కు ఫ్రాన్స్ పౌరసత్వం లభించింది. 1970వ దశకంలో వరుస హత్యలతో చార్లెస్ శోభరాజ్ పేరు మార్మోగిపోయింది. ముఖ్యంగా పాశ్చాత్యదేశాల నుంచి వచ్చే టూరిస్టులను లక్ష్యంగా చేసుకుని, వారికి డ్రగ్స్ ఇచ్చి మత్తులో ముంచేయడం, అందినంత దోచుకోవడం, ఆపై వారిని తగలబెట్టడం చేసేవాడు. మొత్తంమీద20 వరకు హత్యలు చేశాడు. థాయ్‌లాండ్‌లోని పట్టాయా బీచ్‌లో ఆరుగురు మహిళలను ఇలాగే హతమార్చాడు. వారందరూ బికినీలు ధరించిన స్థితిలో విగతజీవులుగా పడిఉన్నారు. అప్పటినుంచి చార్లెస్ శోభరాజ్‌కు బికినీ కిల్లర్ అనే పేరు స్థిరపడిపోయింది. ఓ సారి ఢిల్లీలో ఫ్రెంచ్ విద్యార్థులకు మత్తుమందు ఇచ్చిన కేసులో తీహార్ జైలుకు వెళ్లాడు. అయితే తన పుట్టినరోజు అని చెప్పిజైలు అధికారులకు నిద్రమాత్రల పొడి కలిపిన స్వీట్లు, కేకు ముక్కలు ఇచ్చి, వారు మత్తుకు గురయ్యాక జైలు నుంచి పారిపోయాడు. ఈ ఘటన 1986లో జరిగింది. అయితే ఈ ఘటన జరిగిన 22 రోజులకే శోభరాజ్‌ను మధుకర్ జెండే అనే పోలీసు అధికారి గోవాలో పట్టుకున్నాడు. ఓ రెస్టారెంట్‌లో శోభరాజ్‌ను అదుపులోకి తీసుకోగా, ఆ రెస్టారెంట్ వారు ఆ పోలీసు అధికారి గౌరవార్థం జెండే ప్లాటర్ పేరుతో ఓ వంటకాన్ని కూడా అతిథులకు వడ్డించడం ప్రారంభించారు. ఇక మళ్లీ జైలుకు వెళ్లిన చార్లెస్ శోభరాజ్ 1997లో విడుదలయ్యాడు. ఫ్రాన్స్‌కు వెళ్లిపోయాడు. తన హత్యలకు సంబంధించిన వివరాలను మీడియాకు భారీ మొత్తానికి అమ్ముకునేవాడు. తనను ఇంటర్వ్యూ చేసినందుకు అత్యధిక మొత్తాల్లో డబ్బు వసూలు చేసేవాడు. ఆ తర్వాత 2003లో చార్లెస్ శోభరాజ్‌ను నేపాల్‌లో ఓ కాసినోలో అరెస్ట్ చేశారు. అమెరికా, కెనడా టూరిస్టులను హత్య చేశాడని నిర్ధారణ కావడంతో కోర్టు జీవితకాల ఖైదు విధించింది. ఇప్పుడీ కేసులోనే శోభరాజ్ రిలీజ్ అయ్యాడు. చార్లెస్ శోభరాజ్, వియత్నాం తల్లి, భారత్‌కు చెందిన తండ్రికి పుట్టినప్పటికీ, వారు కొద్దికాలంలోనే విడిపోవడంతో సవతి తండ్రి అయిన ఫ్రెంచి సైనికుడి పెంపకంలో పెరిగాడు. అయితే తల్లికి, ఫ్రెంచి సైనికుడికి పుట్టిన పిల్లలను బాగా చూసుకుంటూ, తనను నిర్లక్ష్యం చేస్తున్నారన్న భావన అతడిలో వయసుతో పాటే పెరిగిపెద్దదయింది. క్రమేపీ అతడిని నేర ప్రవృత్తి వైపు నడిచేలా చేసింది.



# పార్లమెంటు శీతాకాల సమావేశాలు నిరవధిక వాయిదా



## ఇండోచైనా సరిహద్దు ఉద్రిక్తతల పైనే వాడివేడి నిరసనలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** పార్లమెంటు ఉభయసభలు నిరవధిక వాయిదాపడ్డాయి. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్‌థంకర్‌లు ఇరువురు కూడా సభలను నిరవధిక వాయిదావేస్తున్నట్లుప్రకటించారు. ఈనెల ఏడవ తేదీ ప్రారంభం అయిన పార్లమెంటు శీతాకాలసమావేశాలు వాస్తవానికి 29వ తేదీవరకూ జరగాల్సి ఉంది. అయితే వారం రోజులు ముందుగానే అంటే శుక్రవారం నిరవధిక వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రాజ్యసభలో సభా కార్యక్రమాలు 102 శాతం ఉత్పాదకతతో జరిగాయని ఉపరాష్ట్రపతి కార్యాలయం ప్రకటన విడుదలచేసింది. మొత్తం 64 గంటల 50 నిమిషాలపాటు 13సార్లు సమావేశం అయిందని థంకర్ వెల్లడించారు. ప్రధాని నరేంద్రమోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, కాంగ్రెస్‌నేత మల్లిఖార్జున్‌ఖర్గేలు సభలో పాల్గొన్నారు. లోక్‌సభ పరంగా సభలో 13సార్లు సమావేశాలుజరిగాయి. మొత్తం 62 గంటల 42 నిమిషాలు ఉత్పాదకత పెరిగిందని స్పీకర్ ఓంబిర్లా వెల్లడించారు. సభాపరంగా పనితీరు 97శాతం ఉత్పాదకతతో పనిచేసినట్లు తెలిపారు. మొత్తంగా 18 గంటల 48 నిమిషాలపాటు లోక్‌సభలో అంతరాయాలు జరిగాయని ఆయన అన్నారు. కొవిడ్, వాతావరణ మార్పులపై చర్చలుజరిగాయని వాతావరణ మార్పులపై చర్చలు అసంపూర్తిగానే మిగిలినట్లు తేలింది. ఇక ఉభయసభల్లో ఎక్కువ అంతరాయాలు నెలకొన్నాయి. వాడివేడిగా నిరసనలు, నినాదాలు కూడా చోటు చేసుకున్నాయి. అరుణా చల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో నెల కొన్న సరిహద్దు ఘర్షణలపైనే చర్చలు జరపాలని ప్రధాన ప్రతిపక్షాలన్నీ పట్టు బట్టాయి. ఇక సభల్లో ఎస్‌టి ఉత్తర్వులు 1950కి సవరణలు ఆమోదం పొందాయి. వన్యమృగ సంరక్షణ సవరణబిల్లు 2021, ఇంధన సంరక్షణ సవరణబిల్లు 2022, యాంటీ మారిటైమ్ పైరసీబిల్లు 2019కి సవరణలు ఆమోదం పొందాయి. విపక్షాలనిరసనలతో ఉభయసభలు అనేకసార్లు వాయిదాలు పడ్డాయి. వాణిజ్యమంత్రి పియూష్ గోయల్ జనవిశ్వాస్ కేటా యింపుల సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. స్వల్ప నేరాలను శిక్షార్హమైనవిగా పొందుపరచడాన్ని మిన హాయించడంపై ఈ బిల్లునుప్రవేవపెట్టారు. టిఎంసి ఎంపి మహువా మోయిత్రా చేసిన పప్పు వ్యాఖ్యలు సభలో కలకలం రేపాయి. చైనా మరికొన్ని దేశాల్లో కొవిడ్‌కేసులు ఉధృతిపై కేంద్ర మంత్రి మన్సుక్ మాండవీయలోక్‌సబలో నివేదిక ఇచ్చారు. దేశంలోకూడా కొవిడ్‌ప్రమాణాలను మళ్లీ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇక బీహార్ బిజెపి ఎంపిలు పార్లమెంటులోని గాంధీ విగ్రహం వద్ద బీహార్‌లోని హూచ్ విషాదంలో మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. సుమారు 30 మంది కల్తీ మద్యంసేవించి సారన్ జిల్లాలో చని పోయారని వారికి పరిహారం చెల్లిం చాలని పట్టు బట్టారు. ఇక విద్యుత్ రంగాన్ని ప్రైవేటీ కరించ డంపై వామపక్ష పార్టీలకు సంబంధించిన ఎంపిలు గాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వ హించారు. కొవిడ్‌కేసులు ఉధృతితో ఎంపిలు, ఇతర సిబ్బంది అధికారులు మొత్తం మాస్కులు ధరించి పార్లమెంటుకు వచ్చారు. మాస్కులతో రాని వారికి సిబ్బంది మాస్కులను కూడా అందచేసారు. అలాగే దేశంలోని కొన్ని యూనివర్సిటీల్లో అధికారిక భాషగా హిందీని అమలుచేయడంపైనా ఉభయ సభల్లో నిరసనలు వ్యక్తం అయ్యాయి. సెంట్రల్ యూనివర్సిటీల్లో హిందీభాషను నిర్బం ధంగా రుద్దుతున్నారని సభ్యులు ఆరోపించారు. చివరిరోజువరకూ కూడా ఉభయ సభల్లో సభ్యులు భారత్‌చైనా సరిహద్దుల్లోని ఉద్రిక్తతలపై చర్చలు జరపాల్సిందేనని పట్టుబట్టారు. దీనితో అనేకసార్లు ఉభయసభలు కూడా వాయిదా పడ్డాయి.

# రష్యాకు ఉత్తర కొరియా ఆయుధాల సరఫరా

**న్యూయార్క్, డిసెంబరు 23:** ఉక్రెయిన్ రష్యా యుద్ధంలో ఉత్తరకొరియా కూడా పరోక్షంగా తలదూర్చింది. మాస్కోకు మద్దతుగా ఈ యుద్ధంలో పాల్గొన్న వాగ్నార్‌ప్రైవేటు సైన్యానికి ఉత్తరకొరియా ఆయుధాలను సరఫరాచేస్తోందని అమెరికా ఆరోపించింది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు చెఫ్‌గా పనిచేస్తున్న ప్రిగోజిన్ నేతృత్వంలోని వాగ్నార్ ప్రైవేటు సైన్యానికి ఉత్తరకొరియా ఆయుధసరఫరాచేస్తోంది. కొన్నాళ్లనుంచి ఉక్రెయిన్‌లో ఆపరేషన్‌నిమిత్తం వాగ్నార్‌గ్రూపు ఆయుధ సరఫరాదారులకోసం ప్రపంచ వ్యాప్తంగా గాలిస్తోందని, ఇటీవలే ఉత్తరకొరియా తొలివిడత ఆయుధాలను సరఫరాచేసిందని అమెరికా ధృవీకరించింది. వీటికి చెల్లింపులు కూడా జరిగాయని, వీటిల్లో ఆక్రమణలకు ఉపయోగించే రాకెట్లు, క్షిపణులున్నాయని వాగ్నార్‌గ్రూప్‌ప్రతినెలా సుమారు వందమిలియన్ డాలర్లు వెచ్చిస్తోందని అమెరికా ఉటంకించింది. ప్రపంచ వ్యాప్తంగా రష్యాను ఏకాకిచేయడంతో పుతినే ఆయుధ సాయంకోసం ఉత్తరకొరియాను ఆశ్రయించారని శ్వేతసౌధంప్రతినిధి జాన్‌కెర్బీ అన్నారు. ఈ విషయంపై వాగ్నార్‌గ్రూప్ అధిపతి పుతిన్ చెఫ్‌గా పేరున్న ప్రిగోజిన్ స్పందించారు. అది తప్పుడు ప్రచారమని కొట్టిపారేశారు. మరోవైపు ఉత్తరకొరియా విదేశీ వ్యవహారాలశాఖకూడా ఈప్రచారం ఆధారరహితమని వెల్లడించింది. ఉత్తరకొరియానుంచి ఎప్పుడూ ఆయుధాలు రష్యాకువెళ్లలేదని తెలిపింది. కొన్ని నెలలనుంచి అమెరికా భద్రతా నిపుణులు ఉత్తరకొరియానుంచి రష్యాకు ఆయుధాలు చేరుతున్నాయని పదేపదే ఆరోపిస్తున్నారు. ఈ ఆయుధాలను మధ్యప్రాచ్యం, ఉత్తరాఫ్రికా మీదుగా రష్యాకు చేరవేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. వాగ్నార్ పిఎంసి రష్యాప్రైవేటు సైన్యం. వాస్తవానికి ఈపేరుతో ఏకంపెనీ కూడా రిజిస్టరుకాలేదు. రష్యాసైన్యానికి చెందిన మాజీ లెఫ్టినెంట్ కల్నర్ దిమిత్రి ఉత్కిన్ ఈసంస్థను ప్రారంభించాడు. జర్మనీ నియంతకు ఇష్టమైన ఒపేరా కంపోజర్ వాగ్నార్‌పేరిట ప్రారంబించినట్లు రికార్డులున్నాయి. ఉత్కిన్‌ప్రిగోజిన్‌కు మధ్య అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయి. ప్రిగోజిన్ వ్యాపార లక్ష్యాలు, క్రెమ్లిన్ జాతీయ లక్ష్యాలమధ్య సారూప్యత ఉండటంతో వాగ్నార్ సంస్థకు ఎదురులేకుండాపోయింది. వాగ్నార్‌బృందంలో అత్యధికంగా మాజీ సైనికులే ఉంటారు. వీరికి కొన్ని సందర్భాల్లో సాధారణ రష్యాసైనికులకంటే ఎక్కువ చెల్లింపులు జరుపుతారు.






# నన్ను గాడిదలా తయారు చేశారు
## పాక్ మంత్రి భుట్టో

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ఐక్యరాజ్యసమితిలో భారత ప్రధాని నరేంద్ర మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసి పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో ఇటీవల వార్తల్లో నిలిచిన సంగతి విదితమే. ఇదే సమయంలో ఆయన విదేశీ పర్యటనలపై స్వదేశంలోనూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా వీటిపై స్పందించిన ఆయన, తనను తాను గాడిదలా అభివర్ణించుకున్నారు. సొంత ఖర్చుతోనే విదేశీ ప్రయాణాలు చేస్తున్నానని, తన విదేశాంగ శాఖ తనతో గాడిదలా పనిచేయించుకుంటోందని వ్యాఖ్యానించారు. అమెరికాలో పర్యటిస్తున్న ఆయన పాక్ జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కొంతకాలంగా పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. ఇటువంటి సమయంలో బిలావల్ భుట్టో విదేశీ పర్యటనలు చేస్తున్నారంటూ వచ్చిన విమర్శలపై ఆయన స్పందిస్తూ, సొంతంగా ప్రయాణ టిక్కెట్లు, హోటల్ బిల్లులు చెల్లించే ఏకైక విదేశాంగ మంత్రి నేనే కావచ్చు. తమ దేశం, ప్రజలపై ఎటువంటి భారాన్ని వేయడం లేదు. ఒకవేళ ఖర్చులు పెట్టినా, విదేశాంగ మంత్రిగా ఈ పర్యటన నా ప్రయోజనం కోసం కాదు. పాకిస్థాన్‌కు లబ్ధి చేకూర్చేందుకే. చాలా శ్రమిస్తున్నా. ఇతరులు మాత్రం సరదా పర్యటన కోసం విదేశాలకు వెళ్తారు. వీళ్లు మాత్రం నన్ను గాడిదలా పనిచేసేలా చేశారు అని వివరించారు. అయితే పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో అమెరికా పర్యటనలో ఉన్న సమయంలో ఆయన న్యూయార్క్‌లో అరెస్టయ్యారంటూ సామాజిక మాధ్యమాల్లో వార్తలు వచ్చాయి. పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి ముంతాజ్ జెరా బలోచ్ ఆ ప్రచారాన్ని ఖండించారు. అవన్నీ అబద్ధాలని, వాస్తవ విరుద్ధాలని స్పష్టం చేశారు. అధికారిక పర్యటనలో భాగంగానే ఆయన అమెరికాలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని చెప్పారు.

# 'చైనాలో కేసులతో మనం భయపడక్కర్లేదు'
## మార్గదర్శకాలను విడుదల చేసిన కేంద్ర ఆరోగ్యశాఖ

**చైనా, డిసెంబరు 23:** చైనాలో కరోనా ఇన్ఫెక్షన్ కేసులు భారీగా పెరిగిపోతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలనూ అప్రమత్తం చేసింది. మస్కులు విధిగా ధరించడం, శానిటైజర్లను ఉపయోగించడం, రద్దీగా ఉన్న ప్రాంతాల్లో సంచరించకపోవడం, భౌతిక దూరం ఇలాంటి చర్యలను పాటించాలంటూ కేంద్ర ఆరోగ్య శాఖ కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. కాకపోతే ఇవి ముందు జాగ్రత్త కోసం చేసినవే. చైనాలో కేసుల తీవ్రతను చూసి మనం భయపడిపోవనక్కర్లేదని నిపుణులు చెబుతున్నారు. ఇందుకు ఆధారంగా ఉన్న కీలక గణాంకాలను వారు ప్రస్తావిస్తున్నారు. ఈ నెల 21 నాటికి రోజువారీ సగటు కేసుల సంఖ్య 139గానే ఉంది. 2020 మార్చి 31 తర్వాత ఇదే అత్యంత కనిష్టస్థాయి. కరోనా మూడో విడతలో 2021 డిసెంబరు 16 నుంచి కేసులు వెలుగుచూశాయి. కానీ 10 రోజుల తర్వాత డిసెంబర్ 26 నుంచి పెరుగుదల కనిపించింది. కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి మన దగ్గర లేదు. నెల క్రితంతో చూస్తే ప్రస్తుతం వారం వారీ సగటు కొత్త కేసులు 30 శాతం తక్కువగా ఉన్నాయి. గరిష్టంగా 100 కేసులకు మించి నమోదు కావడం లేదు. కేరళలో 67, మహారాష్ట్రలో 22, కర్ణాటకలో 19 కేసులే వస్తున్నాయి. అయితే మన దగ్గర మరణాల రేటు మొదటి రెండు విడతల కంటే మూడో వేవ్‌లో తక్కువగా ఉంది. మొదట ఆల్ఫా వేరియంట్‌లో 1.25 శాతం, రెండో విడత డెల్టా వేవ్‌లో 1.07 శాతం, మూడో విడత కరోనా ఒమిక్రాన్ వేవ్‌లో మరణాల రేటు 0.36శాతం చొప్పున నమోదైంది. ప్రస్తుతం మరణాలు నమోదు కావడం లేదు. మన దగ్గర గతంతో పోలిస్తే కరోనా నిర్ధారణ పరీక్షలు పెద్దగా నిర్వహించడం లేదు. పరీక్షల కోసం ఎవరూ ముందుకు రావడం లేదు. లక్షణాలు చాలా స్వల్పంగా ఉండడంతో ప్రజలు సాధారణ ఔషధాలను తీసుకుంటున్నారు. పరీక్షల కోసం, వైద్యుల వద్దకు రావడం లేదు. కనుక ఇవన్నీ లెక్కల్లోకి రావడం లేదన్న అభిప్రాయం ఉంది. మన దగ్గర ఇప్పటికే మూడు విడతలు కరోనా వ్యాప్తి చెందడం, దాదాపు అందరూఏ ఇన్ఫెక్షన్ల బారినపడడం, ఎక్కువ మంది రెండు డోసుల టీకాలు తీసుకోవడంతో రోగ నిరోధక శక్తి బలంగా ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. కనుక మనకు మరో విడత కరోనా రిస్క్, మరణాల రేటు అంతగా ఉండకపోవచ్చన్న విశ్లేషణ వినిపిస్తోంది. రెండు డోసుల టీకా తీసుకున్న వారు బూస్టర్ డోస్ తీసుకోవాలని సూచిస్తున్నారు. దీనికి తోడు కరోనా నివారణ చర్యలను అనుసరించడం ద్వారా నిశ్చితంగా ఉండొచ్చని సూచిస్తున్నారు. చైనాలో ఇంతవరకు ఏ వేవ్‌లోనూ పెద్దగా కేసులు రాలేదు. అక్కడి ప్రభుత్వం జీరో కొవిడ్ విధానం పేరుతో ఒక్క కేసు నమోదైనా, సదరు ప్రాంతంలో పూర్తిగా లాక్‌డౌన్ అమలు చేసింది. దీంతో అక్కడి జనాభాలో ఎక్కువ మంది ఇన్ఫెక్షన్ బారినపడలేదు. చైనాలో స్థానికంగా తయారైన టీకాలను ప్రజలకు ఇచ్చారు. ఆ టీకాలు సమర్థవంతమైనవి కావని అప్పట్లోనే వార్తలు వచ్చాయి. ఈ పరిణామాలే ఇప్పుడు అక్కడ పరిస్థితి తీవ్రతకు కారణాలు.



## ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని త్వరలో ముగిస్తాం: పుతిన్ ప్రకటన

**మాస్కో, డిసెంబరు 23:** ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని వేగంగా ముగించాలనుకుంటున్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. మాస్కోలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఈ సంక్షోభాన్ని ముగించడమే మా లక్ష్యం. మేము ఇందుకోసం కష్టపడుతున్నాం. యుద్ధం ముగింపు దశకు వచ్చిందని నిర్ధారించుకోవడానికి యత్నిస్తున్నాం. దీనికి త్వరలోనే మెరుగ్గా ముగిస్తాం. ప్రతి సంక్షోభం ఏదో రకంగానో, చర్చలతోనో ముగుస్తుంది. ఈ విషయాన్ని కీవ్‌లోని మా శత్రువులు అర్థం చేసుకోవాలి. అదే వారికి మంచిదవుతుంది అని పరోక్షంగా ఉక్రెయిన్‌ను హెచ్చరించారు. ఉక్రెయిన్‌కు పేట్రియాట్ వ్యవస్థలను అమెరికా సమకూర్చడం, జెలెన్‌స్కీ పర్యటనపై పుతిన్ స్పందిస్తూ, మాతో తలపడుతున్న వారికి చెబుతున్నాను. అదో రక్షణాత్మక ఆయుధం. దానికి విరుగుడు ఉంటుంది. ఇది సంక్షోభాన్ని మొత్తానికి మరింత సాగదీస్తుంది అని పుతిన్ పేర్కొన్నారు. రష్యా ఆర్మీచీఫ్ వాలేరి గెరిస్మోవ్ మాట్లాడుతూ డొనెట్స్కకు పూర్తిగా స్వేచ్ఛ కల్పించడంపై దృష్టిపెట్టామన్నారు. ఈ ప్రాంతంలో విద్యుత్తు, రవాణా వంటి మౌలిక సదుపాయాలు ఇక్కడ దెబ్బతింటున్నాయని అన్నారు. విదేశీ పర్యటనలో భాగంగా తొలిసారి అమెరికా వెళ్లిన జెలెన్‌స్కీకి అక్కడ అపూర్వ స్వాగతం లభించింది. ఆయన అమెరికాకు వెళ్లడానికి కొన్ని గంటల ముందే దాదాపు 1.8 బిలియన్ డాలర్ల విలువైన సైనిక ఉత్పత్తులను ఉక్రెయిన్‌కు అందించేందుకు అగ్రరాజ్యం ముందుకొచ్చింది. అంతేకాకుండా క్షిపణి దాడులకు కూడా తట్టుకునేందుకు వీలుగా పేట్రియాట్ క్షిపణి రక్షణ వ్యవస్థలు అందిస్తామని స్పష్టం చేసింది. ఉక్రెయిన్‌కు అన్ని విధాలా అండగా ఉంటామని అమెరికా భరోసా ఇచ్చింది.

# జోడోయాత్రతో పార్టీకి మరింతపెరగనున్న ఓటుబ్యాంకు
## ఎఐసిసి పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసివేణుగోపాల్



**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** భారత్ జోడోయాత్ర కొనసాగింపువల్ల ప్రజలనుంచి పార్టీకి విశేషంగా ఆదరణ లభిస్తోందని, వందరోజులు పూర్తిచేసుకున్న జోడోయాత్ర హర్యానా, ఉత్తరప్రదేశ్‌లను దాటుకుని ఢిల్లీ ఆపై జమ్ముకాశ్మీర్‌కు చేరి అక్కడ ముగుస్తుందని పార్టీ కమ్యూనికేషన్ ఇన్‌ఛార్జి జైరామ్‌రమేష్ వెల్లడించిన సంగతి తెలిసిందే. తాజాగా పార్టీ అంతర్గత వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసివేణుగోపాల్‌మాట్లాడుతూ 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వోటు బ్యాంకు మరింతగాపెరుగుతుందని, భారత్‌జోడోయాత్ర ప్రభావం సార్వత్రిక ఎన్నికల్లో పార్టీకి ఎంతోమేలుచేసునందని ఆయన చెప్పారు. ఇప్పటికే అదికారపార్టీ బిజెపి దేశ ప్రజల మనోగతాన్ని పసిగట్టిందని, పార్టీ జోడోయాత్రను నిలిపివేసేందుకు అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగిస్తోందని వేణుగోపాల్ విమర్శించారు. కాగాప్రస్తుతం జోడోయాత్ర హర్యానాలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

# ఇండిగో విమానం టిక్కెట్టు రూ.2 వేలకే! - ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించిన విమానయాన సంస్థ



**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయాణాలపై తగ్గింపు ధరకే టికెట్లు అందిస్తామని ప్రకటించింది. నేటి నుంచి డిసెంబర్ 25 వరకు మూడు రోజుల పాటు ఈ సేల్ నిర్వహిస్తోంది. దేశీయ ప్రయాణానికి రూ.2,023, అంతర్జాతీయ ప్రయాణాలకు రూ.4999కే టికెట్ ధరను అందుబాటులో ఉంచుతున్నట్లు ప్రకటించింది. 2023 జనవరి 15 నుంచి ఏప్రిల్ 14 మధ్య ప్రయాణానికి ఈ టికెట్లు లభిస్తాయని ఇండిగో ఓ ప్రకటనలో తెలిపింది. టికెట్లు అందుబాటులో ఉన్నంత వరకు ఈ ఆఫర్ వర్తిస్తుందని ఇండిగో వెల్లడించింది. ఈ స్పెషల్ డిస్కౌంట్ ఇతర ఏ ఆఫర్‌తోనూ గానీ, ప్రమోషన్‌తో గానీ, స్కీమ్‌తో గానీ కలిపి వర్తించదని తెలిపింది. అలాగే, ఇండిగో గ్రూప్ బుకింగ్స్ కూడా వర్తించదని పేర్కొంది. హెచ్‌ఎస్‌బిసి కస్టమర్లు మాత్రం అదనంగా క్యాష్‌బ్యాక్ పొందవచ్చని చెప్పింది. విమానయాన రంగం మునుపటి కంటే పుంజుకుందని, దీన్ని సెలబ్రేట్ చేసుకోవడంలో భాగంగా ఈ ఆఫర్‌ను తీసుకొచ్చినట్లు ఇండిగో గ్లోబల్ సేల్స్ హెడ్ వినయ్ మల్హోత్రా తెలిపారు. కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న వేళ ఎక్కువ మంది ప్రయాణాలకు ఆసక్తి చూపుతారని, హాలిడే సీజన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఈ వింటర్ సేల్‌ను తీసుకొచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఇండిగోకు మొత్తం 290 విమానాలు ఉండగా రోజుకు 1600 విమాన సర్వీసులను నడుపుతోంది. ఇందులో 76 దేశీయ, 26 అంతర్జాతీయ గమ్యస్థానాలు ఉన్నాయి.

# కర్ణాటక కంటే పటిష్టంగా మహారాష్ట్ర తీర్మానం
## సరిహద్దు వివాదంపై మహా మంత్రి దేశాయి

**నాగ్‌పూర్, డిసెంబరు 23:** కర్ణాటకతో నెలకొన్న సరిహద్దు వివాదంపై వచ్చేవారం ఒక తీర్మానం ఆమోదించనున్నట్లు మహారాష్ట్ర మంత్రి శంభురాజ్ దేశాయి పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించిన తీర్మానం కంటే పదిరెట్లు అధికశక్తివంతంగా ఉంటుందని ఆయన అన్నారు. ఎక్సైజ్‌మంత్రిగా ఉన్న దేశాయి మాట్లాడుతూ ఈ తీర్మానాన్ని సోమవారం రాష్ట్ర అసెంబ్లీ ఆమోదిస్తుందని తెలిపారు. కర్ణాటక అసెంబ్లీ గత గురువారంరోజునే మహారాష్ట్రలో నెలకొన్న సరిహద్దు వివాదంపై ఏకగ్రీవంగాతీర్మానించింది. రాష్ట్ర భద్రత, సంక్షేమంపరంగా ఎలాంటి రాజీలేదని, ఒక్క అంగుళం భూమిని కూడా పొరుగురాష్ట్రానికి వదిలే ప్రశ్నేలేదని వివరించారు. ఈతీర్మానాన్ని కర్ణాటక అసెంబ్లీలో స్వయంగా ముఖ్యమంత్రి బొమ్మై ప్రతిపాదించారు. మూజువాణి ఓటుతో తీర్మానించారు. దీనిపై నాగ్‌పూర్‌లోని శాసనసభ కాంప్లెక్స్‌లో మంత్రి దేశాయి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక సమగ్ర తీర్మానాన్ని ఈ వివాదంపై రూపొందించిందని, ఈ తీర్మానం కర్ణాటక తీర్మానంకంటే పదిరెట్లు శక్తివంతంగా ఉంటుందని సోమవారం అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించడంజరుగుతుందన్నారు. రెండురాష్ట్రాలముఖ్యమంత్రులు హోంమంత్రి అమిత్‌షా సమక్షంలో చర్చలుజరిపినప్పటికీ కర్ణాటక ముఖ్యమంత్రి ఉల్లంఘించారని, సమావేశంలో నిర్ణయాలను కర్ణాటక సిఎం గౌరవించడంలేదని దుయ్యబట్టారు. మహారాష్ట్రసిఎం ఏక్‌నాథ్‌షిండే, డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌లు మాట్లాడుతూ ఈ వివాదం చర్చలద్వారానే పరిష్కరించుకోవాలని ఆకాక్షిస్తున్నట్లు తెలిపారు. కర్ణాటక సరిహద్దు సమన్వయకమిటీ సభ్యుడు కూడా అయిన దేశాయి ఈ తీర్మానాన్ని మహారాష్ట్రవైపునుంచి ఆమోదించి కేంద్రానికి పంపించనున్నట్లు తెలిపారు. భాషాప్రాతిపదికన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరిగిన 1957నుంచి ఈ సరిహద్దు వివాదంకొనసాగుతోంది. మహారాష్ట్ర కర్ణాటకలోని బెలగావి తమదేనని వాదిస్తోంది. పాత బాంబేప్రెసిడెన్సీ పరిధిలోకి వస్తుందని, మరాఠీ మాట్లాడే జనాభా అక్కడెక్కువని వాదిస్తోంది. సుమారు 800మందికిపైగా మరాఠీ మాట్లాడే గ్రామాలు ప్రస్తుతం కర్ణాటకలో ఉన్నాయని మహారాష్ట్ర కొత్తవాదన లేవదీసింది.





# ఢిల్లీ మేయర్ ఆప్ అభ్యర్థిగా షెల్లీ ఒబెరాయ్!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 23:** ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. తాజాగా తమ మేయర్, డిప్యూటీ మేయర్ అభ్యర్థులను ఆప్ ప్రకటించింది. మేయర్‌గా షెల్లీ ఒబెరాయ్, డిప్యూటీ మేయర్‌గా మొహమ్మద్ ఇక్బాల్ పేర్లను పేర్కొంది. కౌన్సిలర్‌గా షెల్లీ ఒబెరాయ్ తొలిసారి గెలుపొందారు. అంతకుముందు ఆమె ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. ఢిల్లీ మేయర్‌గా మహిళకు అవకాశం ఇస్తామని ఇంతకు ముందే ఆప్ ప్రక టించింది. చెప్పిన విధంగానే షెల్లీని ఆ పదవికి ఎంపిక చేసింది. ఇక డిప్యూటీ మేయర్ అభ్యర్థి ఇక్బాల్ విషయానికి వస్తే ఆప్ నేత, ఆరుసార్లు ఎమ్మెల్యే అయిన షోయబ్ ఇక్బాల్ కుమారుడు ఆయన. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆయన 17 వేలకు పైగా మెజారిటీతో గెలుపొందాడు. ఈ ఎన్నికల్లో మొత్తం 250 స్థానాలకు గాను ఆప్ 134 స్థానాలను కైవసం చేసుకోగా బిజెపి 104 స్థానాల్లో గెలుపొందింది.

# 66.06కోట్లకుపెరిగిన కరోనా కేసులు 66.81 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, డిసెంబరు 23:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతూ పోతున్నాయి. చిన్నదేశాల్లో అయితే వైరస్‌పరిస్థితి మరింత కలవరం కలిగిస్తోంది. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 66.06 కోట్లకు కరోనా కేసులుపెరిగి 66.81 లక్షలమంది చనిపోయారు. మరో 38,494 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.34కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.05 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.21 కోట్లకుపైగా కరోనా కేసులుపెరిగి వారిలో 19.76 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 23.58 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.90 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.05 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.76 లక్షలమంది చనిపోయారు. మరో 9388 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.31 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.48 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.08 లక్షలమంది చనిపోయారు. మరో 10,056 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.07 కోట్లకుపైగా బాధితులు ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.64 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 13.40 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 11.32 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా మరో 2,58,321 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,43,999 మందిపరిస్థితి విషమించింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.35 కోట్లకుపైగా కరోనా బాధితులునమోదుకాగా వారిలో 23,171 మందిచనిపోయారు. 1.32 కోట్లకుపైగా కరోనా నుంచి రవకిరీకాగా మరో 3,24,192 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

## ఒక్కరోజులో కరోనా కేసులు 157, ముగ్గురు మృతి
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,76,678

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి వైదరాబాద్,డిసెంబర్23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 157 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మృతి. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,76,678కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,42,608 మంది కోలుకోగా 3380మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,690కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో వైరస్ కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.



## తొలి ముస్లిం మహిళా ఫైటర్ పైలట్‌గా సానియా మీర్జా!

**లక్నో, డిసెంబరు 23:** గగన విహారాలు చేయడమే కాదు వైమానిక పోరాటాలకు సిద్ధమేనని వనితలు నిరూపించుకొంటున్నారు. ఈ క్రమంలోనే ఉత్తరప్రదేశ్‌కు చెందిన సానియామీర్జా తొలి ముస్లిం మహిళా ఫైటర్ పైలట్‌గా చరిత్ర సృష్టించనున్నారు. సానియాది మీర్జాపూర్‌లోని ఓ కుగ్రామం. తండ్రి టివి మెకానిక్. చిన్నతనం నుంచి ఆమెకు ఫైటర్ పైలట్ కావాలని కల. తొలి మహిళా ఫైటర్ పైలట్ అవని చతుర్వేది ఆమెకు ఆదర్శం. అప్పటికే మనదేశంలో ఎంతో మంది వనితలు యుద్ధ విమానాలతో ఆకాశంలో అవలీలగా విన్యాసాలు చేస్తున్నారు. వీటన్నింటిని చూసిన సానియా తన లక్ష్యాన్ని చేరుకునేందుకు జిల్లాలోని ఓ డిఫెన్స్ అకాడమీలో చేరారు. అక్కడ శిక్షణ తీసుకున్న తర్వాత ఎన్డీఏ పరీక్షలకు హాజరై 149వ ర్యాంక్‌తో ఉత్తీర్ణత సాధించారు. అలా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఫైటర్ పైలట్ కానున్న సానియా మీర్జా దేశంలోని తొలి ముస్లిం మహిళా ఫైటర్ పైలట్‌గా చరిత్రకెక్కనున్నారు.

# మాదకద్రవ్యాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం

## ఆరు జిల్లాలలో 457 కేసులు- 66వేల కేజీల గంజాయి దహనం

### - ఏలూరు రేంజ్ డి.ఐ.జి పాలరాజు



**కాకినాడ బ్యూరో, కిర్లంపూడి,(గండేపల్లి) డిసెంబరు 23, ప్రభాతవార్త :** మాదకద్రవ్యాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతామని ,మాదకద్రవ్యాలు వినియోగం రవాణా అరికట్టే విధంగా ముందుకు సాగుతామని ,అందుకనుగుణంగా వివిధ శాఖల అధికారులు,ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని ఏలూరు డిఐజి పాలరాజు కోరారు.కాకినాడ జిల్లా జగ్గంపేట సర్కిల్ పరిధి కిర్లంపూడి మండలం జగపతినగరం వద్ద శుక్రవారం ఏలూరు రేంజ్ పరిది అన్ని పోలీసు స్టేషన్‌లలో గత రెండేళ్ళుగా నమోదైన కేసులలో పట్టుబట్ట గంజాయిని రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు తగలబెట్టారు.ఈ క్యార్యక్రమంలో రేంజ్ పరిధిలోని ఎస్పిలు, డిఎస్పిలు ,సిఐలు,ఎస్సైలు ,పోలీసు సిబ్బంది పాల్గోని రేంజ్ పరిధిలోని 457 కేసులలో లభ్యమైన 66,540 కేజిల గంజాయి తగలబెట్టానట్టు తెలిపారు.అయితే వీటి విలువ రూ.11 కోట్ల ,63 లక్షల 52 వేలు ఉంటుందన్నారు.2020 - 21 కు సంబందించి 379 వాహనాలు పట్టుకోగా 35 వేల కేజీలు గంజాయి,2021 -22 కు సంబందించి 20 వేల కేజిల గంజాయి పట్టుకోగా 43 శాతం గంజాయి రవాణా తగ్గముఖం పట్టిందన్నారు.గతంలో కంటే 17 శాతం వాహనాలు సీజ్ కూడా తగ్గముఖం పట్టిందన్నారు.గంజాయి వ్యాపారం చేసే రాష్ట్రాలలో తమిళనాడు,కేరళ, మహారాష్ట్ర ,గుజరాత్ ,ఉత్తరప్రదేశ్,డిల్లీ రాష్ట్ర వాసులు ఎక్కువగా ఉన్నారన్నారు.ఇప్పటివరకూ గంజాయి పట్టివేతలు దొరికిన వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని, ఇప్పటి నుండి వారి ఆస్తులు కూడా జప్తు చేసే చట్టాలు అమలులో ఉన్నాయన్నారు.అంతేకాకుండా గంజాయి సాగు చేసే మండలాల్లో 23 మండలాలు మల్కాజ్‌గిరి జిల్లాలో ఉండగా మన రేజ్ పరిధిలోని మూడు మండలాల్లో ఏడు వేల ఎకరాల్లో సాగు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.సంబంధిత సాగును ధ్వంసం చేసి ట్రైబల్ రైతులకు గంజాయి పండించడం వల్ల వచ్చే ప్రమాదాలు అదే విస్తీర్ణంలో ఉధ్యానవన తదితర పంటలు సాగు చేసుకోవడానికి ప్రభుత్వం వైపు నుంచి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.దీనికి సంబంధించి గంజాయి సాగు మండలాల్లో ఎస్టీ పెద్దలు,యన్‌జిఓ సహాకారాలు తీసుకోవడం జరుగుతుందన్నారు.సాటిలైట్ చిత్రాల ద్వారా రేంజ్ పరిధిలోని ఎక్కడైనా సాగు చేస్తే వారిపై చర్యలు తీసుకోవడమే కాక విస్తీర్ణాన్ని స్వాధీనం చేసుకోవడానికి సన్నద్ధం చేస్తున్నట్లు డిఐజి తెలిపారు.వచ్చే 2023 కొత్త సంవత్సరంలో గంజాయి అలవాట్లు పడకుండా యువతను సంబందిత తల్లిదండ్రులను ,కాలేజి యాజమాన్యాలలో అవగాహన తీసుకోచ్చి గంజాయి సేవించకుండా తగ్గుముఖం చేయాడానికి ప్రయత్నాలు చేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎస్పీ రవీంధ్రనాధ్ బాబు,కోనసీమ ఎస్పీ రాహూల్ దేవ్ శర్మ , పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి ,కృష్ణా జిల్లా ఎసీ ్ర జాషువా రవి ప్రకాష్ ఆద్వర్యంలో గంజాయి దహనం చేశారు.

## భూ కబ్జాలో మునిగి తేలుతున్న అధికార పార్టీ నేతలు

### టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**మంగళగిరి, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** భూ కబ్జాల్లో మునిగి తేలుతున్న అధికార పార్టీ నేతల ఆగడాలకు అడ్డూ,అదుపూ లేకుండా పోతోందని తెదేపా రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు.శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు మూడు దోపిడీలు,ఆరు కబ్జాలు అన్నట్లు జగన్‌రెడ్డి పాలన సాగుతోందని ఆయన విమర్శించారు.ఆరోగ్యశాఖ మంత్రి ఇలాకాలో దశాబ్దాల నుంచి రైతుల సాగులో ఉన్న భూములు, దేవాదాయ శాఖ భూముల జాబితా లోనికి ఎలా చేరాయని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం రాక ముంగే రైత్వారి పట్టాలు, ఆర్ ఎస్ఆర్,ఇనాం బీ రిజిస్టర్‌ల్లో రైతుల పేర్లతోనే భూములున్న విషయం అధికారులకు తెలియదా అని అన్నారు.స్థానిక వైసీపీ నేతలు కొందరు అధికారులతో కుమ్మక్కై భూముల కబ్జాకు కుట్ర పన్నారని రైతులు చెబుతున్నారన్నారు.



దశాబ్ధాల నుంచి భూముల సాగుతో కుటుంబాలను పోషించుకుంటున్న రైతులకు న్యాయం చేయా లని అచ్చెన్నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



01 పిజెపిటి 23 : శ్రీకాళహస్తిని సందర్శించిన ఎమ్మెల్యే సామినేని ఉదయభాను-విమలాభాను

## శ్రీకాళహస్తిని సందర్శించిన ఎమ్మెల్యే సామినేని ఉదయభాను దంపతులు

**జగ్గయ్యపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త** :ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను-విమలాభాను దంపతులు శు క్రవారం తిరుమల తిరుపతి, శ్రీకాళహస్తి క్షేత్రాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ అంజూరి తారక శ్రీనివా సులు ఉదయ భాను దంపతులకు స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో స్వామివారి ఆశీర్వ చనం అందజేశారు. వీరితోపాటు బొమ్మదేవర సుబ్బారావు, బొమ్మదేవర పవన్ కూడా పాల్గొన్నారు.



చెయ్యేరునదిపై పునర్నిర్మించనున్న అన్నమయ్య ప్రాజెక్టు స్థలం

## ఎట్టకేలకు అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణానికి 635 కోట్లతో టెండర్లు - నిర్మాణం పనులకు రెండేళ్ల గడువు

**రాజంపేట అర్బన్, డిసెంబరు 23 ప్రభాతవార్త** గత యేడాది నవంబరు 19న భారీ వరదలతో కొట్టుకుపోయిన అన్నమయ్య జిల్లాలోని అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. నెల రోజుల క్రితం పరిపాలనపరమైన ఉత్తర్వులను ప్రాజెక్టుకు మంజూరు చేసింది. తాజాగా శుక్రవారం ప్రాజెక్టు పునర్నిర్మించేందుకు ప్రభుత్వం 635 కోట్ల రూపాయల వ్యయంతో టెండరు పనులకు నోటిఫికేషన్(19ఎస్‌ఇ/2022-23) జారీ చేసింది. ఈ మేరకు కడప నీటిపారుదలశాఖ ఎస్‌ఇ టెండరు ఉత్తర్వులను జారీ చేశారు.

సోమవారం నుంచి గుత్తేదారులకు టెండరు డాక్యుమెంట్‌లు అందుబాటులో ఉంటాయి. ప్రాజెక్టు పనులు 24 నెలల్లోగా పూర్తి చేయాలని షరతు విధించారు. కాగా ప్రాజెక్టు ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయిన తర్వాత 13 నెలలకు ప్రభుత్వం పనులు చేపట్టేందుకు నిర్ణయం తీసుకొంది. ప్రస్తుతం ఉన్న స్పిల్‌వేకి పక్కనే కాంక్రీట్‌డ్యామ్‌తో పాటు 11 గేట్లతో పాటు స్పిల్‌వేని ఏర్పాటు చేయనుంది. జిల్లాలో రెండో కాంక్రీట్‌డ్యామ్‌గా నిలవనుంది.

ప్రాజెక్టు పునర్నిర్మాణం కోసం నిపుణుల కమిటి సిఫారసు, సుధీర్ఘ కసరత్తు తర్వాత ఎర్త్‌డ్యామ్ నిర్మాణం ఏమాత్రం శ్రేయస్కరం కాదని భావించి కాంక్రిట్‌డ్యామ్ నిర్మాణానికే ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. చెయ్యేరునదీగర్భంలో సొరంగాలు ఏర్పడి ఉండడం, అంతేగాకుండా 50 అడుగుల వరకు ఇసుక ఉండడంతో కాంక్రీట్‌డ్యాం నిర్మాణ వ్యయం భారీగా పెరిగింది.

పలు కసరత్తులు చేసిన తర్వాత డిజైన్స్ విభాగం ప్రాజెక్టు పునర్నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అన్నీ సవ్యంగా జరిగితే ప్రాజెక్టు 2025 డిసెంబరు నాటికి పూర్తవుతుంది.

## శ్రీవారి సేవలో జస్టిస్ రామసుబ్రమణియన్



**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామిని కుటుంబ సభ్యులతో కలసి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టీస్ రామసుబ్రమణియన్ శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. ఆలయంలోనికి చేరుకున్న జస్టీస్ రామసుబ్రమణియన్ గోవిందుడిని దర్శించు కుని ఆశీస్సులం దుకున్నారు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్ బాబు, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భక్తులకు అందుబాటులో టిటిడి 6షీట్ల క్యాలెండర్



**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ప్రతిరూపాలతో ముద్రించిన టిటిడి 2023 నూతన సంవత్సర క్యాలండర్లలో 6 షీట్ల క్యాలండర్లు అద్భుతంగా తీసుకువచ్చారు. ఈ క్యాలండర్లను శుక్రవారం ఉదయం తిరుమలలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి జెఇఓ సదాభార్గవి, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి, ప్రెస్ ప్రత్యేక అధికారి రామరాజు ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. గత ఏడాది ముద్రించిన ఈ క్యాలండర్లకు డిమాండ్ ఎక్కువగా రావడంతో ముఖ్యమైన అన్ని నగరాల్లో విక్రయాలకు అందుబాటులో ఉంచాలని ఛైర్మన్ సుబ్బారెడ్డి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఈ క్యాలండర్లు తిరుమల,తిరుపతిలో భక్తులకు అందుబాటులో ఉంచారు. చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్, ఢిల్లీ నగరాల్లోని టిటిడి సమాచార కేంద్రాల్లో రెండు రోజుల్లో అందుబాటులో ఉంచనున్నారు.

## వెంకన్న ఆశీస్సులందుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అజయ్‌రస్తోగి



**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని కుటుంబసభ్యులతో కలసి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టీస్ అజయ్‌రస్తోగి దర్శించుకున్నారు. కుటుంబంతో కలసి శుక్రవారం ఉదయం శ్రీవారి ఆలయంలోనికి చేరుకున్న జస్టీస్ రస్తోగి ధ్వజస్తంభం మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని మూలవిరాట్టు శ్రీనివాసుడిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. 2023 సంవత్సరం క్యాలండర్లు, డైరీలు బహుకరించారు.

## సిసి కెమెరాలతో స్మగ్లింగ్‌కు అడ్డుకట్ట

### 2022లో ఎర్రచందనం స్మగ్లింగ్ తగ్గిందన్న టాస్క్‌ఫోర్స్ ఎస్‌పి చక్రవర్తి

**తిరుపతి,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంలో విస్తరించి ఉన్న అంతర్జాతీయ సంపద ఎర్రచందనం పరిరక్షణకు 2023లో మరింత అత్యాధునిక పరికరాలతో, సాంకేతికను ఉపయోగించుకోనున్నట్లు తిరుపతి అటవీశాఖ టాస్క్‌ఫోర్స్ ఎస్‌పి కె.చక్రవర్తి తెలిపారు. ఇందుకు అటవీశాఖ ఐశాట్ ఫోన్లు వినియోగం, అటవీప్రాంతాల్లోకి ప్రవేశించే మార్గాల్లో మరిన్ని సిసి కెమెరాలు ఏర్పాటు, అడవుల్లో స్మగ్లర్ల కదలికలపై నిఘా ఉంచేలా సాంకేతికతను అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. 2021 ఏడాది కంటే 2022లో ఎర్రచందనం స్మగ్లింగ్‌కు అడ్డుకట్ట వేయగలిగామని అన్నారు. 2023లో పూర్తిగా ఎర్రచందనం పరిరక్షణ, స్మగ్లర్లును కట్టడిచేయడానికి అత్యాధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకువచ్చి. వినియోగించుకునేలా సిద్ధమవుతున్నామని తెలిపారు. 2022 సంవత్సరంలో ఎర్రచందనం పరిరక్షణ, స్మగ్లర్ల పై నిఘా, పట్టుబడకుండా తప్పించుకుని తిరుగుతున్న స్మగ్లర్లు ను అరెస్టుచేయడం, అక్రమరవాణాను అడ్డుకుని కాపాడగలగడం తదితర అంశాలపై శుక్రవారం మధ్యాహ్నం తిరుపతిలోని అటవీశాఖ టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో ఎస్‌పి చక్రవర్తి మీడియాప్రతినిధులకు వెల్లడించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన స్మగ్లర్లు, కూలీలు శేషాచలంలోనికి జొరబడకుండా మరింత గట్టి చర్యలు చేపట్టి, ఎర్రచందనం అక్రమరవాణా నియంత్రణకు ప్రత్యేక పోలీసు బలగాలను పటిష్టం చేస్తామన్నారు. తిరుపతి,చిత్తూరు జిల్లాల సరిహద్దుల్లోని రాష్ట్రాల పోలీసు, అటవీశాఖ అంతర్‌జిల్లాల అధికారులతో తరచూ సమన్వయ సమావేశాలు జరపడం, సమన్వయంగా పనిచేయడం వంటివి ఏర్పాటుచేస్తామన్నారు. ఎర్రచందనం వృక్షాలు ఉన్న అటవీప్రాంతంలోకి ప్రవేశించే, వెలుపలకు వచ్చే చిన్న మార్గం కూడా తమ కదలికల క్రిందకు తీసుకువస్తామన్నారు. 2021లో 1,111 కూంబింగ్ ఆపరేషన్లు చేపట్టగా, 2022లో ఇప్పటికే 1,396 కూంబింగ్ చేపట్టామన్నారు.

2022లో ఇప్పటి వరకు 180 కేసులు నమోదు చేసి, 281మంది స్మగ్లర్లను అరెస్టు చేశామన్నారు. 50 వరకు వాహనాలను, 2,268 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎర్రచందనం అక్రమరవాణా, స్మగ్లర్లు గురించి అటవీశాఖ టాస్క్‌ఫోర్స్ విభాగం వాట్సాప్ 6300299459నంబర్‌కు సమాచారం అందించినా వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్‌పి చక్రవర్తి తెలిపారు.

## దేశంలోనే అత్యుత్తమ వైద్యసేవలందించేలా బాలాజీ క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం: టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి

**తిరుమల, డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యుత్తమ చికిత్సలందించేలా వసతులతో తిరుపతిలో బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ (క్యాన్సర్ ఆస్పత్రి)నిర్మిస్తున్నామని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది దసరాలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఆస్పత్రిని ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. టిటిడి ఆధ్వర్యంలో స్విమ్స్‌కు అనుబంధంగా అత్యుత్తమ సదూపాయాలు, చికిత్సలు అందించేలా నిర్మిస్తున్న క్యాన్సర్ ఆస్పత్రి ప్రగతిపై శుక్రవారం ఉదయం ప్రముఖ వైద్యులు, అధికారులతో ఛైర్మన్ సుబ్బారెడ్డి సమీక్షించారు. క్యాన్సర్‌కు అత్యుత్తమ వైద్య చికిత్సలందించేలా సదుపాయలు తీసుకురావాలని సిఎం జగన్ కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ఈ ఆస్పత్రి పేదలకు గొప్ప వైద్యసేవలందిస్తుందని ముఖ్యమంత్రి విశ్వసిస్తున్నారని తెలిపారు. క్యాన్సర్‌తో ఏ ఒక్కరూ మృతిచెందరాదనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో తిరుపతి, గూంటూరు-విజయవాడ మధ్య, విశాఖపట్నంలో క్యాన్సర్ ఆస్పత్రులు ఏర్పాటు చేయాలని సిఎం నిర్ణయించార్నారు. క్యాన్సర్ చికిత్సల ప్రముఖ వైద్యుడు డాక్టర్ నోరి దత్తాత్రేయుడును సలహాదారుగా నియమించారన్నారు.

## ఎస్వీబిసి ట్రస్ట్‌కు మహారాష్ట్ర భక్తుడు విరాళం



**తిరుమల, డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న ఎస్వీబిసి ట్రస్ట్‌కు 11,999లక్షల రూపాయలు విరాళం అందింది. శుక్రవారం సాయంత్రం మహారాష్ట్ర అమరావతి జిల్లా పరత్వాడకు చెందిన అనిల్‌కుమార్ అగర్వాల్ 11లక్షలు రూపాయలు నగదు డిడిలను వీరి ప్రతినిధి రాఘవేంద్రతోకలసి ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్‌కు అందజేశారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

### - జీవో నెంబర్ 27న సవరించి పిఆర్సీ నుంచి పునరుద్ధరించాలి

### - రాష్ట్ర సిఐ సేవా రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.మణికాంత్



**మంగళగిరి, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** ఎంపిహెచ్‌ఎ,ఎఎన్‌ఎం,ఎల్‌టి ఫార్మాసిస్ట్,స్టాఫ్ నర్సులను పర్మినెంట్ చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సర్వీసెస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మణికాంత్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. నగరంలోని ఐబిఎన్ భవన్ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పిహెచ్‌సీల్లో నిర్వహిస్తున్న ఏఎన్‌ఎంలు,ఎల్‌టి ఫార్మాసిస్టులకు బదిలీ అవకాశాన్ని కల్పించాలన్నారు.ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఎఫ్‌ఆర్‌ఎస్ అటెండెన్స్ విధానం వల్ల క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమయపాలన లేకపోవడంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని కావున ఆవిధానం నుంచి వెసులుబాటు కల్పించాలన్నారు.గ్రాస్ శాలరీతో ఉద్యోగ బాధ్యతల్లో నియమితులమై 2005, 2010లో పిఆర్సీ పొందామని, అయితేగత ప్రభుత్వం ఉద్యోగులను జీవోనెంబర్ 27ద్వారా కన్సాలిడేట్‌లోనికి మార్చారని గుర్తు చేశారు.అందుకు సంబంధించిన ఫైలు ఫైనాన్స్ మినిస్టర్ అనుమతులు పొంది ముఖ్యమంత్రికి చేరిందన్నారు.

కావున ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సహృదయంతో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న మాకు జీవో నెంబర్ 27ను సవరించి పిఆర్సీని పునరుద్దరించడంతోపాటు మ్యానిఫెస్టో లో ప్రకటించిన విధంగా అర్హత కలిగిన ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు.సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కరుణాకరరెడ్డి,రాష్ట్ర కోఆర్డినేటర్ డి.మురళీధర్,కోశాధికారి ఎస్ రమేష్,ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విలన్‌గానే కాదు.. విభిన్న పాత్రల్లో మేటి

## పౌరాణిక చిత్రాల్లోనూ రాణించిన కైకాల సత్యనారాయణ

//

**(పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి తడ**

తెలుగు తెరను ఏలిన అగ్ర కథానాయకులకు ఎన్నో బిరుదులుంటాయి. అయితే నవరస నటనా సార్వభౌమ కైకాల సత్యనారాయణకు వెండితెరపై ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన నటించిన 777 సినిమాలలో చాలావరకు టైటిల్స్ చివరిలో మరియు నవరస నటనా సార్వభౌమ సత్యనారాయణ అని వేస్తారు. ఆ తరం ప్రేక్షకులకు ఇది బాగా తెలుసు. శుక్రవారం ఉదయం వయోభారంతో మృతిచెందిన కైకాల సత్యనారాయణ నిజంగా నవరస నటనా సార్వభౌముడే. ఆయనకు నటశేఖర అనే బిరుదు కూడా ఉంది. తెలుగు సినిమాను కొన్ని దశాబ్దాల పాటు విభిన్న పాత్రలతో ఏలిన నటుడు ఆయన. కేవలం విలన్ పాత్రధారిగానే గుర్తింపు తెచ్చుకున్నారంటే పొరపాటే. అనేక చిత్రాల్లో హీరోల కన్నా మించిన నటన ప్రదర్శించారు. ముఖ్యంగా పౌరాణిక చిత్రాల్లో ఆయన పోషించిన పాత్రలు చిరస్మరణీయాలు. నేటి ప్రేక్షకులకు కేవలం యముడి పాత్రధారిగానే ఎక్కువ తెలుసు. సోషియో ఫాంటసీ చిత్రాల్లో యముడు, ఘటోత్కచుడు వంటి పౌరాణిక పాత్రలను పోషించినప్పటికీ అంతకుముందు ఎన్నో పౌరాణిక చిత్రాలు ఆయనకు మకుటాయమానంగా నిలిచాయి. మహాశివుడు పాత్ర నుంచి గరుత్మంతుని పాత్ర దాకా సత్యనారాయణ వివిధ పౌరాణిక సినిమాలలో రాణించారు. రావణాసురునిగా శ్రీరామకథ, సీతాకల్యాణం, సీతారామ వనవాసంలలో నటించిన ఆయన రావణుని కొడుకు ఇంద్రజిత్తుగా సంపూర్ణ రామాయణంలో నటించారు. భీమసేనునిగా దానవీరసూర కర్ణ, శ్రీమద్విరాటపర్వంలలో నటించిన కైకాల భీముని కుమారుడు ఘటోత్కచునిగా పాండవ వనవాసం, భీమాంజనేయ యుద్ధం, శ్రీమద్విరాట పర్వం, సోషియో ఫాంటసీ ఘటోత్కచుడులలో జీవించారు. ఇందులో శ్రీమద్విరాటపర్వంలో భీమ, ఘటోత్కచులుగా ద్విపాత్రాభినయం చేశారు. ఇక దుర్యోధనునిగా శ్రీకృష్ణావతారం, కురుక్షేత్రంలలో అనితర సాధ్యమైన నటన ప్రదర్శించిన ఆయన, దుర్యోధనుడి సోదరుడు దుశ్శాసనుడిగా నర్తనశాలలో నటించారు. ఇక కర్ణుడిగా శ్రీకృష్ణార్జున యుద్ధంలోనూ, భరతునిగా లవకుశ, శ్రీరామ పట్టాభిషేకం చిత్రాల్లోనూ నటించారు. కౌశకునిగా సతీఅనసూయలో కురూపిగా జీవించారు. గరుత్మంతునిగా వీరాంజనేయలోనూ రుక్మిణి అన్న రుక్మిగా శ్రీకృష్ణ పాండవీయంలోనూ సత్యనారాయణ నటించారు. ఇక దుష్ట పాత్రలైన నరకాసురుడు (శ్రీకృష్ణ విజయం), మూషికాసురుడు (శ్రీవినాయక విజయం), కంసుడు (బాలభారతం), సైంధవుడు (వీరాభిమన్యు)లలో నటించిన సత్యనారాయణ మోహినీ భస్మాసుర చిత్రంలో బలిచక్రవర్తిగా గుర్తుండిపోయే రీతిలో నటించారు. యమునిగా సత్యనారాయణ చేసినన్ని చిత్రాలు ఎవరూ చేయలేదు. అయితే అవన్నీ సోషియో ఫాంటసీలే కావడం విశేషం. యమగోలతో మొదలైన ఈ చిత్రాల పరంపర యముడికి మొగుడు, యమలీల, యమగోల మళ్లీ మొదలైంది, దరువు వంటి చిత్రాల దాకా కొనసాగింది.

**చారిత్రక చిత్రాల చక్రధారి:** పలు చారిత్రక పాత్రల్లోనూ కైకాల సత్యనారాయణ జీవించారు. వాటిలో ముఖ్యమైనది శ్రీకృష్ణ దేవరాయలు (కథానాయిక మొల్ల చిత్రం). గౌడ డిండిమభట్టు (శ్రీనాథ కవి సార్వభౌముడు), మహాభక్తుడు గోరా (చక్రధారి), దుబ్లీఖాన్ (శ్రీతిరుపతి వేంకటేశ్వర కల్యాణం), ఉజ్జయిని మహారాజు (సామ్రాట్ అశోక), రాక్షసామాత్యుడు (చాణక్య చంద్రగుప్త), కక్కడు (శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర) గుర్తుంచుకోదగ్గవి. వీటిలో భక్తుడు గోరాగా నిమ్న జాతీయుడైన కక్కడుగా నటించిన పాత్రలు ఎన్నటికీ మరచిపోలేనివి.



**జానపదాలలో ప్రతినాయకుడు:** కైకాల సత్యనారాయణ తన తొలి సినిమా జానపదం (సిపాయి కూతురు) కావడం విశేషం. ఆ తర్వాత కనీసం 50 జానపద చిత్రాల్లో ఆయన విభిన్న పాత్రలు పోషించారు. అందులో ఎక్కువగా విలన్ పాత్రలే కావడం విశేషం. ఎన్‌టిఆర్, కాంతారావులకు ధీటుగా పలు ప్రతినాయక పాత్రలు ధరించారు. అందులో మంచి పాత్రలు కూడా ఉన్నాయి. సేనాధిపతి పాత్రల నుంచి మహారాజు పాత్రల దాకా ఆయన ఎదిగారు. మాంత్రికుడు, సహకథానాయకుడుగానూ, జానపదాలలో వృద్ధునిగానూ జీవించారు. తెలుగు సినిమా కొత్త పోకడలు వచ్చిన తర్వాత కూడా సింహాసనం వంటి భారీ జానపద చిత్రంలో ఆచార్య అనంగదేవునిగా సత్యనారాయణ నటన ఆకట్టుకుంటుంది. సూపర్ హిట్ అయిన జానపదం భైరవద్వీపంలో కథానాయిక తండ్రిగా సత్యనారాయణ నటన మరచిపోలేం. ఇక ఆయన్ను జానపదాలలో గుర్తింపు తీసుకొచ్చిన జానపద బ్రహ్మ బి.విఠలాచార్య అనేక గుర్తింపు కలిగిన పాత్రలిచ్చారు. కనకదుర్గ పూజా మహిమ, గురువును మించిన శిష్యుడు, నవగ్రహ పూజామహిమ, జ్వాలాద్వీప రహస్యం, అగ్గిపిడుగు, చిక్కడు దొరకడు, రాజకోట రహస్యం, లక్ష్మీకటాక్షం, ఆలీబాబా 40 దొంగలు, మదనకామరాజు కథ వంటివి ఇందులో ఉన్నాయి.

**అన్న ఎన్‌టిఆర్ నుంచి ఆలీ దాకా:** ఆంధ్రప్రజలు అన్నగా పిలుచుకునే ఎన్‌టిఆర్‌తో కైకాల సత్యనారాయణకు ఎంతో అనుబంధం ఉంది. వీరిద్దరి కలయికలో ఏకంగా 100 సినిమాలు వచ్చాయంటే ఆశ్చర్యం కలగక మానదు. తన సొంత చిత్రాలలో సత్యనారాయణకు అనేక మంచి పాత్రలనిచ్చారు. ఎన్‌టిఆర్ శ్రీకృష్ణావతారం అనే సినిమా తీస్తున్నప్పుడు ఆఖరి సమయంలో దుర్యోధనుడి పాత్రధారి ఎస్‌వి రంగారావు అందుబాటులో లేకపోవడంతో అదృష్టవశాత్తు ఆ అవకాశం కైకాల సత్యనారాయణకు వచ్చింది. ఈ సినిమాలో సురరాజుకైనా తలవంచని ఈ కురురాజు అనే డైలాగ్ అప్పట్లోనే మార్మోగిపోయింది. ఎస్‌వి రంగారావుకు నిజమైన వారసుడిగా కైకాల సత్యనారాయణ గుర్తింపు తెచ్చుకున్నారు. ఎన్‌టిఆర్, కాంతారావులతో సమ ఉజ్జీగా నటించిన కైకాల.. చిత్తూరు నాగయ్య వేసిన వృద్ధ పాత్రలు, నాగభూషణం వేసిన విలన్ పాత్రలు, రాజనాల ధరించిన జానపద ప్రతినాయక పాత్రలు, గుమ్మడి, జగ్గయ్య వంటి వారు వేసిన తండ్రి, తాత పాత్రలు అన్నింటినీ ధరించి మహానటుడు అనిపించుకున్నారు. ఎన్‌టిఆర్ తరంలో అలా గుర్తింపు తెచ్చుకున్న కైకాల.. ఆలీ తరంలోనూ యమలీల, ఘటోత్కచుడు వంటి చిత్రాల్లో ఆలీతో పోటీపడి అనేక చిత్రాలు చేశారు. అంతకుముందే దేవుడు చేసిన మనుషులు, మండేగుండెలు, ముందడుగు వంటి భారీ మల్టీస్టారర్‌లలో కామెడీ పాత్రలు ధరించి మెప్పించారు. బొబ్బిలి బ్రహ్మన్న, అగ్నిపర్వతం లాంటి సినిమాల్లోనూ ఆయన చేసిన కామెడీ పలువురిని ఆకట్టుకుంది. నా పేరు భగవాన్, సంసారం

# నంద్యాల్లో ఎస్ఆర్‌బిసి ఎఇ ఇంటిలో ఎసిబి దాడులు

## రూ.2.52 కోట్లు ఆదాయానికి మించిన ఆస్తులు - మూడు చోట్ల ఏకకాలంలో దాడులు -మరికొన్ని చోట్ల ఆస్తులు గుర్తింపు -ఎసిబి డిఎస్పీ శివ నారాయణస్వామి

**నంద్యాల, డిసెంబరు 21, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నంద్యాల్లో ఎస్ఆర్‌బిసి ఎఇగా పనిచేస్తున్న మానేపాటి చంద్రడు ఇంటిపై ఎసిబి దాడులు శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం దాక నిర్వహించినట్లు ఎసిబి డిఎస్పీ శివ నారాయణస్వామి తెలిపారు. వివరాల మేరకు ఆదాయానికి మించిన అస్తులు ఉన్నాయన్న సమాచారం మేరకు ఏకకాలంలో నంద్యాల, కోవెలకుంట్ల, మరికొన్ని గ్రామాల్లో తమ్ముళ్లు, బంధువుల ఇళ్లల్లో దాడులు చేపట్టారు. దాడుల్లో అనేక అక్రమాస్తులున్నట్లు గుర్తించారు. ఈదాడుల్లో ప్రస్తుతానికి సుమారు రూ.2.52 కోట్లు ఉన్నట్లు అంచనా వేశారు. ఇంకా కొన్ని గుర్తించాల్సి ఉందని ఈ దాడులు రాత్రివరకు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఎఇ చంద్రుడుపై ఎసిబి దాడుల్లో అక్రమ అస్తుల గుట్టు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఇళ్ళతో పాటు 10 ఎకరాల పొలం, ఇంటిస్థలాలు, రూ.8 లక్షల విలువగల ప్రామిసరీ నోట్లు, బంగారు అధిక సంఖ్యలో లభించింది. బంగారును లెక్కపెట్టడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు. లెక్కలేనంత బంగారు ఉందన్న అరోపణలు వినిపిస్తున్నాయి. మాలేపాటి చంద్రడు గతంలో తెలుగుగంగ ఎఇగా పనిచేశారు. ఆ సమయం నుంచే అతనిపై అనేక అవినీతి అరోపణలు రావడంతో ఏసిబి ప్రత్యేక దృష్టి సారించింది. అదనంగా ఆదాయినికి మించిన అ క్రమాస్తులు ఉన్నాయని సమాచారంతోనే ఈ దాడులు నిర్వహించారు. బంధువుల ఇళ్ళతో పాటు స్నేహితుల ఇళ్ళలో కూడ ఈదాడులు చేపట్టారు. బ్యాంకుల్లో లాకర్లు ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం. ఆ లాకర్లను కూడ తెరిచేందుకు ఏసిబి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇంటిలోని అణువనువును అధికారులు తనిఖీలు చేపట్టారు. ఏసిబి దాడులు ఏకకాలంలో నంద్యాల, సొంత గ్రామమైన కోవెలకుంట్లతో పాటు తదితర ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. దాడుల్లో సిఐలు శ్రీనాథ్‌రెడ్డి, కృష్ణయ్య, తేజేశ్వర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చుక్కల భూముల సమస్యకు త్వరలో పరిష్కారం

## జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం- సమస్యలపై గళమెత్తిన ఎమ్మెల్యేలు కోటంరెడ్డి, ఆనం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కాకాణి

**నెల్లూరు అర్బన్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని 32,331 ఎకరాల చుక్కల భూముల సమస్యను ఒకే విడతలో పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఉత్తర్వులు జారీ చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఉదయం నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు, వెంకటగిరి, కందుకూరు, నెల్లూరు గ్రామీణ, ఉదయగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి, మానుగుంట మహీధర్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిలతో కలిసి మంత్రి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చుక్కల భూములు, వ్యవసాయము - పంట నష్టపరిహారం, నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు, విద్య, వైద్యం, ఆరోగ్యం, జలజీవన్ మిషన్, రహదారులు భవనాలు, జల వనరులు తదితర అంశాలపై మంత్రివర్యులు సంబంధిత అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా జిల్లాలో ప్రధానంగా ఉన్న చుక్కల భూముల సమస్య రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చొరవతో పరిష్కారానికి నోచుకుంటుందన్నారు. గతంలో దాదాపు జిల్లాలో అనేక నిబంధనలు ఉన్నాయని, ఒక్కో రైతు దరఖాస్తు చేసుకోవడం, వాటికి సంబంధించి పూర్తి స్థాయిలో విచారించి అధికారులు ఆదేశాలు జారీ చేసేవారన్నారు. నేడు అలాంటి పరిస్థితి లేకుండా జిల్లాలో 32,331 ఎకరాల చుక్కల భూములకు ఒకే విడతలో ప్రభుత్వం ఉత్తర్వుల ద్వారా 40వేల మంది రైతులకు లబ్ది చేకూరే విధంగా వారికి సంబంధించి 22578 సర్వే నెంబర్లలో నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి త్వరలో ఆదేశాలు వస్తున్నాయన్నారు. దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న రైతాంగానికి ఇది ఒక గొప్ప వరమన్నారు. ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల వలన నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలు అందుబాటులోకి తెచ్చి పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. అలాగే ఎక్కడ పంట నష్టం వాటిల్లిందో వాటి అంచనాలు తయారు చేయించి ఈ సీజన్ ముగిసే లోపు సంబంధిత రైతుల ఖాతాలకు నష్టపరిహారం జమ చేయడం జరుగుతుందన్నారు. రైతు భరోసా కేంద్రాలలో అవసరమైన ఎరువుల నిల్వలు కావలసినంత అందుబాటులో ఉంచామని, సొసైటీలలో కూడా బఫర్ స్టాకు ఉంచామన్నారు. ఎక్కడైనా డీలర్లు మార్కెట్‌లో ఒక్క రూపాయి అదనంగా విక్రయించినా వెంటనే ఆ దుకాణాలను సీజ్ చేయాలని అధికారులకు సూచించామన్నారు. కోవిడ్ కొత్త వేరియంట్ బిఎఫ్ 7 రాబోతున్న నేపథ్యంలో అన్ని ముందస్తు ఏర్పాట్లు సమీక్షించామన్నారు. ఎటువంటి పరిస్థితులోనైనా ఎదుర్కోవడానికి జిల్లా అధికార యంత్రాంగం అంతా సంసిద్ధంగా ఉందన్నారు. జిల్లాలో జలజీవన్ మిషన్‌కు సంబంధించి రూ.7వేల కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని, త్వరలో టెండర్లు పిలిచి వెంటనే పనులు ప్రారంభించి ప్రతి ఇంటికి కొళాయిలు ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా 8వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం మరో మూడు నాలుగు రోజుల పాటు కొనసాగుతుందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సాంకేతిక పరిజ్ఞానాన్ని చిన్న వయసులోనే పిల్లలకు అందించాలని లక్ష్యంతో ట్యాబ్‌ల పంపిణీకి శ్రీకారం చుట్టారన్నారు. రాబోయే రోజుల్లో గుణాత్మక విద్యను విద్యార్థులకు అందించాలని సత్సంకల్పంతో ప్రభుత్వం ఉందన్నారు. ఎన్నడూ లేని విధంగా జిల్లా అధికంగా విస్తరిస్తుందన్నారు. నుడా పరిధిలోకి అన్ని మండలలాలను తీసుకురావడం జరిగిందన్నారు. అన్ని పట్టణాల్లో అర్బన్ ఇల్లు మంజూరు చేశామన్నారు.
అందులో 50 శాతం నిర్మాణాలు పూర్తయ్యాయని చిన్న చిన్న ఇబ్బందులు ఉన్నాయని శాసనసభ్యులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారన్నారు. గ డప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు ఇంటింటికి తిరిగినప్పుడు వారి దృష్టికి వచ్చిన ప్రజల సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ పరిధిలో పూర్తి చేయగలిగినని వెంటనే పూర్తి చేస్తామన్నారు.

# మాతృభాషను ఆధునీకరించాలన్నదే సందేశం,

## ప్రపంచ తెలుగు రచయితల సభలో పరిమళించిన తెలుగుభాషాభిమానం

### అన్ని సంగతులే,విశేషాలే,ఆకట్టుకుంటున్న 37 కిలోల కలం

**విజయవాడ,డిసెంబర్23,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరం మరో సారి ప్రపంచవ్యాప్తంగా ఉన్న రచయిత(త్రు)లకు అతిధ్యం ఇస్తోంది. కృష్ణా జిల్లా తెలుగు రచయితల సంఘం, తానా, సిలికానంద్ర సిద్దార్ధ అకాడమీల సంయుక్త సహాకారంతో ప్రపంచ తెలుగు రచయితల సంఘం ఆధ్వర్యంలో 5వ ప్రపంచసభలు జరుగుతున్నాయి.రాజరాజనరేం ద్రుని (పిబి సిద్దార్ధ కళాశాల) ప్రాంగణంలో జరుగుతున్నాయి.ఆదికవి నన్నయ్య వేదికపై ప్రధాన కార్యక్రమాలు,తెలుగుజాతి రత్నాలు పివి నరసింహారావు,ఎన్టీ రామారావు సభా వేదికలపై భాషా అభ్యున్నతికి దోహదపడే అంశాలపై కీలక సదస్సులు,కవి సమ్మేళనాలు జరుగుతున్నాయి.సభల తొలిరోజైన శుక్రవారం నాటి కార్యక్రమాల్లో ధ్వనించిన మాటలు,పద్యాలు,వచన కవితలు ఆకట్టుకున్నాయి.విజయవాడ నగరంతో అత్యంత సన్నిహిత సంబంధాలున్న సుప్రీం కోర్టు పూర్వపు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీరమణ గాంభీర్యంగానే సభలో మాట్లాడిన ఆయన బెజవాడను అప్రకటిత రాజధానిగా తన మాటల్లో అభివర్ణించారు.ఈ మాటలు బెజవాడను రాష్ట్ర రాజధానిగా చేయాలని సుదీర్ఘకాలం నుంచి డిమాండ చేస్తున్న సామాజిక,సాహిత్యకారుల్లో ఉత్తేజాన్ని నిలిపాయి.ఇక పత్రికా ప్రచురణలకు కీలక కేంద్రం విజయవాడ నగరం గుర్తింపు పొందింది.నగరంలో జాతీయోద్యమ కాలంలో కీలకంగా వ్యవహరించింది.చరిత్రగతిని మార్చే నిర్ణయాలు ఇక్కడే జరిగాయి.ముఖ్యంగా మన జాతీయ పతాక రూపకల్పనకు ఇక్కడే బీజం పలికింది.పింగళి వెంకయ్య ఇక్కడే జాతీయ పతాకాన్ని కాంగ్రెస్ ఉద్యమ కేతనంగా అందజేసారు.కవి సామ్రాట్ విశ్వనాధ సత్యనారాయణ వేయిపడగలు,రామయణం కల్పవృక్షం ఇక్కడే ఆవిష్కృతమయ్యాయి.ఆయనకు జ్ఞానపీఠ అవార్డును తెచ్చిపెట్టాయి,కవియుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా కవితప్రతిభకు,వాగ్ధాటికి మెచ్చి చెళ్ళపిళ్ళ వెంకట కవులు ముగ్ధులై గండపెండేరం తొడిగారు.తెలుగు భాషలో వినూత్న ప్రయోగాలకు మార్గదర్శనం చేసిన ఇద్దరు కవులు మహాసభ సందర్భంగా పలువురు సాహితీవేత్తలు గుర్తు తెచ్చుకున్నారు.తొలి తరం కథాకురాలు బండారు అచ్చమాంబ,సంగీతానే స్వరాలు నేర్పిన మంగళంపల్లి బాల మురళీ కృష్ణలను సభలు యాదికి తెచ్చాయి.ఎన్ని ప్రచురణాలయాలు,ఎన్ని విలువైన పుస్తకాలు భాషా సంపదలను సొంత చేసుకుని తరించి.మురిసాయి.కృష్ణవేణి తీరమంటే తెలుగు కమ్మదనానికి చిరునామా అనే భావనను కలిగించాయి.ప్రపంచ తెలుగు మహాసభలో ఆ వాతావరణం స్పష్టంగా కన్పడింది.అయితే లెక్కకు మించిన సదస్సులు కలగాపులగంగా అన్పించాయి.తెలుగు భాషలో ఆదునీకతను అనుగుణంగా మార్పు రావాలి,ఆధునీకతను సంతరించుకోవాలనే ఆధునీకుల వాదనను ఈ మహాసభలు బలపరిచాయి.మహాసభలో భోజన ప్రియులకు పసందైన భోజనం ఒక ఎత్తయితే,కన్నులకు,మనస్సుకు విందు చేస్తూ భారీ పుస్తకం సభల ప్రాంగణంలో ఆకట్టుకుంది.అన్నింటికి మించి ఇక్కడ ప్రదర్శనకు ఉంచిన 5.5 మీటర్లు పొడవు,37కిలోల బరువున్న పెన్ను ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ పెన్నును ఆచార్య మాకునూరి శ్రీనివాస్ రూపొందించారు.సాహితీ ప్రముఖులతో ఈ కలంతో రాయిస్తామని రూపకర్త వెల్లడించారు.ఎనిమిది రకాల సంప్రదాయ నృత్యరీతులకు సంబంధించిన నమునాలను ఈ పెన్నుపై అలంకరించారు.ఇక సభలను ప్రారంభించిన వెంకయ్యనాయుడు సంభాషణా చతురుడు,ఆయన సభలో అడుగు పెడుతునే సందడి చేసారు.తాను మాట్లాడేటప్పుడు సభికులకు తనకు అడ్డుగా ఉన్న ఛాయాగ్రహకులను తప్పుకోవాలని చమత్కరిస్తూ చెప్పారు.ఒక్క ఫోటో చాలంటూ వ్యాఖ్యానించారు.సభా వేదికపై అదికవి నన్నయ్య విగ్రహం భాషాభిమానుల్లో మధురానుభూతిని నింపింది.సిలికానంద్ర వ్యవస్థాపకులు కూచిబోట్ల ఆనంద్ తమ ప్రాంతంలో అమెరికన్ల ప్రభావానికన్నా,తెలుగు భాషాభిమానమే ఎక్కువగా తెలిపారు.ఆంధ్రులే తమ ఉండే లోయలాంటి ప్రాంతంలో నివశిస్తూ మాతృభాషకు సంప్రదాయానికి నిలువుటద్దాలు మాదిరిగా నిలిచిఉంటున్నారన్నారు.తెలుగు వారికే సొంతమైన కూచిపూడి నృత్యానికి తమ సిలికానంద్రలో ఆదరణ అనంతమని ఆయన తెలిపారు.సభల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు ఫ్రాన్స్‌లో తెలుగు భాషాచార్యులు ఆచార్యడేనియల్ నెగర్స్.మున్నెడు లేని రీతిలో గజల్స్ ధ్వనించాయి.విదేశాల నుంచి వచ్చిన రాధిక మంగిపూడి,శ్రీవల్లి శ్రీకాంత్ వారి వలస ప్రాంత కట్టుబాటు ఛాయలు ఇసుమంతైన కన్పించకుండా అచ్చ తెలుగు ఆడపడుచుల ఆహార్యంలో ముచ్చటగొలిపారు.

ఇంతటి సభలో అన్ని సంగతులే,విశేషాలే! మృదు ప్రవచనంతో పద్మశ్రీ గరికపాటి తన సహజ సిద్ద ప్రతిభతో ఆకట్టుకున్నారు.చలన చిత్ర గీత రచయిత భువన చంద్ర తన ఉద్వేగభరిత ఉపన్యాసంతో ఆకట్టుకున్నారు,సభలకు దాదాపు 12 రాష్ట్రాలు,ఆరుదేశాలనుంచి హాజరైన ప్రతినిధులందరిలో భాషాభిమానం ప్రస్ఫుటంగా కన్పించింది.మొదటి రోజు సభలోని అన్ని సదస్సులు మాతృభాష ప్రాధాన్యత,భాష పరిరక్షణను గురించి ఎలుగెత్తి చాటాయి.

# మూడు సంవత్సరాలుగా బిల్లు పెండింగ్ - నిరాహార దీక్ష చేస్తున్న కాంట్రాక్టర్ ధనుంజయరెడ్డి

**రొద్దం, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** రొద్దం మండల కేంద్రంలోని మహాత్మజ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో మూడు అదనపు తరగతి గదులను, ఆరు మరుగుదొడ్లను నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసి మూడు సంవత్సరాలు గడుస్తున్నా రూ. 17.50 లక్షలు బిల్లులు చెల్లించలేదని కాంట్రాక్టర్ ధనుంజయ రెడ్డి గురువారం పాఠశాల నందు నిరాహారదీక్ష చేపట్టారు. నిరాహారదీక్ష చేస్తున్న కాంట్రాక్టర్ ధనుంజయ రెడ్డి ఆహారం మానివేయడంతో ఆరోగ్యం క్షిణించింది. తెలుసుకున్న అధికారులు గురువారం రాత్రి 11 గంటల సమయంలో పోలీసులకు సమాచారం చేరవేసారు. పోలీసులు అక్కడికి దీక్ష శిబిరానికి చేరుకుని కాంట్రాక్టర్ ధనుంజయరెడ్డిని నిరాహారదీక్ష శిబిరం నుంచి చికిత్స నిమిత్తం రొద్దం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషయంగా ఉండడంతో ధనుంజయరెడ్డిని శుక్రవారం పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సంఘటనను తెలుసుకున్న మండల, నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆసుపత్రికి వెళ్లి ధనుంజయరెడ్డిని పరామర్శించారు. అనంతరం మండల నాయకులు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించారు. విషయం తెలుసుకున్న ధనుంజయ్యరెడ్డి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

# బైజ్యూస్‌తో విద్య వ్యాపారీకరణ

## సిపిఎం మాజీ ఎంపి మధు



**తిరుపతి ప్రెస్‌క్లబ్,డిసెంబర్ 23 ప్రభాతవార్త:** "బైజ్యూస్"తో విద్యను రాష్ట్ర ప్రభుత్వం వ్యాపారీకరణగా మార్చేస్తోందని సిపిఎం మాజీ పార్లమెంట్ సభ్యుడు పెనుమల్లి మధు విమర్శించారు.శుక్రవారం స్థానిక యశోదనగర్‌లోని ఎంబి.భవన్ నందు జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు,వారి తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్నాయని, బైజ్యూస్ దోపిడీ యధేచ్ఛగా జరిగేలా సిఎం జగన్ ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో ప్రభుత్వ పాలన అస్తవ్యస్తంగా తయారయిందని,ప్రభుత్వ విధానాలే ఇందుకు నిదర్శనమన్నారు.ఎంపిటిసి,జడ్‌పిటిసి,సర్పంచులు,ఎమ్మెల్యేలు,మంత్రులు ఉత్సవ విగ్రహాలుగా ఉన్నారని,వారికి ఎలాంటి హక్కులు లేకుండా జగన్ ఆ పదవులను నిర్వీర్యం చేస్తూ,నిధులను పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు.సచివాలయాలను తీసుకొచ్చి "స్థానిక" వ్యవస్థను నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. రిలయన్స్,అమూల్,బైజ్యూస్ కంపెనీలకు ప్రభుత్వ నిధులను ధారాదత్తం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు.రాష్ట్రంలో సహకార రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి గుజరాత్‌కు చెందిన అమూల్ సంస్థకు చిత్తూరు డైరీని అప్పగించడం సరికాదన్నారు.రైతులను,కార్మికులను దగా చేసిన రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి గుమ్మనూరు జయరామ్,నీటిపారుదల శాఖా మంత్రి అంబటి రాంబాబులను తక్షణం మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలన్నారు.అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ మాండౌస్ తుఫాన్ ప్రభావంతో 226 కోట్లు నష్టం వాటిల్లిందని అధికారిక లెక్కలు చెబుతున్నాయన్నారు.అయితే క్షేత్రస్థాయిలో 500 కోట్లకు పైనే నష్టం వాటిల్లిందని తమ బృందం అంచనా వేసిందన్నారు.పంట పొలాలు ఇసుక మేటలయ్యాయని,రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు.తుఫాన్ కారణంగా నష్టపోయిన 3 వేలమంది చేనేత కార్మికులను ఆదుకోవడంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందన్నారు.ఎకరాకు 25 వేలు నష్టపరిహారం చెల్లించాలని, చేనేత కార్మికులకు 15 వేల ఆర్థిక సాయమందించి ఆదుకోవాలన్నారు.ప్రభుత్వం కార్మికులకు న్యాయం చేయకపోగా,టిటిడి అటవీ కార్మికులు గత రెండేళ్లుగా సమస్య పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్నా దానిని పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని మండిపడ్డారు.టిటిడిలో కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ కార్మికులు తాము కార్పొరేషన్‌లో చేరితే భవిష్యత్తు ఉండదని నెత్తీ నోరు కొట్టుకుంటున్నా,యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అంగేరి పుల్లయ్య,దాసరి జనార్ధన్,టి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వైఎస్సార్సీ దౌర్జన్య పాలన కొనసాగిస్తోంది : చంద్రబాబు

**విజయనగరం (బొబ్బిలి) (ప్రభాత వార్త) :** జగన్ తన అసమర్థ పాలనతో ఉత్తరాంధ్రనే కాదు... మొత్తం ఆంధ్రప్రదేశ్‌ను నాశనం చేశారని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ధ్వజమెత్తారు. శుక్రవారం రాజాం నుండి టెక్కలి వలస, కంచరం, పెరుమాళి, తెర్లాం ఎక్స్‌రోడ్డు, గంగన్నపాడు, నందిగాం, రాజేరు, పినపెంకి, కారాడా, గొల్లపల్లి మీదుగా బొబ్బిలి వరకు రోడ్డుషో నిర్వహించారు. చంద్రబాబు ర్యాలీకి జనం పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీకి పెరుగుతున్న ఆదరణను చూసి వైసీపీ ప్రభుత్వం భయపడుతోందని వ్యాఖ్యానించారు. ఈ దోపిడీ రాజ్యం మళ్లీ వస్తే మనకేమీ మిగలదని చంద్రబాబు హెచ్చరించారు. 40 ఏళ్లలో ఇంత దుర్మార్గమైన ముఖ్యమంత్రిని నేను చూడలేదని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులకు "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" అనే పేరు కరెక్ట్‌గా సరిపోతుందని, అందుకే ఈ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉత్తరాంధ్రపై జగన్‌ది సవతి తల్లి ప్రేమ అని చంద్రబాబు పేర్కొన్నారు. ఇసుక మాఫియా, భూ మాఫియాను ప్రభుత్వ పెద్దలే పోషిస్తున్నారన్నారు. విశాఖ రాజధాని పేరుతో భూములను కొల్లగొట్టేశారన్నారు. రుషికొండను బోడికొండ చేశారన్నారు. పరిపాలనా రాజధాని చేస్తామన్న విశాఖను గంజాయి రాజధానిగా మార్చారని ఆరోపించారు. దసపల్లా భూములు, ప్రేమసమాజం భూములన్నీ కొల్లగొట్టారని చంద్రబాబు మండిపడ్డారు. విశాఖలో జగన్ గ్యాంగ్ తిష్ట వేసిందన్నారు. రాష్ట్రంలో ఇసుక ఎందుకు దొరకడం లేదని చంద్రబాబు ప్రశ్నించారు. ఇసుక లేకుండా చేసి లక్షల మంది కడుపు కొట్టాడని విమర్శించారు. రాష్ట్రాన్ని సాయిరెడ్డి, సజ్జల, పెద్దిరెడ్డి, సుబ్బారెడ్డి అనే నలుగురికి అప్పగించాడని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ఓటుకు 10 వేలు ఇవ్వడానికి జగన్ సిద్ధ పడుతున్నాడన్నారు.



# ఎపి జ్యుడీషియల్ అకాడమీ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన

## హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా

**అమరావతి, డిసెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరి-తాడేపల్లి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో కాజాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎపి జ్యుడీషియల్ అకాడమీ ప్రారంభోత్సవ ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సి.ప్రవీణ్‌కుమార్, జస్టిస్ మనవేంద్రనాథ్‌రాయ్, జస్టిస్ రావు రఘునందన్‌రావు,జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు, అడ్వకేట్ జనరల్ శ్రీరామ్, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పరిశీలించారు. అకాడమీలోని ఆవరణ, క్లాస్ రూములు, ఫ్యాకల్టీ ఛాంబర్‌ను రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ప్రధానన్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా పరిశీలించారు. అకాడమీలోని పెండింగ్ పనులను మూడు రోజుల్లో పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.. ఎపి జ్యూడీషియల్ అకాడమీని భారత ప్రధాన న్యాయమూర్తి ప్రారంభిస్తారని, అందుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులక సూచించారు. ఈకార్యక్రమంలో ఎపి జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ హరహరనాధశర్మ, లా సెక్రటరీ సత్య ప్రభాకర్, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, ఎంటిఎంసి కమిషనర్ శారద, విద్యుత్, ఆర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

# రాప్తాడుకు ఒకరు కాదు.. నలుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు

## - కమీషన్లు, సెటిల్‌మెంట్లు, దందాలే వారి పని - నిప్పులు చెరిగిన పరిటాల సునీత

**అనంతపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో** ఎక్కడైనా ఒక నియోజకవర్గానికి ఒక్కరే ఎమ్మెల్యే ఉంటారు..కానీ రాప్తాడు నియోజకవర్గానికి మాత్రం నలుగురు ఎమ్మెల్యే ఉన్నారంటూ మాజీ మంత్రిపరిటాల సునీత విమర్శించారు. అనంతపురం రూరల్‌పరిధిలోని కందుకూరులో జరిగిన ఇదేంఖర్మకార్యక్రమంలో ఆమెపాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. అంతకు ముందు పరిటాల సునీతకు గ్రామస్తులు, పార్టీ నాయకులు ఘనస్వాగతం ప లికారు. భారీ ర్యాలీగా గ్రామంలోకి వెళ్లారు. ఈసందర్భంగా నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో సునీత మాట్లాడుతూ.. ఎమ్మెల్యే తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే ఇంట్లో నలుగురు సభ్యులు ఎమ్మెల్యేలుగామారిపోయి సెటిల్ మెంట్లు, దందాలు, అవినీతి కార్యక్రమాల్లో మునిగి తేలుతున్నారన్నారు. నియోజకనవర్గంలో ఇసుక, మట్టి మాఫియా తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కందుకూరు గోదాం వెళ్లిపోవడానికి నేనే కారణమంటూ దుష్ప్రచారం చేసి, ఇక్కడున్న ప్రజల్ని నమ్మించారన్నారు. కానీ ఆ రోజు ఢిల్లీస్థాయిలో కూడా దీని కోసం పోరాటంచేశామని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక గోదాంకి పూర్వ వైభవం తెస్తామన్న హామీలు ఏమాయ్యాయని నిలదీశారు. ప్రస్తుతం 450 సిబ్బందిని దశల వారీగా తొలగించే ప్రతయ్నం చేస్తున్నారని మండి పడ్డారు. ఇక్కడున్న వారిని విజయవాడ, విశాఖపట్నం పంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపుచనిపోయిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులను ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అలాగే కొందరు సిబ్బందిని తొలగించి, తమ పార్టీ వారిని ఆ స్థానంలో తీసుకుంటూన్నరని ఆరోపించారు. ఎమ్మెల్యే తీరుతో దీనిపై ఆధారపడ్డ 450 మంది కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని విమర్శించారు. ఆలమూరు లే అవుట్‌లో స్థానికంగా ఉన్న వారికి ఇళ్లు ఇవ్వడం లేదని, అనంతపురం నియోజకవర్గ ప్రజలకు ఇస్తున్నారన్నారు. అక్కడ 2 వేలు ఇండ్లు నిర్మిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రకాష్‌రెడ్డి ఈ 3 సంవత్సరాల్లో నిర్మించింది కేవలం 23 ఇండ్లు మాత్రమే. అక్కడప్రకాష్‌రెడ్డి నాసిరకం పనులుచేస్తూ కోట్లు సంపాదించుకున్నారని విమర్శించారు.



రచ్చబండ కార్యక్రమంలోమాట్లాడుతున్న పరిటాల సునీత


గతంలో కొన్ని పనులు చేయలేకపోయామని, ఈ సారి అలాంటి తప్పులు జరగని, ఇక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు తాము అధికారంలోకి వచ్చాక పరిష్కారం చూపిస్తామని మాజీ మంత్రిపరిటాల సునీత హామీ ఇచ్చారు.

# బిజెపి పంచన చేరేందుకు రకరకాల వేషాలు

## - మోడీ, అమిత్‌షా కాళ్ళు పట్టుకున్నా చంద్రబాబును దగ్గరకు రానియ్యరు: మంత్రి గుడివాడ అమర్‌నాథ్

**విశాఖపట్నం (అల్లిపురం), డిసెంబర్ 23, ప్రభాతవార్త:** చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ కో తెలంగాణకు కో ప్రతిపక్ష నాయకుడు అన్నది అర్థం కావడంలేదు, ఈ విషయంలో జనానికే కాదు, బాబుకు కూడా క్లారిటీ లేదని అందుకే రోజుకో ప్రాంతానికి వెళ్ళి అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ విమర్శించారు. స్థానిక సర్క్యూట్ హౌస్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోని ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన మూడున్నర సంవత్సరాలలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూస్తున్న జనం చంద్రబాబు నాయుడు చెప్పే మాటలను నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు అంతే కాదు టిడిపి నాయకులు కూడా చంద్రబాబు నాయకత్వాన్ని విశ్వసించడం లేదని అన్నారు. దీంతో అయోమయంలో పడ్డ చంద్రబాబునాయుడు బిజెపితో సహా పలు పార్టీలను కలుపుకోవడానికి వారిని నమ్మించేందుకు తన నటనా చతుర్యాన్ని ప్రదర్శిస్తున్నాడని అమర్నాథ్ ఎగ్దేవా చేశారు. ఇటీవల తెలంగాణలో బాబు నాయుడుని నమ్మకపోవడంతో ఉత్తరాంధ్రలోని రాజాం వచ్చి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై నోటి కొచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు కూడా చంద్రబాబు నాయుడుని పట్టించుకోకపోతే తమిళనాడు వెళ్తాడేమో అని ఆయన అన్నారు. రాజకీయ పరిజ్ఞానం ఉన్నవారు వ్యాఖ్యానిస్తున్నారని అమర్నాథ్ చెప్పారు. ఈ మతిస్థిమితంలేని నాయకుడి వెంట ఉన్న వారిని కూడా పిచ్చి వాళ్ళనే అనాలని అమర్నాథ్ అన్నారు. కోవిడ్ టీకాలను తీనే కనిపెట్టానని హుదూద్ తుఫానుతానే అడ్డుకున్నానని, చంద్రబాబు నాయుడు చెప్పడాన్ని చూస్తే ఆయన పిచ్చి పరాకాష్టకు చేరింది అని అర్ధమవుతుందని అమర్నాథ్ అన్నారు. కొద్దిరోజుల కిందట హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌కి బూజులు దులిపి, తాను తెలంగాణలోనే ఉంటున్నానని, తెలుగుదేశానికి పుట్టినిల్లు తెలంగాణయే అని చంద్రబాబునాయుడు చెప్పడాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలని అమర్నాథ్ ప్రశ్నించారు. చంద్రబాబు ఖమ్మం వెళ్లి ఇది నా గుమ్మం అంటారు. మరి కుప్పం ఏమిటని అమర్నాథ్ ప్రశ్నించారు. దీన్నిబట్టి చూస్తే ఆంధ్ర రాష్ట్ర చంద్రబాబు నాయుడుకి అవసరం లేదని అర్థం అవుతోందని అన్నారు. ఈ రాష్ట్రానికి తనకు సంబంధం లేదని చంద్రబాబునాయుడు చెప్పగలడా అని ప్రశ్నించారు. ఐదు సంవత్సరాలు కిందట వరకు చంద్రబాబు నాయుడుకు రాష్ట్రంలో ఓటు హక్కు లేదని చంద్రగిరి, కుప్పంలో కనీసం సంతిళ్లులేవని ఇప్పటికీ తెలంగాణాలోనే బసచేస్తూ అప్పుడప్పుడు ఆంధ్రకు వచ్చి వెళ్ళిపోతున్న చంద్రబాబు నాయుడు ఆయన ఆంధ్రప్రదేశ్‌కు ప్రతిపక్ష నాయకుడా తెలంగాణాకా అని ఆయన ప్రశ్నించారు.

యమధర్మరాజు అంటే తెలుగుతెరకు సత్యనారాయణ మినహా మరొకరు గుర్తురారు. యమగోల చిత్రంతో ప్రారంభమైన ఈ పాత్ర జైత్రయాత్ర యముడికి మొగుడు, యమలీల, రాధామాధవ్, దరువు చిత్రాల దాకా సాగింది. ఉమ్మడి కుటుంబం, దేవుడు చేసిన మనుషులు, శారద చిత్రాలతో ఆయన ఇమేజ్ మారింది.. సాత్వికమైన పాత్రలకు కూడ సత్యనారాయణ బెస్ట్ ఆప్షన్ అయ్యారు. తాతమనవడు, సంసారం సాగరం, రామయ్యతండ్రి, జీవితమే ఒక నాటకరంగ, దేవుడే దిగివస్తే, సిరిసిరి మువ్వ, తాయారమ్మ బంగారయ్య , పార్వతీ పరమేశ్వరులు వంటి చిత్రాల్లో కీలకపాత్రలు పోషించి విలన్ ఇమేజ్ నుంచి బయటపడి కుటుంబ ప్రేక్షకులకు అభిమాన నటుడయ్యారు. చాణక్య చంద్రగుప్తలో రాక్షస మంత్రిగా, నభూతో నభవిష్యత్ అన్నట్టు నటించిరు. నా పిలుపే ప్రభంజనం..లో సిఎం పాత్రలో విస్మయపరిచారు.. ఒకటా రెండా వందలాద చిత్రాల్లో వైవిధ్యమైన పాత్రలు పోషించి తెలుగుసినీ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు.




తెలుగు సినిమా పుట్టిన నాలుగేళ్లకు ఆయన పుట్టారు తెలుగు సినిమాతో సమాంతరంగా ఎదిగారు. 1931లో తొలి తెలుగు టాకీ సినిమా భక్తప్రహ్లాద చిత్రం విడుదలైతే.. 195 జూలై 25న కైకాల సత్యనారా యణ జన్మించారు.. నటుడిగా షష్టిపూర్తి చేసుకున్నారు. 1959లో సిపాయి కూతురుచిత్రంలో నటిం చారు. ఆయన హీరోగా సినిమాకు పరిచయం అయినా, ఆ సినిమా నిరాశపర్చటంతో విలన్‌గా మారటా నికి తటపటాయించ లేదు.. జానపద బ్రహ్మ విఠలాచార్య దర్శకత్వంలో వచ్చిన ఎన్నెన్నో జానపద చిత్రాల్లో కైకాల విలన్‌పాత్రలు పోషించారు. ఆ తర్వాత సాంఘిక చిత్రాల్లో కూడ విలన్ పాత్రల్లో నటించారు. సత్యనారాయణ నవ్వు పాపులర్ విలనీ ట్రేడ్ మార్క్‌గా ఇండస్ట్రీలో నిలిచిపోయింది..



# దివికేగిన 'నవరస నటనా సార్వభౌమ'

కైకాల సత్యనారాయణ(87) తెలుగు చిత్ర పరిశ్రమలో సీనియర్‌నటుడు.. భారత పార్లమెంట్ మాజీ సభ్యుడు.. అంతేకాదు 60 ఏళ్ల సినీ జీవితంలో 777 సినిమాల్లో నటించారు.. నటుడిగా ఆయన పౌరాణిక, సాంఘీక, చారిత్రక, జానపద పాత్రలు చేశారు. హాస్య, ప్రతినాయక, నాయక, భూమికలెన్నింటినో పోషించారు. ఆయన నటించిన వైవిధ్యమైన పాత్రలకు గుర్తుగా ఆయన 'నవరస నటనా సార్వభౌమ' అనే బిరుదు పొందారు.. తెలుగు సినీ పరిశ్రమలో ఎస్వీ రంగారావు తర్వాత అలాంటి వైవిధ్య భరితమైన పాత్రలు పోషించిన వారిలో సత్యనారాయణ ఒకరు. 1959లో సిపాయి కూతురు అనే చిత్రంతో కైకాల సినీరంగ ప్రవేశం చేశారు. ఆ తర్వాత ఎక్కువగా











పతినాయక పాత్రలు చేశారు.

**వ్యక్తిగత జీవితం :**

కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం కౌతరం గ్రామంలో కైకాల సత్యనారాయణ 1935 జూలై 25న జన్మించారు. ఆయన తండ్రి కైకాల లక్ష్మీ నారాయణ. కైకాల ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యను గుడివాడ, విజయవాడలో పూర్తి చేసి, ది గుడివాడ కళాశాల (ఎఎన్ఆర్ కళాశాల) నుంచి పట్టభద్రుడయ్యారు. 1960 ఏప్రిల్ 10న నాగేశ్వరమ్మతో వివాహం జరిగింది.. ఆయనకు ఇద్దరు కూతుళ్లు, ఇద్దరు కొడుకులు ఉన్నారు.

**నాటక రంగ ప్రవేశం:**

కాలేజీ చదువు పూర్తయ్యాక నాటకాలపై ఆసక్తి పెరిగి.. మంచినటుడిగా ఎదగాలనే ఆయన ఆలోచనగా ఉండేది.. అంతేకాదు ఇంటర్ చదువుకునే రోజుల్లోనే పలు నాటక సంస్థల తరపున రాష్ట్రం మొత్తం తిరిగి పల్లె పడుచు, బంగారు సంకెళ్లు, ప్రేమ లీలలు, ఎవరు దొంగ , కులం లేని పల్ల వంటి నాటకాల్లో ప్రతినాయకుడిగా, కథ నాయకుడిగా రంగస్థలంపై మెప్పించారు. 1955లోనే డిగ్రీ పూర్తయిన ఉద్యోగం రాకపోవటంతో అప్పటి రాజమండ్రిలో ఆయన కుటుంబానికి కలప వ్యాపారం ఉండేది.. కొన్నాళ్లు అక్కడున్నారు. స్నేహితుడి సలహా మేరకు సినిమాల్లో వేషాల కోసం మద్రాసు వెళ్లి తన ప్రయత్నాలు చేశారు. మొట్టమొదటిసారిగా ప్రసాద్ ప్రొడక్షన్స్‌లో సహాయ కళా దర్శకుడిగా తన కెరీర్‌ను స్టార్ట్‌చేశారాయన.. బిఎ సుబ్బారావు సలహా మేరకు ప్రముఖ దర్శకుడు కెవి రెడ్డిని కైకాల కలిశారు.. కాగా మేకప్‌టెస్ట్, వాయిస్ టెస్ట్ స్క్రీన్ టెస్టులన్నీ చేసి కూడ అవకాశం కల్పించలేక పోయా రాయనకు.. అలా దొంగరాముడు చిత్రంలో ఆయనకు దక్కాల్సిన పాత్ర ఎఎన్నార్‌కు దక్కింది.

**సినీరంగ ప్రస్థానం ఎలా జరిగిందంటే..**

తన గంభీరమైన కాయంతో, కంచుకంఠంతో సినిమాల్లో వేషాల కోసం ఆయన మద్రాసు వెళ్లారు. అయితే ఆయన తొలిసారిగా గుర్తించింది డిఎల్ నారాయణ.. 1959లో నారాయణ 'సిపాయి కూతరు' అనే సినిమాలో సత్యనారాయణకు ఒక పాత్ర ఇచ్చారు.. ఆ చిత్రానికి చంగయ్య దర్శకత్వం వహించారు.. ఆ సినిమా బాక్సాఫీసు వద్ద బోల్తా కొట్టింది అయినప్పటికీ కైకాల సత్యనారాయణ ప్రతిభను అందరూ గుర్తించారు..అలా గుర్తించటానికి గల కారణం ..కైకాల రూపరేఖలు ఎన్టీఆర్‌ను పోలి ఉండటమే నట..ఎన్టీఆర్‌కు ఒక మంచి నకలు దొరికి నట్టయిం దని అందరూ అను కున్నారు. ఈ విషయాన్ని అపుడే ఎన్టీఆర్ కూడ గమనించారట.. 1960 లో ఎన్టీఆర్ తన 'సహస్ర శిరచ్ఛేద అపూర్వ చింతామణి' లో కైకాలకు ఒక పాత్ర నిచ్చారు. ఈసినిమాకు ఎస్‌డి లాల్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో కైకాల ఒక యువరాజు పాత్ర చేశారు.. ఇదిలా ఉండగా, సత్యనారాయణను ఒక ప్రతినాయకుడిగా చిత్రించవచ్చు అని కనిపెట్టింది అప్పట్లో బి. విఠలాచార్య.. ఇది సత్యనారాయణ సినిమా జీవితాన్నే మార్చేసింది.. విఠలాచార్య సత్యనారాయణచేత ప్రతినాయకుడిగా 'కనకదుర్గ పూజా మహిమ'లో వేషం వేయించారు.. ఆ పాత్రలో సత్యనారాయణ సరిగ్గా ఇమడటంతో , తర్వాతి సినిమాల్లో ఆయన విలన్‌గా స్థిరపడిపోయారు. ప్రతి నాయకుడిగా పలు సహాయ పాత్రలు కూడ చేశారా యన.. అది ఆయన సంపూర్ణ నటుడిని చేసింది.. తెలుగు చిత్ర పరిశ్రమకు సత్యనారాయణ రూపంలో విలక్షణ నటుడు దొరికినట్లయింది.. 'యమగోల', 'యమలీల' చిత్రాల్లో యముడిగా చేసి ఆబాలగోపాలాన్ని అలరించారు.. కృష్ణుడు, రాముడుగా ఎన్టీఆర్ఎలానో... యముడిగా సత్యనారాయణ అలా.. ఎస్వీ రంగారావు ధరించిన పాత్రలను చాలా వరకు సత్యనారాయణ పోషించారు.. పౌరాణికాల్లో రావణుడు, దుర్యోధనుడు, యముడు , ఘటోత్కచుడు..సాంఘీకాల్లో రౌడీ, కథానాయకుడు తండ్రిగా, కథానాయిక తండ్రిగా, తాత, మొదలైన పాత్రలు చేశారు. సత్యనారాయణ రమాఫీలక్ష్మి ప్రొడక్షన్ అనే సంస్థను స్థాపించి 'ఇద్దరు దొంగలు', 'కొదమ సింహం', 'బంగారు కుటుంబం', 'ముద్దుల మొగుడు' సినిమాలు నిర్మించారు.

**నటనకు కొత్తభాష్యం చెప్పిన ధీరుడు కైకాల సత్యనారాయణ గంభీరమైన స్వరం, నవరస భరితమైన నటన ఆయన సొంతం.. చారిత్రక, సాంఘిక చలన చిత్రాల్లో తన మార్క్ శైలితో మెప్పించారు. ఏకంగా 777 సినిమాల్లో నటించి ఆబాలగోపాలాన్ని అలరించారు. సత్యనారాయణ ప్రతిభను అందరూ గుర్తించారు..అలా గుర్తించటానికి గల కారణం ..కైకాల రూపరేఖలు ఎన్టీఆర్‌ను పోలి ఉండటమే నట..ఎన్టీఆర్‌కు ఒక మంచి నకలు దొరికి నట్టయిందని అందరూ అనుకున్నారు. ఈ విషయాన్ని అపుడే ఎన్టీఆర్ కూడ గమనించారట..**

**రాజకీయ జీవితం:**

1996లో కైకాల అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రవేశించారు. మచిలీపట్నం పార్లమెంట్ నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగాపోటీచేసి 11వ లోక్‌సభ సభ్యునిగా ఎన్నికయ్యారు.

**'కైకాల' నటనలోమరపు రాని చిత్రాలు**

సిపాయి కూతురు (1959), లవకుశ (1963), పాండవ వనవాసం (1965), పరమానందయ్య శిష్యుల కథ (1966), ప్రేమనగర్( 1971), తాతా మనవడు (1973), నిప్పులాంటి మనిషి (1974)–షేర్‌ఖాన్, జీవన జ్యోతి (1975), సిరిసిరి మువ్వ(1976), సెక్రటరీ (1976), చక్రధారి (1977), దానవీర శూర కర్ణ (1977)– భీముడు, యమగోల (1977)– యముడు, శుభలేఖ (1982)– అంకెల ఆదిశేషయ్య, శ్రుతిలయలు (1987)– వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు, రుద్రవీణ (1988), నారీనారీ నడుమ మురారి (1990)– జానకి రామయ్య, సూత్రధారులు (1990) –జైలర్, గ్యాంగ్ లీడర్ (1991) –జైలర్, భైరవ ద్వీపం (1994), ముద్దుల ప్రియుడు (1994), యమలీల (1994)– ఘటో త్కచుడు, సాహస వీరుడు– సాగర కన్య (1996), సూర్య వంశం (1998), శుభాకాంక్షలు (1998), సమరసింహారెడ్డి (1999), మురారి (2001), అరుంధతి (2009), నరసింహుడు (2005) వంటివి ఉన్నాయి.


**'కైకాల'ను వరించిన గుర్తింపులు, బహుమతులు :**

ఫిల్మ్‌ఫేర్ అవార్డులు –జీవితకాల సాఫల్య పురస్కారం (2017), నంది అవార్డులు: ఉత్తమ చిత్రం బంగారు కుటుంబం (1994), రఘుపతి వెంకయ్య పురస్కారం –(2011)

**ఇతర గౌరవాలు:**

ఎన్టీఆర్ విజ్ఞాన్ ట్రస్టు పురస్కారం, అనంతపురం లో 'నటశేఖర', గుడివాడ పురపాలక సంఘం వేదికపై 'నట శేఖర', కావలి సాంస్కృతిక సంఘంచే 'కళా ప్రపూర్ణ', ప్రముఖ సాంస్కృతిక సంఘం, అనేక మంది పెద్దలు, పురజనుల సమక్షంలో 'నవరస నటనా సార్వభౌమ'. ఇప్పటి వరకు ఆయన నటించిన చిత్రాలు 777 ఉన్నాయి. వీటిలో 28 పౌరాణిక చిత్రాలు, 51 జానపద చిత్రాలు, 9 చారిత్రక చిత్రాలు ఉన్నాయి. కైకాల తన కెరీర్‌లో 200 మంది దర్శకులతో పనిచేశారు.. ఆయన చేసిన సినిమాల్లో సుమారు 223 చిత్రాలు 100రోజులు ఆడాయి.. అదేవిధంగా 59 సినిమాలు అర్ధశత దినోత్సవాలు జరుపుకు న్నాయి. 10 సినిమాలు శతదినోత్సవాలు జరుపుకున్నాయి. అంతేకాకుండా మరో 10చిత్రాలు ఒక ఏడాదిపాటు అంతకంటే ఎక్కువ రోజులు థియే టర్లలో ఆడాయి..

**వెంటాడిన అనారోగ్యం:** కొంతకాలంగా కైకాల అనారోగ్యం తో బాధపడుతూ తన 87వ ఏట హైదరాబాదలోని ఆయన స్వగృహంలో శుక్రవారం కన్నుమూశారు.



**సత్యనారాయణను ఒక ప్రతినాయకుడిగా చిత్రించవచ్చు అని కనిపెట్టింది అప్పట్లో బి. విఠలాచార్య.. ఇది సత్యనారాయణ సినిమా జీవితాన్నే మార్చేసింది..**

**తను నటించిన ప్రతి పాత్రా తన సొంత బిడ్డలాగే భావించి వాటికి ప్రాణ ప్రతిష్ఠ చేసిన కైకాల.తన జీవితాన్ని సినిమాకే అంకితం చేశారు. తెలుగు సినిమా బ్రతికున్నంతకాలం కైకాల చేసిన పాత్రలు వెండితెరపై సజీవంగా ఉంటాయనేది నగ్నసత్యమే అవుతుంది.**

కె.సురేష్‌బాబు

# హిట్ అవ్వాలని కోరుకుంటున్నా

## 'మణిశంకర్'ఆడియో లాంచ్‌లో మురళీమోహన్

శివ కంఠమనేని, సంజన గల్రాని, ప్రియా హెగ్డే, చాణక్య ప్రధానపాత్రలోనటిస్తున్న చిత్రం మణిశంకర్. డబ్బు చుట్టూ తిరిగే ఒక ఆసక్తికరమైన కథ కథనాలతో యాక్షన్ ఎలిమెంట్స్‌తో ఒక డిఫరెంట్ మూవీగా తెరకెక్కింది.. ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలను జివికె నిర్వహించారు.. లైట్ హౌస్ సినీ క్రియేషన్స్ పతాకంపై కెఎస్.శంకర్‌రావు, ఆచార్య శ్రీనివాసరావు, ఎంఫణిభూషణ్ సంయుక్తంగా నిర్మించారు.. ఇప్పటికేఈ మూవీ నుండి విడుదలైన





ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఆడియో లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ప్రముఖ నటీనటులు మురళీమోహన్, ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్, నటులు అశోక్ కుమార్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. ఈసందర్భంగా మణిశంకర్ బిగ్ ఆడియో సిడిని విఐపి ప్రైమ్ సిఇఒ సతీష్‌రెడ్డి ఆవిష్కరిం చారు.. మురళీ మోహన్ మాట్లాడుతూ, మణిశంకర్ సినిమా విజయవంతం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. శివ కంఠమనేని హీరోగా, నిర్మాతగా వస్తుండటం గర్వంగా ఉందన్నారు. ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్, హీరో శివ కంఠమనేని, డైరెక్టర్ జి.వెంకట్ కృష్ణణ్, సంజన గల్రానీ, సినిమాటోగ్రాఫర్ జే.ప్రభాకర్ రెడ్డి, సంగీత దర్శకుడు ఎంఎల్ రాజ తదితరులు ప్రసంగించారు.

# 'దీర్ఘాయుష్మాన్‌భవ' 'కైకాల'కు అంకితం

నవరస నటనాసార్వభౌమ కైకాల సత్యనారాయణ మరణం పట్ల ఆయన చివరిగా నటించిన దీర్ఘాయు ష్మాన్‌భవ చిత్రం యూనిట్ సంతాపం తెలిపింది. దాదాపు 60 ఏళ్లపాటు చారిత్రక, సాంఘిక చలన చిత్రాల్లో తనదైన శైలిలో మెప్పించిన ప్రేక్షకుల మనస్సులో చెరగని ముద్ర వేసిన కైకాల నటించిన చివరి చిత్రం దీర్ఘాయుష్మాన్‌భవ టారస్ సినీ కార్ప్, త్రిపుర క్రియేషన్స్ బ్యానర్లపై బొగ్గరం వెంకట శ్రీనివాస్, వంకాయలపాటి మురళీకృష్ణ నిరిమంచిన ఈచిత్రానికి పూర్ణానంద్ దర్శకత్వం వహించారు. కార్తీక్ రాజు మిస్తి చక్రవర్తి జంటగా నటించిన ఈచిత్రంలో కైకాల యుముడి పాత్ర పోషించారు..ఇవాళ కైకాలగారు మనమధ్యలేకపోవటం బాధాకరం అని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా మన్నారు.. మా చిత్రాన్ని కైకాల గారికి అంకితం చేస్తున్నామని తెలిపారు.

**మేకర్స్ ప్రకటన**

# 'దాస్ కా ధమ్కీ' ఫస్ట్ సింగిల్



డైనమిక్ హీరో విశ్వక్‌సేన్ తన తొలి పాన్‌ఇండియా చిత్రం 'దాస్ కా ధమ్కీ'.. టైటిల్ రోల్ పోషిస్తుండటంతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రలో విశ్వక్‌సేన్ కన్పించిన ఈచిత్రం ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. ప్రస్తుతం ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. ఫస్ట్‌సింగిల్ ఆల్మోస్ట్ పడిపోయిందే పిల్ల.. లిరికల్ వీడియోకు భారీ స్పందన వచ్చింది.. తాజాగా వీడియో సాంగ్‌ను విడుదల చేయటం ద్వారా మేకర్స్ ఫుల్ ఫీస్ట్‌ను అందిం చారు.. విదేశాల్లో ఈపాటను చిత్రీకరించారు. విశ్వక్‌సేన్, నివేదా పేతురాజ్ జంట బాగుంది.. వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్ సినిమాస్ బ్యానర్లపై కరాటేరాజు నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళ, మలయాళ,హిందీ భాషల్లో విడుదల కానుంది.. వచ్చే ఏడాది ఫిబ్రవరి 17న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.

# 'కొరమీను' ట్రైలర్ రిలీజ్

విజయవాడలో నేరస్తులకు సింహ స్వప్నంగా ఉండే ఐపిఎస్ ఆఫీసర్ మీసాల రాజు ఆలియాస్ సీతారామరాజు విశాఖపట్నం సిటీకి ట్రాన్స్ ఫర్ అయ్యారు అనే డైలాగ్‌తో కొరమీను ట్రైలర్ ఆరంభం అవుతుది.. ఈ డైలాగ్ వచ్చే సమయంలో మీసాల రాజుగా యాక్టర్ శత్రు ఇంట్రడక్షన్ ఇచ్చారు. విశాఖకు వచ్చిన మీసాల రాజుకి మీసాలుండవు.. అదే పోలీసు డిపార్ట్‌మెంట్‌లో హాట్ టాపిక్‌అవుతుంది.. సీతారామరాజుకి అది పెద్ద సమస్యగా మారుతుంది. మరోవైపు విశాఖలో జాలరిపేటలో డ్రగ్స్‌కు సంబంధించిన గొడవ జరుగుతుంటుంది.. ఆ కేసుని మీసాల రాజు టేకప్ చేస్తారు.. మరోవైపు జాలరి పేటలో ఉండే డాన్ కరుణ ఆ ప్రాంతాన్ని తన గుప్పిట్లో పెట్టుకుని ఉంటాడు.. ఈ పాత్రలో హరీష్ ఉత్తమన్ కన్పించారు.. అలాంటి కరుణాకి రైట్ హ్యాండ్: కోటి. పాత్రను మన కథానాయకుడు ఆనంద్ రవి పోషించారు.. కరుణకి , కోటికి ఓ చిన్న గొడవ , కోటి మీనాక్షి ప్రేమికులు కోటి ప్రేమ విషయం నచ్చని కరుణ అతనికి వారం రోజులు టైమ్ ఇచ్చి జాలరిపేటను విడిచి పోవాలని కండిషన్ పెడతాడు..కాగా ఆనంద్ రవి హీరోగా నటిస్తున్న కొరమీను చిత్రాన్ని మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో ఫుల్‌బాటిల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై శ్రీపతి కర్రి దర్శకత్వంలో పెళ్లకూరు సమన్యరెడ్డి నిర్మిస్తున్నారు. ఈమూవీ ఈనెల 31న విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన పాటలు,టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఇపుడు తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. విడుదలైన ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది.. గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మహేశ్వర్‌రెడ్డి తెలుగు రాష్ట్రాల్లో డిసెంబర్ 31న గ్రాండ్‌గా రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.





చిత్రంలో... నిలుచున్న వారు: నిధి అగర్వాల్, అమితా టల్లా, శ్యామలా సుభాషిణి, లలిత, గీత దనిత; ముందు వరుసలో... మధులిత, ప్రార్థనారెడ్డి, రాధికారెడ్డి)

# ఈ అమ్మల స్పర్శ పసికందులకు తోడుగా..

అనాథ చిన్నారుల, ప్రత్యేక అవసరాల పిల్లల వెతలను చూసి వారి మనసు కరిగిపోయింది.. ఆ పసి కందులకు తోడుగా నిలబడాలనుకున్నారు. అమ్మలా ఆత్మీయ స్పర్శని అందిస్తూ.. వారి ఆరోగ్య పరిరక్షణ కోసం.. అలుపెరగని కృషి చేస్తోన్న హైదరాబాదుకు చెందిన ఎనిమిది మంది స్నేహితురాళ్ల సేవా పయనమిది. ఆ విషయాలను తెలుసుకుందాం.

పాపాయికి అమ్మ పొత్తిళ్లలో ఉంటే ఎంత హాయి. వెచ్చగా తల్లిపాలు తాగుతుంటే.. ఎంత భద్రంగా ఉంటుంది. అందరికీ ఆ అదృష్టం ఉండదు. ఈ ఊహే మమ్మల్ని అనాథ చిన్నారుల సేవకు పురికొల్పింది. మొదట.. దుస్తులూ, డబ్బూలూ, బొమ్మలు ఇవ్వాలని అనుకున్నాం. ఇందుకు లిండే ఫోర్డ్ అనే అమెరికన్ స్నేహితురాలి చొరవే కారణం. ఉండేది హైదరాబాదులోనే, ఇక్కడే ఓ ఎన్జీవోకి వెళ్లి మేం సేకరించినవి ఇచ్చాం. ఇప్పుడే అక్కడ పిల్లల ఆరోగ్య పరిస్థితి, చూసుకోవడానికి ఉన్న పరిమిత సిబ్బంది.. ఇతరత్రా ఇబ్బందులనూ గమనించాం. ముఖ్యంగా.. నెలలు నిండని, తక్కువ బరువుతో పుట్టిన పిల్లలకు తల్లిప్రేమ ఎంత అవసరమో తెలుసుకున్నాం. అది మొదలు.. వారానికి 2,3 సార్లు వెళ్లి వారితో గడపాలనే నిర్ణయానికి వచ్చాం. ఆ సమయంలోనే ఓ చిన్నారికి అత్యవసర శస్త్రచికిత్స విషయం మా దృష్టికి వచ్చింది లిండే.. ఆ బాధ్యత తీసుకుంది. సర్జరీ తేది దగ్గర పడ్డాక.. తను అనుకోకుండా స్వదేశానికి వెళ్తూ ఆ బాధ్యతను నాకప్పగించింది తెలిపారు అందులో ఒకరు రాధిక. అప్పుడే (2014లో) 'అడ్వొకేట్స్ ఫర్ బేబీస్ ఇన్ క్రైసిస్ (ఎబిసి)' స్వచ్ఛంద సంస్థనని నమోదు చేయించాం. అనాథపిల్లలకు ప్రేమతో పాటు మంచి ఆరోగ్యాన్నీ ఇవ్వాలను కున్నాం.

**స్పర్శ, శ్రద్ధ కీలకం...** మేం దత్తత తీసుకున్న ఆశ్రమాల్లో ఆరునెల్లకోసారి వైద్యపరీక్షలు, ఆరోగ్య సమస్యలున్న వారికి చికిత్సలు చేయిస్తున్నాం. మేమందించే స్పర్శ, శ్రద్ధ వారిని చురుగ్గా మారుస్తున్నాయి. ఆహారం, డైపర్లు, దుప్పట్లు, మందులూ వంటివి ఇస్తూనే.. వారానికి రెండు మూడు సార్లు వెళ్లి పిల్లలతో గడపడం మొదలుపెట్టాం. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల కోసం సిబ్బందిని నియమించాం. వారినికోసారి పిల్లల వైద్యులూ సందర్శిస్తారు. దీర్ఘకాలిక ఐసియూ కేసులూ, ఖరీదైన టీకాలూ.. వంటివన్నీ మేం చూసుకుంటున్నాం. డెర్మటాలజీ, డెంటల్ క్యాంపులూ ఏర్పాటు చేస్తున్నాం. పదేళ్ల క్రితం ఒక దాంతో మొదలుపెట్టిన ఈ సేవలు ఎనిమిది ఆశ్రమాలకు విస్తరించాయి.

**కళ్లు చెమరుస్తాయి....** మేం దత్తత తీసుకున్న ఆశ్రమాల్లో ఆరునెల్లకోసారి వైద్యపరీక్షలు, ఆరోగ్య సమస్యలున్న వారికి చికిత్సలు చేయిస్తున్నాం. మేమందించే స్పర్శ, శ్రద్ధ వారిని చురుగ్గా మారుస్తున్నాయి. ఆహారం, డైపర్లు, దుప్పట్లు, మందులూ వంటివి ఇస్తూనే.. వారానికి రెండు మూడు సార్లు వెళ్లి పిల్లలతో గడపడం మొదలు పెట్టాం. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల కోసం సిబ్బందిని నియమించాం. వారినికోసారి పిల్లల వైద్యులూ సందర్శిస్తారు. దీర్ఘకాలిక ఐసియూ కేసులూ, ఖరీదైన టీకాలూ.. వంటివన్నీ మేం చూసుకుంటున్నాం. డెర్మటాలజీ, డెంటల్ క్యాంపులూ ఏర్పాటు చేస్తున్నాం. పదేళ్ల క్రితం ఒక దాంతో మొదలుపెట్టిన ఈ సేవలు ఎనిమిది ఆశ్రమాలకు విస్తరించాయి.

**కళ్లు చెమరుస్తాయి...** బాధ్యతలు పెరిగే కొద్దీ మేమూ విభాగాల్ని ఏర్పాటు చేసుకున్నాం. పిల్లలతో సమయం గడిపే కడ్లింగ్ గ్రూపు ఒకటి.. ఆరోగ్య సంరక్షణ బృందం మరొకటి. కొందరిని నెలల తరబడి ఆసుపత్రుల్లోనే ఉంచాలి. చికిత్స ఎంత ముఖ్యమో అనంతర సంరక్షణా అంతే అవసరం. అందుకే పూర్తి కోలుకునే వరకూ ఆసుపత్రుల్లోనే ఉంచుతాం. వారికోసం ప్రత్యేకంగా ఆయాలను నియమిస్తాం. ఒక్కో చిన్నారిదీ ఒక్కో రకమైన కేసు. ఓ పాపకి అత్యవసరంగా గుండె ఆపరేషన్ చేయాల్సి వచ్చింది. అప్పుడు తను చాలా బలహీనంగా ఉంది సర్జరీకి సిద్ధం చేయడానికే నెల పడితే.. తర్వాత కోలుకోవడానికి రెండు నెలలు పట్టింది. రూ.లక్షల్లో ఖర్చయ్యింది. ఇప్పుడు తను చక్కగా ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ కలిపి సుమారు 350 మంది పసిపిల్లలకు వైద్య సాయం అందించగలిగాం. వీటన్నింటికీ డబ్బులో అంటారా? మొదట్లో సొంతంగా సమకూర్చుకునే వాళ్లం. ఇప్పుడు కొంత సిఎస్ఆర్ ఫండ్స్ అందుతున్నాయి. ముఖ్యంగా యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్.. మాకోసం నిధుల్ని అందిస్తుంది. బ్లూ డెలిజియన్, శ్రీరామ్ లైఫ్ సంస్థలు మొదటి ఎనిమిది మంది బోర్డు మెంబర్లం కలిసి పని చేస్తున్నాం. ఆరోగ్యంగా, సంతోషంగా తిరుగుతున్న పిల్లలను చూస్తోంటే మా కష్టాన్ని మర్చిపోతుంటాం. ❑

# 9వ పాశురం

తూమణిమాడత్తుశుత్తుమ్ విళక్కెరియ
తూపమ్ కమళ త్తుయిలణై మేల్ కణ్ వళరుమ్
మామాన్‌మగళే! మణిక్కదవమ్ తాళ్ తిఅవాయ్
మామీర్! అవళై యెళుప్పీరో, ఉన్‌మగళ్ దాన్,
ఊమైయో? అన్ఱి చ్చెవిడో, అనన్దలో?
ఏమ ప్పెరుస్తుయిల్ మన్దిరప్పట్టాళో?
మామాయన్ మాదవన్ వైగున్దన్ ఎన్ఱెన్ఱు
నామమ్ పలవుమ్ నవిన్ఱేలో రెమ్బావాయ్॥

తొమ్మిదవపాట

మణుల మించిన మణుల
మణులెన్నో పొదిగిన
మతిమయంబైనట్టి మంటపాన
సాంబ్రాణి ధూపాలు మాణిక్యదీపాలు



## తిరుప్పావై

మరి మరీ వెలిగేటి మందిరానా
హంసతల్పముపైన పవళించియున్నట్టి
మామకూతురలెమ్మ! తలుపు తీయగరమ్మ
మూగదో, చెవిటిదో, మంత్రించి ఉన్నదో
పరమాత్మ తలపుల, పలుకలేకున్నదో
దేవాది దేవుని వైకుంఠవాసుని
శ్రీలక్ష్మిపతిని, శ్రీరంగనాథుని
శతసహస్రనామాలు పాడి ప్రార్థిస్తాము
అత్తనీ కూతురిని తట్టిలేపమా!

**భావం:** భవనము మంచి మణులతో నిర్మింపబడినది. ప్రకాశవంతమైన దీపములు, అగరుధూపముల పరిమళము, అన్ని సమయములలో నిదురించుటకు అనువైన పడక. దానిపై నిదురించుచున్నది. కృష్ణుని మేనమామ కూతురైన ఓ గోపిక. ఆ గది తలుపులు మణులతో నిర్మించబడినవి. వెలుపలి గోపికలు లోపలి గోపికను గొళ్లెము తీయమని కోరుతున్నారు. ఆమె తల్లిని "నీ కూతురు మూగదా? చెవిటిదా? రోగి ష్టిదా? గాఢనిదుర వచ్చునట్లు మంత్రం వేశారా?" అడుగుతున్నారు. మహామా యావి అయిన కృష్ణుణ్ణి ఓ వైకుంఠవాసా, 'మాధవా' అని కీర్తించి, ఆ గోపికను లేపమని కోరుతున్నారు. **ఫలం:** భక్తి కలుగుతుంది. ❑





# ముడికుట్టు సొగసులు

కాలంతో పాటే ఫ్యాషన్లూ పరుగెడుతూ ఉంటాయి. ఒకప్పుడు బంగారం, వెండి, ప్లాటినం వంటి నగలే ట్రెండ్. ఎంత ఖరీదైన నగ వేసుకుంటే అంత క్రేజ్. కానీ, ఇప్పటి తరానికి దాని రేటుతో పనిలేదు. వైవిధ్యంగా కనిపించాలి. ట్రెండీగా ఉండాలి అంటూ ఆ తరహా నగలవైపే మొగ్గు చూపుతున్నారు. అలా నిన్న మొన్నటి వరకూ సిల్కుదారాల గాజులు అలరిస్తే.. వాటి స్థానంలో ఇప్పుడు ముడికుట్టు ఎంబ్రాయిడరీతో చూడముచ్చటైన డిజైన్లు అల్లుకుని మెప్పిస్తున్నాయి. వీటిని దుస్తులకు మ్యాచింగ్‌గానూ ఎంచుకోవచ్చు. బాగున్నాయి కదూ.









# ఒంటరిగా ఉంటున్నారా..

తోటి పిల్లలతో ఆడుతూ ఉల్లాసంగా గడపాల్సిన సమయంలోనూ కొందరు ఒంటరిగా ఉంటారు. కారణమడిగితే చికాకు పడతారు. కొంతసేపటికి వారే మామూలు అవుతార్లే అని వదిలిపెట్టకూడదంటున్నారు నిపుణులు. స్కూల్‌లో, స్నేహితులతో గొడవ పడ్డారేమో కనుక్కోవాలి. అనునయంగా మాట్లాడుతూ సమాచారాన్ని రాబట్టగలగాలి. సరైన సమాధానం చెప్పకపోతే ఆ విషయాన్ని కాసేపు వదిలేసి వేరే వాటి గురించి మాట్లాడాలి. ఒంటరిగా, ఖాళీగా కూర్చోనివ్వకుండా వారికిష్టమైన ఏదోక పని చెప్పి చేయమనాలి. అప్పుడు వారి బాధ/కోపం తగ్గుముఖం పడుతుంది. తర్వాత వారే మెల్లగా నోరు విప్పుతారు.



**కారణం...** చిన్నపిల్లలకేం సమస్యలుంటాయని తేలిగ్గా తీసుకోవద్దు. వారి ప్రతి కదలిక వెనుక ఏదో ఒక విషయం దాగి ఉంటుంది. చిన్నారులతో ఎంత ఎక్కువగా మాట్లాడతే అంతగా వారి హృదయాన్ని చదవగలం. తమ సమస్యను చెప్పినప్పుడు అది పెద్దవాళ్లకు చిన్నగానే కనిపించొచ్చు. అయితే పిల్లలస్థాయికి అది పెద్దది కావొచ్చు.వారి భావోద్వేగాలకు వలువనివ్వాలి. అదే స్థాయిలో ఆలోచించి పరిష్కారం చెప్పినట్లుగా ఉంటేనే వారికి తృప్తి. అప్పుడే వారి ఆందోళన, ఒత్తిడి దూరమవుతాయి.

**స్పష్టత..** చిన్నారుల ఆలోచనా విధానంలో ఎంత స్పష్టత ఉందో గుర్తించాలి. సమస్యను చెప్పనివ్వాలి. పిల్లల ముందు కాకుండా, వీలైనప్పుడు ఉపాధ్యాయులతో మాట్లాడాలి. పిల్లలెలా నడుచుకుంటున్నారన్నది వారి కోణం నుంచీ తెలుసుకుంటేనే అన్ని వైపుల నుంచి వాళ్ల మనసు అర్థమవుతుంది. స్కూల్‌లో ఎటువంటి వాతావరణాన్ని కల్పిస్తున్నారో గుర్తించాలి. అక్కడ పిల్లల ప్రవర్తనెలా ఉందో తెలుసుకోవాలి. ఆ ప్రభావమూ పిల్లలపై పడే ప్రమాదం ఉంది.

**భరోసా...** తమ బాధ, వేదనను చెబితే పెద్ద వాళ్లు సానుకూలంగా తీసుకొని పరిష్కారం చెబుతారనే భరోసా పిల్లలకు దొరకాలి. తప్పు చేసినప్పుడు దండించినా, స్నేహితులుగానే మెలగాలి. అప్పుడు వారికి అమ్మ బడి లేదా నాన్న సాన్నిధ్యం భరోసాగా ఉంటుంది. అది సమస్యలను ఎదుర్కొనే ధైర్యాన్నిస్తుంది. మచి అలవాట్లు నేర్పాలి. ఇతరులు మాట్లాడే విధానాన్ని బట్టి వారినెలా అర్థం చేసుకోవాలో శిక్షణనివ్వాలి. దీనికి ఇంట్లో చిన్నచిన్న డిబేట్స్ ఏర్పాటు చేసి సరదాగా వారికి తెలియకుండానే నేర్ప డానికి ప్రయత్నిస్తే చాలు. వారికంటూ బలమైన వ్యక్తిత్వం ఏర్పడుతుంది. చిన్న చిన్న సమస్యలను భయపడటం మానేస్తారు. ❑

## ఆరోగ్య భాగ్యం



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

# వేస్ట్‌నైల్ ఫీవర్

వెస్ట్‌నైల్ వైరస్ వల్ల రెండు రకాల క్లినికల్ కండ్రోమ్స్ ఏర్పడతాయని చెప్పవచ్చు.

1. వేస్ట్‌నైల్ ఫీవర్,
2. వెస్ట్‌పనైల్ ఎన్‌సెఫలైటిస్/మెనింభైటిస్

**వ్యాధి లక్షణాలు :** 1. మైల్‌కాస్ : ప్రతి 5 మందిలో ఒకరికి ఈ కింది వ్యాధి లక్షణాలు కల్లుగతాయి. చతి, జ్వరం, తలనొప్పి, వళ్లునొప్పులు, వికారం, వాంతులు, విరేచనాలు లింఫ్ గ్రంధులు వాపు, 33% మందిలో ఛీతీ, కడుపుపై 5-12 రోజుల మధ్య రాష్, నీటి పొక్కులు, దురదలు వంటి ఫ్లూ జ్వరం లక్షణాలు కన్పిస్తాయి. **సివియర్ కౌస్:** ప్రతి 150 మందిలో ఒకరికి తీవ్రమైన వ్యాధి లక్షణాలు కన్పిస్తాయి. మెడ పట్టేయడం, డిజ్జీనెస్, సరిగా మాట్లాడలేకపోవడం, కోమా, వణుకు, ఫిట్స్, కన్‌ఫ్యూజన్, కండరాల వీక్‌నెస్, చెమటలు ఎక్కువగా పట్టడం, తిమ్మిర్లు, చూపులో తేడా, ఆకలి లేకపోవడం. పక్షవాతం వంటి లక్షణాలుంటాయి. వీక్‌నెస్ తేలికగా అలసిపోవడం. పక్షవాతం వంటి లక్షణాలుంటాయి. వీక్‌నెస్ తేలికగా అలసిపోవడం, వికారం, ఆకలి లేకపోవడం మాత్రం కొన్ని వారాలు నెలలుంటాయి.



కొందరిలో వైరస్ లోడ్నీ, బ్రెయిన్, స్పైనల్ ఫ్లూయిడ్, రక్తంలో వైరస్ అలాగే ఉండిపోతుంది. దీనివల్ల వెస్ట్‌నైల్ వైరస్ ఫీవర్ వచ్చిన ఒక సంవత్సరం తర్వాత నీరసం, తలనొప్పి, జాయింట్ పెయిన్స్, మెంటల్ బ్యాలెన్స్ లేకపోవడం, హార్మోన్ల ఇంబాలెన్స్, సగం మందిలో తరచు అనారోగ్యాలు పోషకాహారలోపం, రక్తహీనత వుంటుంది. నల్గురిలో ఒకరికి డిప్రెషన్, 5 మందిలో ఒకరికి వణుకు, నరాల వ్యాధులుంటాయి. **వ్యాప్తి :** రక్త మార్పిడి, అవయవాల మార్పిడి, తల్లి నుండి బిడ్డకు గర్భధారణ సమయంలో, డెలీ వరీ, బాలింత సమయంలో, ఇంట్రా యూటిరైన్ ఎక్స్‌పోజర్ వల్ల, లేబరేటరీస్‌లో రక్తం ద్వారా వ్యాపిస్తుంది. రిస్క్ ఫ్యాక్టర్స్ : స్త్రీల కన్నా పురుషుల్లో ఎక్కువ. 60 సంవత్సరాలు పైబడ్డా వారిలో, క్రానిక్ డిసీజెస్‌తో బాధపడేవారిలో, కేన్సర్, డయాబెటీస్ బి.పి. కిడ్నీ వ్యాధులున్నవారు. రైతులు, బిల్డింగ్ వర్కర్స్, కూలీలు పెయింటర్స్, సమ్మర్ క్యాంప్ వర్కర్స్‌లో ఎక్కువ? **కాంప్లికేషన్స్ :** మెనింజైటిస్‌క్ష, ఎన్‌సెఫలైటిస్, కోమా, పక్షవాతం, నరాల వ్యాధులు, పార్కిన్‌సన్ డిసీజ్ మరణం వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి. **ప్రివెన్షన్ :** దోమలు వృద్ధి చెందకుండా ఇల్లు, పరిసరాలు శుభ్రంగా అంచుకోవాలి. దోమలు కుట్టకుండా మస్కిటోరిపెల్లంట్స్, నెట్ మెష్‌లు ఉపయోగించాలి. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. పాతటైర్ల, బకెట్డ్-ప్లాస్టిక్ కప్స్, సిమ్మింగ్ ఫూల్స్ శుభ్రపర్చాలి. వ్యాధిగ్రస్తమైన పక్షుల్ని, చనిపోయిన పక్షుల్ని, జంతువుల్ని పాతి పెట్టడడం లేదా కాల్చివేయడం చేయాలి. వీటిని కాకులు, కుక్కలు తినడం, దోమలు వాటిని కుట్టి మనుష్యుల్ని కుట్టడం వ్యాధి వస్తుంది కాబట్టి వ్యాధి వ్యాప్తిని ఆరిపెట్టాలి. జూలు, పౌల్ట్రీలు, జంతుశాలలు శుభ్రంగా ఉంచాలి. డైరక్ట్‌గా వైరస్ ఒకరి నుండి మరొకరికి కాదు. దీనికి వాక్సిన్, ట్రీట్‌మెంట్ లేదు. ఎలీసా, స్క్రీనింగ్ టెస్ట్స్, ఎమ్ఆర్ఐ, సిటి స్కానింగ్ సెల్ కల్చర్, ఐజిజి ఆంటీబాడీ టెస్ట్‌ల ద్వారా వ్యాధిని గుర్తించి వ్యాధి లక్షణాల్ని బట్టి చికిత్స అందించాల్సి ఉంటుంది. దీనికి ముందు జాగ్రత్తలు, నివారణ ఒకటే మార్గం. ❑

# బరువు తగ్గించే తామర గింజలు

అధిక క్యాలరీలున్న జింక్‌ఫుడ్స్ తీసుకోవడం వల్లనే ప్రపంచంలో 70 శాతం మంది అధిక బరువుతో బాధపడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో తక్కువ క్యాలరీలున్న మఖానాను డైట్‌లో చేర్చుకోవడం వల్ల అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. వీటిలోని ప్రొటీన్ బరువు తగ్గించడంలో సహాపడితే.. ఫైబర్ ఎక్కువ సేపు ఆకలి వేయకుండా చేస్తుంది. దీంతో పాటు మఖానాతో పలు ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవేంటంటే..

ప్రయోజనాలెన్నో... 1. మఖానాలో ప్రొటీన్లు, ఫైబర్‌తో పాటు క్యాల్షియం, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి పలు అనారోగ్య సమస్యల నుంచి రక్షణ కలిగిస్తాయి.



2. ఇందులోని మెగ్నీషియం నరాల పనితీరును మెరుగుపరుస్తుంది. 3. తామర గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులు, క్యాన్సర్, డయాబెటిస్, ఆర్థరైటిస్ సమస్యలను నిరోధిస్తాయి. 4. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉన్న ఈ గింజలు రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రిస్తాయి. కాబట్టి మధుమేహ బాధితులకు ఇది మంచి ఆహారం.
5. కీళ్ల సమస్యలతో పాటు దంత సమస్యలతో బాధపడేవారు ఈ గింజలను ఎక్కువగా తీసుకోవాలి. వీటిలోని క్యాల్షియం, మెగ్నీషియం ఐరన్ గర్భిణులకు ఎంతో సహకరిస్తాయి. వారిలో రక్తహీనత సమస్య రాకుండా చేస్తాయి.
6. మఖానాలో సోడియం తక్కువ, పొటాషియం, మెగ్నీషియం ఎక్కువ మోతాదులో ఉంటాయి. బిపి ఉన్నావారు వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. 7. ముఖానాలోని ఫైబర్ మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది.
8.కేవలం ఆరోగ్యాన్నే కాదు.. ముఖానాతో చర్మ సౌందర్యాన్ని కూడా మెరుగుపరచుకోవచ్చు. వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల మొటిమలు, ముడతలు రాకుండా ఉంటాయి.

**ఎలా తీసుకోవాలి? ...** తామర గింజలను పచ్చిగానే ఉపయోగించవచ్చు. అదేవిధంగా వేయించి లేదా ఉడకబెట్టి సూప్స్, సలాడ్లు, వివిధ కూరల్లో వినియోగిచంఉఓవచ్చు. చాలా మంది వీటిని కాల్చుకుని స్నాక్స్‌గా తీసుకోవడానికి కూడా ఇష్టపడతారు. అయితే వీటిని వేయించే బదులు పచ్చిగా లేదా ఉడకబెట్టి తీసుకోవడం ద్వారా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. అయితే అలర్జీలు, గ్యాస్ట్రిక్ సమస్యలు, కడుపు ఉబ్బరం సమస్యలతో బాధపడే వారు వీటికి దూరంగా ఉండడం మేలు. ❑



17 చుక్కలు
7 వరుసలు
ఇటు అటు వదిలి
7 వరకు




ఎన్. శాంతికుమారి
సరూర్‌నగర్
హైదరాబాద్



## చెలి చిట్కా

కళ్ల కింద నలుపుపోవాలంటే గులాబీ నీళ్లలో నలుపు దనాన్ని తగ్గించే గుణాలున్నాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మపు కణాలను గట్టిగా ఉంచడమే కాక, చర్మానికి నిగారింపునూ ఇస్తాయి. అందుకే రోజూ గులాబీ నీళ్ల కళ్ల చుట్టూ రాస్తూ ఉండాలి. ఇలా రోజుకు రెండుసార్లు చేస్తే సరిపోతుంది. ❑



## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080. మెయిల్: cheli@vaartha.com

## రెండోటెస్టు తొలి ఇన్నింగ్స్..
# 314 పరుగులకే భారత్ ఆలౌట్!



**ఢాకా:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 314 పరుగులకు ఆలౌట్ అయింది. వికెట్‌నష్టపోకుండా 19 పరుగులతో రెండోరోజు ఆటనుప్రారంభించిన టీమిండియాను బంగ్లా స్పిన్నర్ తైజుల్ ఇస్లామ్ దెబ్బతీసాడు. వరుస ఓవర్లలో కెఎల్‌రాహుల్‌పది, శుభమన్‌గిల్ 20లను ఎల్బీగా పెవిలియన్ పంపించాడు. దీనితో భారత్ 38 పరుగులకే ఓపెనర్ల వికెట్లు కోల్పోయింది. ఈదశలో ఛతేశ్వర్‌పుజారా 55 బంతుల్లో 24, కోహ్లీ 73 బంతుల్లో 24,టీమిండియాను ఆదుకునే యత్నంచేసారు. కానీ పుజారాను తైజుల్ ఔట్‌చేయడంతో టీమిండియా లంచ్‌సమయానికి మూడువికెట్లనష్టానికి 86 పరుగులేచేసింది. ఓర్పుతో ఆడిన విరాట్‌కోహ్లీని టస్కిన్ అహ్మద్ ఔట్‌చేయడంతోభారత్ 94 పరుగులకే నాలుగువికెట్లునష్టపోయింది. ఈదశలో రిషబ్‌పంత్ 105 బంతుల్లో 93 పరుగులుచేసాడు. శ్రేయస్ అయ్యర్ 105 బంతుల్లో 87 పరుగులుచేసి టీమిండియాను ఆదుకున్నారు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు 159 పరుగులుజోడించారు. దూకుడుగా ఆడినపంత్ సెంచరీచేస్తాడనుకున్నారు. కానీ మెహదీ హసన్‌బౌలింగ్‌లో 93 పరుగులవద్ద ఔట్ అయి పతకం చేజార్చుకున్నాడు. శ్రేయస్ అయ్యర్‌సైతం 87 పరుగులకే వెనుదిరిగాడు.

చివరిలో అశ్విన్ 12, ఉమేష్‌యాదవ్14, ఉనద్కత్ 14 పర్వాలేదనిపించడంతో భారత్ 314 పరుగులకు ఆలౌట్ అయింది. బంగ్లా స్పిన్నర్లు తైజుల్ ఇస్లామ్, షకీల్ అల్‌హసన్‌లకు తలోనాలుగు వికెట్లు దక్కాయి. చివరిసెషన్‌లో ఆరుఓవర్లు బ్యాటింగ్‌చేసిన బంగ్లా వికెట్‌నష్టపోకుండా ఏడు పరుగులుచేసింది. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియాకు కీలకమైన 87 పరుగుల ఆధిక్యం లభించింది. ఢాకా టెస్టు తొలిరోజు బంగ్లాదేశ్ 227 పరుగులకు ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే. మోమినుల్ 84 పరుగులతో బంగ్లాతరపున టాప్ స్కోరర్‌గానిలిచాడు. బారత బౌలర్లలో ఉమేష్‌యాదవ్, అశ్విన్‌లకు తలో నాలుగు వికెట్లు లభించగా 12 ఏళ్ల తర్వాతటెస్టుల్లోకి రీ ఎంట్రీ ఇచ్చిన జయదేవ్ ఉనద్కత్ రెండు వికెట్లు తీసాడు.



## వేలంలో శామ్‌కర్రన్‌కు రికార్డుధర
### రూ.18.50 కోట్లకు పంజాబ్‌కింగ్స్ సొంతం

**కొచ్చి:** ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ శామ్‌కర్రన్ ఐపిఎల్ వేలంలో రికార్డు సాధించాడు. ఐపిఎల్‌లో అత్యధిక ధర పలికిన ఆటగాడిగా నిలిచాడు. హోరాహోరీగాసాగిన వేలంలో పంజాబ్‌కింగ్స్ ఆతడిని రూ.18.50 కోట్లు వెచ్చించి సొంతంచేసుకుంది. ఐపిఎల్ చరిత్రలో ఈపాటి భారీ ధరకు అమ్ముడుపోయిన ఆటగాడిగా కర్రన్ రికార్డుబ్రేక్‌చేసాడు. తాజాగా ఇంగ్లండ్ ఆటగాడు ఆ రికార్డునుబ్రేక్‌చేసాడు. ఇటీవల ముగిసిన టి20 ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచిన కర్రన్‌ను దక్కించుకోడానికి ఫ్రాంచైజీలు పోటీపడ్డాయి. చివరివరకూ చెన్నై సూపర్‌కింగ్స్, పంజాబ్‌కింగ్స్ ఆతడికోసం ధరను పెంచుకుంటూపోయాయి. చివరిలో లక్నో సూపర్‌జెయింట్స్ బరిలోకి దిగినప్పటికీ రూ.32.2కోట్ల పర్స్ ఉన్న పంజాబ్‌కింగ్స్ భారీ ధరకు దక్కించుకుంది. గతంలో చెన్నై జట్టుతరపున సామ్ కర్రన్ ఆడటంతో ఆతడిని తిరిగి దక్కించుకోడంకోసం సిఎస్కే చివరివరకూ ప్రయత్నించింది. కానీ ఫ్రాంచైజీవద్ద 20.45 కోట్ల పర్స్‌మాత్రమే ఉండటంతో వెనక్కితగ్గింది. టి20 ప్రపంచకప్‌లో శామ్‌కర్రన్ అదరగొట్టేప్రదర్శనచేసాడు. ఆరుమ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీయడంతోపాటు ఫైనల్‌లో పాకిస్థాన్‌పై కేవలం 12 పరుగులుఇచ్చి మూడు వికెట్లు తీసాడు. ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీగా ఎంపికయ్యాడు. పొదుపుగా బౌలింగ్‌తోపాటు లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు విలువైన పరుగులుచేసాడు. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరూన్‌గ్రీన్‌కూడా ఐపిఎల్ వేలంలో భారీ ధర పలికాడు. రూ.2 కోట్ల బేస్‌ధరతో వేలంలోకి వచ్చిన ఆతడు రూ.17 కోట్లకు అమ్ముడుపోయాడు. గ్రీన్‌కోసం ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తీవ్రంగాపోటీపడ్డాయి. చివరకు రూ.17.50 కోట్లకు ముంబై ఇండియన్స్ కొనుగోలుచేసింది. బెన్‌స్టోక్స్‌ను చెన్నై సూపర్‌కింగ్స్ రూ.16.25 కోట్లకు కొనుగోలుచేసింది.

## ముగ్గురు ఆల్‌రౌండర్లకు
# రూ.52.25కోట్లు
### ఐపిఎల్ వేలంలో ఆల్‌రౌండర్లదే హవా



**కొచ్చి:** ఐపిఎల్ 2023 వేలంలో ఆల్‌రౌండ ర్లకు కాసులు కురిసాయి. రెండో సెట్‌లో ఆల్‌రౌండర్లు వేలానికిరాగా వారిని దక్కిం చుకోడంకోసం ఫ్రాంచైజీలె పోటీపడ్డాయి. దీనితో ఐపిఎల్ వేలంలో రికార్డులుబ్రేకన అయ్యాయి. తమవద్ద పర్స్ తక్కువగా ఉన్నా కామెరాన్‌గ్రీన్, బెన్‌స్టోక్స్‌లను సాధించేందుకు ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ వెనుకంజవేయలేదు. ఇంగ్లండ్‌కప్ గెలుపులో కీలకంగా ఉన్న శామ్‌కర్రన్ 18.5 కోట్లతో పంజాబ్‌కింగ్స్ కు వెళ్లాడు. ఆకాసేపటికే ఆసీస్‌బ్యాటర్ కామెరాన్ గ్రీన్‌ను 17.5 కోట్లకు ముంబై ఇండియన్స్ కొనుగోలుచేసింది. టి20 ప్రపంచకప్‌కుముందు భారత్‌తో ఆసీస్‌మూడు టి420ల సిరీస్‌లో ఓపెనర్‌గా దిగిన ఈ ఆల్‌రౌండర్ మెరుపు అర్థసెంచరీలతో సత్తాచాటాడు. ఐపిఎల్‌చరిత్రలో అత్యధిక ధరపలికిన రెండోక్రికెటర్‌గా నిలిచాడు. ఇంగ్లండ్ ఆటగాడు బెన్‌స్టోక్స్‌కూడా గరిష్టధర పలికాడు. స్టోక్స్‌ను చెన్నైసూపర్‌కింగ్స్ 16.25 కోట్లకు దక్కించుకుంది. ఒక ఆటగాడికోసం సిఎస్కే ఇంతధర వెచ్చిడం ఇదే తొలిసారి. ఐపిఎల్ చరిత్రలో అత్యధిక ధరపలికన మూడో ఆటగాడిగా స్టోక్స్‌నిలిచాడు. మినీ వేలంలో మగ్గురు ఆల్‌రౌండర్లుకలిసి రూ.52.25 కోట్ల భారీ ధరకు అమ్ముడుపోయారు. కరేబియన్ ఆల్‌రౌండర్ జేసన్ హోల్డర్‌ను రాజస్థాన్ రాయల్స్ రూ.5.75 కోట్లకు కొనుగోలుచేసింద.ఇ పాకిస్థాన్‌లో జన్మించిన జింబాబ్వే ఆల్‌రౌండర్ సికందర్‌రజాను రూ.50 లక్షల బేస్‌ధరకే పంజాబ్‌కింగ్స్ కొనుగోలుచేసింది.

## సెలక్టర్ పోస్టులకు
# సచిన్, సెహ్వాగ్, ధోనీ
### ఆకతాయిల ఈమెయిల్స్‌తో విస్తుపోయిన బిసిసిఐ



**న్యూఢిల్లీ:** బిసిసిఐ పురుషులసీనియర్‌జట్టు సెలక్టర్లపదవికోసం ఇటీవలే అనేకమంది దరఖాస్తుచేసారు. ఆదరఖాస్తులుపరిశీలించిన కొన్ని సివిలనుచూసి అధికారులు విస్తుపోయారు. మాజీదిగ్గజాలు సచిన్ టెండూల్కర్, వీరేంద్రసెహ్వాగ్‌లతోపాటు టీమిండియా మాజీ సారథి మహేంద్రసింగ్‌దోనీ పేర్లతో దరఖాస్తులు కనిపించాయి. అయితే ఇవన్నీ కొందరు ఆకతాయిలు నకిలీ ఇమెయిల్ ఐడిలతో పంపించినట్లు తేలడంతో బిసిసిఐ విస్తుపోయింది. ఐదుగురుసభ్యుల ప్యానెల్‌కోసం బిసిసిఐకి 600కిపైగా ఈమెయిల్ దరఖాస్తులు వచ్చాయి. వాటిలో కొన్ని దరఖాస్తులను సచిన్, సెహ్వాగ్, ధోనీ పేర్లతో ఉన్న స్పామ్ ఐటిలతో పంపించారు. అంతేకాకుండా పాకిస్తాన్ మాజీ కెప్టెన్ ఇంజమామ్ ఉల్‌హక్‌పేరుతోకూడా దరఖాస్తులు వచ్చాయి. బిసిసిఐ సమయం వృధాచేసేందుకు కొందరు ఆకతాయిలు ఇలాచేసారని బిసిసిఐ వర్గాలు మీడియాకు తెలిపాయి. అయితే ఐదుపోస్టులకోసం పదిమందిని షార్ట్‌లిస్ట్‌చేసినట్లు తేలింది. టి20 ప్రపంచకప్ సమరం నుంచి టీమిండియా సెమీస్‌నుంచే నిష్క్రమించిన తర్వాతచేతన్‌శర్మ నాయకత్వంలోని సెక్షన్‌కమిటీని బిసిసిఐ తొలగించింది. అయితే కొత్త సెలక్టర్లను నియమించేవరకూ ప్రస్తుత ప్యానెల్ విధులుకొనసాగిస్తుంది. కొత్తప్యానెల్‌కోసం మాజీ లెఫ్టిఆర్మ్ స్పిన్నర్ మనిందర్‌సింగ్; మాజీ ఓపెనర్ శివసుందర్‌దాస్, వినోద్ కాంబ్లిలు దరఖాస్తుచేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. దరఖాస్తులకు సంబంధించిన పూర్తి వివరాలను బిసిసిఐ అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

## భారీ ధరకు అమ్ముడుపోయిన
# నికోలస్‌పూరన్



**కొచ్చి:** వెస్టిండీస్ మాజీ కెప్టెన్ నికొలస్ పూరన్‌కు లక్ తలుపుతట్టింది. ఐపిఎల్ మినీ వేలంలో పూరన్‌ను రూ.16 కోట్లకు లక్నో సూపర్‌జెయింట్స్ సొంతంచేసుకుంది. వేలం చరిత్రలోనే అత్యధిక ధరకు అమ్ముడయిన వికెట్‌కీపర్‌గా నికోలస్‌పూరన్ నిలిచాడు. అయితే గత ఏడాది ఫిబ్రవరిలోజరిగిన ఐపిఎల్‌మెగా వేలంలో పూరన్‌ను 10.75 కోట్లకు ఎస్ఆర్‌హెచ్ దక్కించుకుంది. 14 మ్యాచ్‌ల్లో 306 పరుగులుచేసిన పూరన్ పెద్దగారాణించకపోవడంతో మినీవేలానికిముందు ఆతడిని వదిలేసింది. రూ.2కోట్ల కనీసధరతో వేలానికి వచ్చి 16 కోట్లకు అమ్ముడుపోవడం పూరన్‌కే సాధ్యం. తర్వాత టి2ఈ0 ప్రపంచకప్‌లోనూ విండీస్ దారుణంగా విఫలం అయింది. ఆతని కెప్టెన్సీలోని వెస్టిండీస గ్రూప్‌దశకే పరిమితం అయింది. తర్వాత వెస్టిండీస్‌కెప్టెన్‌గా తప్పుకున్నాడు. ఇంత నెగిటివ్ ఉన్నా పూరన్‌కు ఎల్లెస్జీ భారీ ధరను వెచ్చించింది.

## వాణిజ్యం

# 6వేల కోట్లు చెల్లించేందుకు ఫేస్‌బుక్ సిద్ధం!

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** కేంబ్రిడ్జి అనలిటికాకు యూజర్ల డేటాను అక్రమంగా విక్రయించిందంటూ వచ్చిన వివాదానికి ముగింపు పలికేందుకు ఫేస్‌బుక్ సిద్ధమైంది. ఈ కేసును పరిష్కరించుకునేందుకు 725 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.6వేల కోట్లు చెల్లించేందుకు మాతృ సంస్థ మెటా ముందుకు వచ్చింది. దీనికి ఈ కేసును విచారిస్తున్న న్యాయమూర్తి అనుమతి లభించాల్సి ఉంది. ఒకవేళ అదే జరిగితే ప్రపంచంలో సమాచార గోప్యత నిబంధనల ఉల్లంఘనల కింద చెల్లించిన అత్యధిక జరిమానాగా ఇది నిలుస్తుంది. అలాగే ఓ ప్రైవేట్ ఫిర్యాదును పరిష్కరించుకునేందుకు ఫేస్‌బుక్ చెల్లించిన అతిపెద్ద మొత్తం కూడా ఇదే అవుతుంది. 2018లో ఈ వివాదం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం విదితమే. యూజర్ల వ్యక్తిగత సమాచారాన్ని సంరక్షించడంలో ఫేస్‌బుక్ విఫలమైందని, ఈ కేసులో యూజర్ల తరపు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. సంస్థ అంతర్గత సమాచారాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి దానికి సంబంధించిన




ఆధారాలను సంపాదించారు. దీంతో చేసేది లేక మెటా వివాదాన్ని పరిష్కరించుకునేందుకు సిద్ధమైంది. ఒకవేళ విచారణ కోసం పట్టుబట్టి, కేసులో ఓడిపోయి ఉంటే మెటా ఇంకా భారీ మొత్తంలో జరిమానా చెల్లించాల్సి వచ్చేది. ఈ ముప్పును పసిగట్టి మార్క్ జుకర్‌బర్గ్ నేతృత్వంలోని సంస్థ ఉమందే జాగ్రత్తపడింది. యూజర్లు, వాటాదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొనే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా వెల్లడించింది. మరోవైపు యూజర్ల డేటా రక్షణకు సంబంధించిన విధానాల్ని సమీక్షించినట్లు పేర్కొంది.

## ఆర్థికవృద్ధికి మద్దతు అవసరం: జయంత్ ఆర్ వర్మ

**ముంబై, డిసెంబరు 23:** భారత దేశ ఆర్థిక వ్యవస్థ 'అత్యంత బలహీనంగా' ఉందని దాని మద్దతుకు మూలధన పెట్టుబడులు, ప్రైవేట్ వినియోగం పెరగాల్సిన అవసరం ఉందని ఆర్‌బిఐ ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) సభ్యుడు జయంత్ ఆర్ వర్మ అన్నారు. ఆర్థిక వృద్ధికి ప్రధానంగా ఎగుమతులు, ప్రభుత్వ వ్యయం, మూలధన పెట్టుబడి, ప్రైవేట్ వినియోగం అనే నాలుగు అంశాలు కీలకమని ఆయన తెలిపారు. ఇటీవల కాలంలో ప్రపంచ మందగమనం కారణంగా ఎగుమతుల వృద్ధి తగ్గింది. ఈ నెల ప్రారంభంలో ఆర్‌బిఐ 2023 ఆర్థిక సంవత్సరం కోసం దాని వృద్ధి అంచనాలను ఇంతకుముందు ఉన్న 7శాతం నుంచి 6.8శాతానికి సవరించింది. అయితే ప్రపంచ బ్యాంకు దాని జిడిపి వృద్ధి అంచనాను 6.9శాతానికి సవరించినట్లు వర్మ పేర్కొన్నారు. ఇంకా జయంత్ ఆర్ వర్మ మాట్లాడుతూ, భారత్ ప్రపంచంలోని అనేక ఇతర దేశాల లాగా మాంద్యం ముప్పును ఎదుర్కోలేదని, ఈ రోజు ప్రపంచంలోని ఇతర పెద్ద ఆర్థిక వ్యవస్థల కంటే భారత ఆర్థిక వ్యవస్థ మెరుగ్గా ఉందని అన్నా రు. భారత దేశం డెమోగ్రాఫిక్ డిమాండ్ ప్రయోజనాలను అనుభవిస్తోంది. అందువల్ల దేశంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అధిక వృద్ధి అవసరమని వర్మ సూచించారు. ఈ సంవత్సరం కరెనీ తగ్గుదల వల్ల కరెంట్ ఖాతా లోటు తగ్గుతుంది. కానీ ఇది నియంత్రించదగిన పరిమితుల్లో ఉంటుంది. అలాగే నవంబరులో భారతదేశ ఎగుమతులు 0.59 శాతం నుంచి 31.99 బిలియన్ డాలర్లకు ఫ్లాట్ వృద్ధిని నమోదు చేశాయి. ఈ నెలలో వాణిజ్య లోటు 23.89 బిలియన్ డాలర్లకు విస్తరించినట్లు ఆయన తెలిపారు.




## స్టాక్ మార్కెట్లకు భారీ నష్టాలు
### రూ.8 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, డిసెంబరు 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిసాయి. వరుసగా నాలుగో సెషన్‌లో నష్టాలను మూటగట్టుకున్నాయి. ఉదయం ప్రతికూలంగా ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. ఏ దశలోనూ కొనుగోళ్ల మద్దతు లభించక పోవడంతో సూచీలు భారీ నష్టాల్ని మూటగట్టుకున్నాయి. రూపాయి బలహీనతలు, చమురు ధరలు పెరగడం, రిలయన్స్, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బిఐ వంటి దిగ్గజ షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తడం వంటి పరిణామాలు కూడా మార్కెట్ల సెంటిమెంటును దెబ్బతిశాయి. అంతర్జాతీయంగా పెరుగుతున్న కరోనా కేసులతో పాటు, వడ్డీరేట్లను అమెరికన్ ఫెడ్ మళ్లీ పెంచుతుందనే అంచనాలతో ఇన్వెస్టర్లు సెంటిమెంట్ దెబ్బతిన్నది. దీంతో వారు అమ్మకాలకు మొగ్గుచూపారు. చివరికి సెన్సెక్స్ 980 పాయింట్లు క్షీణించి 59,845 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 320 పాయింట్లు నష్టపోయి 17,806 పాయింట్ల వద్దకు చేరింది. దీంతో ఒక్కరోజే దాదాపు రూ.8లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది. ఒక్క టైటాన్ కంపెనీ మాత్రమే తటస్థంగా ముగిసింది. మిగిలినవన్నీ నష్టాల్లోనే ముగిసాయి. టాటా స్టీల్, టాటా మోటార్స్, ఎస్‌బిఐ,న బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్, విప్రో, ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతి సుజుకి, టెక్ మహీంద్రా, ఎల్అండ్‌టి, బజాజ్ ఫైనాన్స్, ఐటిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి సంస్థల షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 82.82 రూపాయల వద్ద నిలిచింది.



# ముఖేష్ చేతికి రిలయన్స్ ఇన్‌ఫ్రా

**ముంబై, డిసెంబరు 23:** అప్పుల ఊబిలో కూరుకుపోయిన అనిల్ అంబానీ కంపెనీ రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్ విక్రయం పూర్తయింది. కంపెనీ ఆస్తులను దక్కించుకున్నది ఎవరో కాదు సోదరుడు ముఖేష్ అంబానీ కావడం విశేషం. దీంతో జియో అనుబంధ రిలయన్స్ ప్రాజెక్ట్స్ అండ్ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ చేతికి రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్ ఆస్తులు చేరుకున్నాయి. అనిల్ అంబానీకి చెందిన టవర్స్ అండ్ ఫైబర్ ఆస్తులను 100 శాతం వాటాను రూ.3,720 కోట్లకు టెలికం దిగ్గజం రిలయన్స్ జియో ఎట్టకేలకు దక్కించుకుంది. ఇందుకోసం జియో అనుబంధ సంస్థ డబ్బును ప్రత్యేక ఎస్‌బిఐ ఎస్క్రో అకౌంట్లోకి జమ చేసింది. దీంతో దేశవ్యాప్తంగా కంపెనీకి ఉన్న 43,540 మొబైల్ టవర్లతో పాటు 1.78లక్షల కిలోమీటర్లు పొడవైన ఫైబర్ ఆస్తులు జియో వశం చేసుకుంది. అనిల్ అంబానీకి చెందిన అనేక కంపెనీలు లిక్విడిటీ ప్రక్రియను ఎదుర్కొంటున్నాయి. అయితే ఈ కంపెనీలకు దక్కించుకునేందుకు చాలా కంపెనీలు పోటీ పడుతున్నాఇయ. ఇందులో భాగంగా రిలయన్స్ నావల్ డిఫన్స్ అండ్ ఇంజినీరింగ్ వ్యాపారాన్ని కొనుగోలుకు హాజెల్-స్వాన్ కన్సార్టియం ప్రపోజ్ చేసిన ప్రణాళికను నేషనల్‌కంపెనీ లా ట్రిబ్యునల్‌ను అంగీకరించింది. అహ్మదాబాద్ ప్రత్యేక బెంజ్ శుక్రవారం ఆమోదాన్ని తెలిపింది. ఇదే క్రమంలో జిందాల్ స్టీల్ అండ్ పవర్, రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ దాఖలు చేసిన అప్పీళ్లను ఎన్‌సిఎల్‌టి తిరస్కరించింది. రిలయన్స్ నావల్‌కు చెందిన దాదాపు 95శాతం రుణదాతలు అనుకూలంగా ఓటు వేయడంతో హాజెల్ మర్కంటైల్ కన్సార్టియం రిజల్యూషన్ ప్లాన్ ఇప్పటికే ఆమోదించబడింది. ప్రభుత్వ రంగ చమురు సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌తో రిలయన్స్ జియో జతకట్టింది. ఐఒసి పెట్రోల్ బంకులకు అవసరమైన నెట్‌వర్క్ సర్వీసుల నిర్వహణ బాధ్యతలను రిలయన్స్ జియో చేతికి దక్కాయి.



# 'ద్రోణాచార్య' లిస్టింగ్ అదుర్స్

**ముంబై, డిసెంబరు 23:** దేశీయ స్టాక్ మార్కెట్లో భారీ నష్టాలు నమోదవుతున్న తరుణంలో లిస్ట్ అయిన ద్రోణాచార్య ఏరియల్ ఇన్నోవేషన్స్ కంపెనీ షేర్లు ప్రీమియంలో జాబితా కావడంతో ఇన్వెస్టర్లు భారీగా లాభపడ్డారు. తొలిరోజు 93 శాతం ప్రీమియంతో లిస్ట్ అయిన ద్రోణాచార్య ఏరియల్ ఇన్నోవేషన్స్ షేర్ల రికార్డు కొనసాగి రూ.54 షేర్ రూ.102 వద్ద లిస్ట్‌కావడంతో పాటు ఆ తర్వాత 5శాతం అప్పర్ సర్క్యూట్‌కి చేరి రూ.107.10 స్థాయికి చేరుకున్నాయి. ఇలివటి కాలంలో వచ్చిన కొన్ని ఐపిఒల పనితీరు బాగానే ఉన్నప్పటికీ ఈ రేంజ్ ప్రాఫిట్స్ అందించలేకపోయాయి. చిన్న ఐపిఒగా వచ్చిన ఈ కంపెనీ షేర్లను పొందేందుకు రిటైల్ ఇన్వెస్టర్లు కూడా మక్కువ చూపారు. దీంతో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 330 సార్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. డిసెంబరు 13 నుంచి 15 వరకు తెరచి ఉన్న ఐపిఒ శుక్రవారం లిస్ట్ అయింది. ఇదే క్రమంలో నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 287.40 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. మార్కెట్లోకి వచ్చిన ఎస్ఎంఇ ఐపిఒ అయిన ద్రోణాచార్య గ్రే మార్కెట్లో విపరీతమైన బూమ్ కలిగి ఉంది. డిసెంబరు 23న లిస్టింగ్ సమయంలో స్టాక్ అసలు ఇష్యూ ధర రూ.54 ఉన్నప్పటికీ, 134శాతం లాభంతో స్టాక్ రూ.126 వద్ద స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్ట్ కావచ్చని ఇన్వెస్టర్లు అంచనావేశారు. ఇది గనుక జరిగితే తొలిరోజే లక్ష రూపాయలు పెట్టుబడులుపెట్టిన ఇన్వెస్టర్ల సంపద రెండింతలు అంటే రూ.2 లక్షలు అవుతుందని భావించారు. మార్కెట్లు ఈరోజు తీవ్ర నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ షేర్ మంచి పనితీరును కనబరిచింది.

## ఫోన్‌పే ఇకపై భారతీయ కంపెనీయే!

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** వాల్‌మార్ట్ అధీనంలోని ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ తనలో భాగమైన ఫోన్‌పే యాజమాన్య విభజనను పూర్తిచేసింది. దీంతో ఇకపై ఈ రెండు సంస్థలూ విడివిడిగా తమ కార్యకలాపాలను కొనసాగించనున్నాయి. ఐపిఒకి సన్నాహాలు చేసుకుంటున్న ఫోన్‌పే వచ్చే యేడాది భారీ ఎత్తున నిధులను సమీకరించుకునే యోచనలో ఉంది. అదే జరిగితే భారత్‌లోనే అతిపెద్ద ఫిన్‌టెక్ అంకుర సంస్థగా అవతరించనుంది. యాజమాన్య విభజనవల్ల ఇరుకంపెనీల ఎంటర్‌ప్రైజ్ విలువ పెరిగి వాటాదారులకూ ప్రయోజనం చేకూరుతుందని సంయుక్త ప్రకటనలో ఫ్లిప్‌కార్ట్, ఫోన్ పే వెల్లడించాయి. తాజా విభజన ప్రక్రియలో భాగంగా ప్రస్తుతం వాటాదారులుగా ఉన్న వాల్‌మార్ట్ నేతృత్వంలోని ఫ్లిప్‌కార్ట్ సింగపూర్, ఫోన్ పే సింగపూర్, ఫోన్‌పే ఇండియాలో నేరుగా వాటాలు కొనుగోలు చేశాయి. దీంతోఫోన్‌పే పూర్తిగా భారత్‌కు చెందిన దేశీయ కంపెనీగా అవతరించింది. అక్టోబర్‌లోనే ఈ సంస్థ తమ నమోదిత కార్యాలయాన్ని సింగపూర్ నుంచి భారత్‌కు తరలించింది. ఫోన్‌పే ప్రస్తుతం నిధుల సమీకరణ కోసం మాతృసంస్థ వాల్‌మార్ట్ సహా జనరల్ అట్లాంటిక్, ఇతర వాటాదారులతో చర్చలు జరుపుతోంది. 700 మిలియన్ డాలర్ల నుంచి ఒక బిలియన్ డాలర్ల సమీకరించే యోచనలో ఉంది. ఇదే జరిగితే ఫోన్ పే విలువరెండింతలై 12బిలియన్ డాలర్లకుచేరుతుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం భారత్‌లో రేజర్‌పే 7.5 బిలియన్ డాలర్ల అతిపెద్ద ఫిన్‌టెక్‌గా ఉంది. నిధుల సమీకరణలో ఫోన్‌పే విజయవంతమైతే విలువపరంగా రేజర్‌పేను అధిగమిస్తుంది. ఈ నిధులతో ఫోన్‌పే తమ కార్యకలాపాలను మరింత విస్తరించనుంది.

## ఎయిర్‌ఏసియా చీఫ్‌గా అలోక్ సింగ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ఎయిర్ ఇండియాలో కాస్ట్ ఎయిర్‌లైన్ సిఇఒగా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సిఇఒ అలోక్ సింగ్ జనవరి 1 నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఎయిర్ ఇండియా ఎల్‌సిసిలో ఎయిర్‌ఏసియా ఇండియాతో పాటు ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ ఉన్నాయి. ఎయిర్‌ఏసియా ఇండియా ప్రస్తుత సిఇఒ సునీల్ భాస్కరన్ ఇక నుంచి ఏవియేషన్ ట్రైనింగ్ అకాడమీకి నాయకత్వం వహిస్తారు. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఎయిర్ ఏసియాఇండియా, విస్తారాకంపెనీలు టాటాగ్రూప్‌లో భాగం.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.